


www.voodayam.com

Estd :1999

# వుదయం




మంగళవారం, నవంబర్ 18 , 2025 | హైదరాబాద్ | సంపుటి : 26 | సంచిక :253| వెల : రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM TELUGU DAILY

/VOODAYAM Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

# సౌదీలో ఘోర రోడ్డు ప్రమాదం

**45 మంది సజీవ దహనం**

## మక్కా నుంచి మదీనాకు వెళ్తుండగా బస్సు ప్రమాద ఘటన

- మృతులంతా హైదరాబాదీలే..
- సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి
- శోక సంద్రంలో మృతుల కుటుంబ సభ్యులు
- మృతులంతా నగరవాసులు కావడంతో షాక్ తిన్న మహానగరం
- స్పందించిన కేంద్రమంత్రి




**వుదయం తెలంగాణ బ్యూరో, హైదరాబాద్:**

సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ వాసులు మృతి చెందడంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై పూర్తి వివరాలు సేకరించాలని సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డిని ఆదేశించారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, సౌదీ ఎంబసీతో మాట్లాడాలని ఆదేశించారు. సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించాలని సూచించారు. మరోవైపు బస్సు ప్రమాదం దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహాయక చర్యల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది.సౌదీలో బస్సు ప్రమాదంలో హైదరాబాద్ వాసులు మృతి చెందడంపై హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రియాద్‌లో భారత ఎంబసీతో మాట్లాడినట్లు తెలిపారు. ప్రమాద ఘటనపై వివరాలు సేకరించాలని వారిని కోరామన్నారు. హైదరాబాద్‌కు చెందిన రెండు ట్రావెల్ ఏజెన్సీలతోనూ కాంటాక్ట్ అయినట్లు చెప్పారు. యాత్రికులు మక్కా నుంచి మదీనాకు వెళ్తుండగా బస్సు ప్రమాదానికి గురైనట్లు తెలిపారు. ఈ ఘటనలో చనిపోయిన వారి మృతదేహాలను భారత్‌కు తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవాలని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్‌ను కోరారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు.

సౌదీ అరేబియాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. యాత్రికులతో వెళ్తోన్న బస్సును డీజిల్ ట్యాంకర్ ఢీకొనడంతో 45 మంది సజీవదహనమయ్యారు. మృతులంతా హైదరాబాదీలే.

**సౌదీలో ఘోర ప్రమాదం.. మృతిచెందిన హైదరాబాదీలు**

సౌదీ అరేబియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాద్ వాసులు మృతిచెందారు. మృతుల్లో నగరంలోని మల్లేపల్లి బజార్‌ఘాట్‌కు చెందిన వారితో పాటు ఇతర ప్రాంతాల వారు ఉన్నట్లు గుర్తించారు. మల్లేపల్లి బజార్‌ఘాట్ వాసుల్లో 18 మంది మృతిచెందారు.

### మృతుల వివరాలు..

మృతుల్లో రహీమున్నీసా, రహమత్ బీ, షెహనాజ్ బేగం, గౌసియా బేగం, కదీర్ మహ్మద్, మహ్మద్ మౌలానా, షోయబ్ మహ్మద్, సోహైల్ మహ్మద్, మస్తాన్ మహ్మద్, పర్వీన్ బేగం, జకియా బేగం, షౌకత్ బేగం, ఫర్హీన్ బేగం, జహీన్ బేగం, మహ్మద్ మంజూర్, మహ్మద్ అలీతో పాటు మరో ఇద్దరు ఉన్నట్లు గుర్తించారు.

**సౌదీలో భారతీయుల సజీవదహనం ఘటన.. స్పందించిన ఎస్.జైశంకర్**

యాత్రికులతో వెళ్తోన్న బస్సును డీజిల్ ట్యాంకర్ ఢీకొనడంతో ) సౌదీ అరేబియాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ స్పందించారు. మదీనాలో భారత పౌరులకు జరిగిన ప్రమాదంపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ప్రభావిత కుటుంబాలకు రియాద్‌లోని ఎంబసీ, జెద్దాలోని కాన్సులేట్ పూర్తి సహాయసహకారాలు అందిస్తున్నాయని ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. అలాగే మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.మక్కా యాత్ర ముగించుకొని మదీనా వెళ్తుండగా.. సోమవారం తెల్లవారుజామున 1.30 గంటల ప్రాంతంలో (భారత కాలమానం ప్రకారం) ఈ ఘటన చోటుచేసుకుంది. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనగానే మంటలు చెలరేగి బస్సు మొత్తం వ్యాపించాయి. ప్రమాద సమయంలో యాత్రికులంతా నిద్రలో ఉండటంతో మృతుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. 20 మంది మహిళలు, 11 మంది చిన్నారులు సహా 42 మంది సజీవ దహనమయ్యారని మీడియా కథనాలు వెల్లడించాయి. మృతుల్లో ఎక్కువమంది హైదరాబాద్‌వాసులని సమాచారం.



# పైరసీతో సినీ రంగానికి తీరని నష్టం

- అగ్ర కథానాయకులు, సినీపెద్దలతో సజ్జనార్‌తో భేటీ
- ఐబొమ్మ నిర్వాహకుడి వద్ద 50 లక్షల మంది సబ్‌స్క్రైబర్ల డేటా: సజ్జనార్
- ఇమ్మడి రవిని అరెస్టు
- అతడిపై ఐటీ యాక్ట్, కాపీ రైట్ యాక్ట్ కింద మరో 4 కేసులు నమోదు



**వుదయం తెలంగాణ బ్యూరో, హైదరాబాద్:**

హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్‌తో సినీ పెద్దలు భేటీ అయ్యారు. అగ్ర కథానాయకులు చిరంజీవి, నాగార్జునలతో పాటు దర్శకుడు రాజమౌళి, నిర్మాత దిల్‌రాజు ఈ భేటీలో పాల్గొన్నారు. ఇటీవల పైరసీ వెబ్‌సైట్ ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సినీపెద్దలు సజ్జనార్‌తో భేటీ అయ్యారు. అనంతరం సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. పైరసీతో సినీ రంగానికి చాలా నష్టం జరిగిందని తెలిపారు. దీన్ని కట్టడి చేయడంలో భాగంగా ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్టు చేసినట్లు తెలిపారు. అతడిపై ఐటీ యాక్ట్, కాపీ రైట్ యాక్ట్ కింద మరో 4 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. "పైరసీకి సంబంధించి అంతకు ముందు ప్రశాంత్, శివరాజ్‌ను కూడా అరెస్టు చేశాం. ఇమ్మడి రవి సమాజానికి చాలా నష్టం చేకూర్చాడు. పైరసీ ద్వారా నష్టం చేయడమే కాకుండా బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నాడు. దీంతో చాలా మంది చనిపోయారు. ఒక వెబ్‌సైట్‌ను బ్లాక్ చేస్తే కొత్త సైట్‌ను తయారు చేశాడు. ఇలా65 మిర్రర్ వెబ్‌సైట్లు నిర్వహించాడు. 21 వేల సినిమాలు అతడి హార్డ్ డిస్క్‌లో ఉన్నాయి. 1972లో విడుదలైన గాడ్‌ఫాదర్ నుంచి మొన్న వచ్చిన ఓజీ వరకు అందులో ఉన్నాయి. రూ.20 కోట్లు పైరసీ ద్వారా సంపాదించాడు. అందులో రూ.3 కోట్లు సీజ్ చేశాం. 50 లక్షల మంది సబ్‌స్క్రైబర్ల డేటా రవి వద్ద ఉంది. ఇంత డేటా అతడి వద్ద ఉండటం ప్రమాదకరం. దీన్ని సైబర్ నేరగాళ్లు వాడుకునే అవకాశం ఉంది" అని సజ్జనార్ వెల్లడించారు. పోలీసులు వెంటపడ్డాక దేశ పౌరసత్వం వదులుకున్నాడు. 'ఇమ్మడి రవి స్వస్థలం విశాఖ.. బీఎస్సీ కంప్యూటర్స్ చదివాడు. అతడు వేరే పేర్లతో మహారాష్ట్రలో డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డులు తీసుకున్నాడు. మొదటి నుంచి నేర ప్రవృత్తితో ఉన్నాడు. సినీరంగం అప్రమత్తమై ఫిర్యాదు చేసినప్పుడు పోలీసులు అతడి వెంట పడ్డారు. దీంతో భారత పౌరసత్వాన్ని వదిలి కరేబియన్ దీవుల్లో ఉన్న సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ దేశ పౌరసత్వం తీసుకున్నాడు. ఫ్రాన్స్‌లో ఉంటూ వివిధ దేశాలు తిరిగేవాడు. 2019లో ఐబొమ్మ ప్రారంభించి 21 వేల సినిమాలు పైరసీ చేశాడు. అమెరికా, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్‌లో సర్వర్లను పెట్టాడు. 110 డొమైన్స్ కొనుక్కున్నాడు. ఒకటి బ్లాక్ చేస్తే మరొకటి ఓపెన్ చేస్తూ పైరసీ సినిమాలు విడుదల చేశాడు. ఈ రాకెట్‌లో ఉన్న మిగతా వాళ్లను కూడా బయటకు తీసుకువస్తాం" అని సజ్జనార్ తెలిపారు.

## బిహార్ సీఎం నీతీశే..



బిహార్ ముఖ్యమంత్రిగా మరోసారి నీతీశ్ కుమార్ బాధ్యతలు తీసుకోనున్నారు. ఆయనే సీఎంగా కొనసాగుతారని సోమవారం భాజపా రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్ జైశ్వాల్ వెల్లడించారు. దీనిపై ఎన్డీయే భాగస్వామ్యపక్షాల నుంచి అధికారిక స్పందన రావడమే మిగిలిఉందన్నారు. మరోవైపు నీతీశ్ తన రాజీనామాను గవర్నర్‌కు అందించారు. మంగళవారం ఉదయం రాష్ట్ర కార్యాలయంలో భాజపా శాసనసభాపక్ష సమావేశం జరగనుందని జైస్వాల్ వెల్లడించారు. తర్వాత ఎన్డీయే శాసనసభాపక్షం సమావేశం అవుతుందని, అక్కడ నీతీశ్ ఎంపికకు సంబంధించిన లాంఛనాలు పూర్తి చేస్తామని వెల్లడించారు. గాంధీ మైదాన్‌లో ప్రమాణస్వీకార కార్యక్రమం కోసం ప్రణాళికలు వేస్తున్నట్లు వెల్లడించారు.

# మరో 4 వారాల గడువు

- ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ
- స్పీకర్‌కు 4 వారాల గడువు



**వుదయం తెలంగాణ బ్యూరో, ఢిల్లీ :**

తెలంగాణలో ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ అంశంపై సర్వోన్నత న్యాయస్థానం స్పీకర్‌కు మరో 4 వారాల గడువు ఇచ్చింది. ఈలోపు నిర్ణయం తీసుకోవాలని సూచించింది. కేసు విచారణను కూడా 4 వారాలకు వాయిదా వేసింది. తెలంగాణలో పదిమంది ఎమ్మెల్యేల అనర్హత అంశానికి సంబంధించి దాఖలైన మూడు వేర్వేరు పిటిషన్లు సోమవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ముందుకు విచారణకు వచ్చాయి. ఆ ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా భారత రాష్ట్ర సమితి దాఖలు చేసిన పిటిషన్లపై మూడునెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని జులై 31న జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది. అయితే విభిన్న కారణాలవల్ల ఆలోపు నిర్ణయం తీసుకోవడం సాధ్యం కానందున స్పీకర్‌కు మరో రెండునెలలు గడువు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ శాసనసభ కార్యదర్శి దాఖలు చేసిన మిసిలేనియస్ అప్లికేషన్ సీజేఐ ధర్మాసనం ముందు 14వ నంబరులో లిస్ట్ అయింది.అలాగే మూడునెలల్లోపు నిర్ణయం తీసుకోవాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై కోర్టు ధిక్కరణ కింద చర్యలు తీసుకోవాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ దాఖలుచేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్ 36వ నంబరులో ఉంది. స్పీకర్ మూడునెలల్లోపు నిర్ణయం తీసుకోవడంలో విఫలమైనందున నేరుగా న్యాయస్థానమే తమ పిటిషన్లపై విచారణ చేపట్టి నిర్ణయం వెలువరించాలని కోరుతూ కేటీఆర్ దాఖలు చేసిన మరో రిట్ పిటిషన్ 37వ నంబరులో లిస్ట్ అయింది. ఈక్రమంలో ఆయా పిటిషన్లపై సోమవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం స్పీకర్‌కు మరో 4 వారాల గడువు ఇచ్చింది.

**రిపబ్లికన్లలోనే భిన్నాభిప్రాయం..**

ఎప్‌స్టీన్ ఫైల్స్ బహిర్గతం చేయాలనే అంశంపై రిపబ్లికన్ పార్టీలోనే తీవ్ర విభేదాలు తలెత్తాయి. ట్రంప్‌నకు గట్టి మద్దతుదారు అయిన జార్జియా ప్రతినిధి మార్జోరీ టేలర్ గ్రీన్ ఈ బిల్లుకు మద్దతు ఇవ్వడంతో ట్రంప్ ఆమెపై ఆగ్రహం వ్యక్తంచేశారు. అయితే, ఈ బిల్లు ఆమోదానికి కావాల్సినన్ని ఓట్లు వచ్చే అవకాశం ఉండటంతోనే ఆయన ఈ విషయంలో మాట మార్చారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.సొంత పార్టీలో వ్యతిరేకత వ్యక్తమైనా..ఆయన ఇలా యూ-టర్న్ తీసుకోవడం చాలా అరుదుగా జరుగుతూ ఉంటుంది.

# సొంత పార్టీ నుంచే వ్యతిరేకత

## ఎప్‌స్టీన్ ఫైల్స్‌పై వెనక్కి తగ్గిన ట్రంప్



వాషింగ్టన్: అమెరికాను కుదిపేసిన సెక్స్ కుంభకోణం ఎప్‌స్టీన్ ఫైల్స్‌కు సంబంధించిన విషయంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (Trump) యూ-టర్న్ తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన ఫైల్స్‌ను బహిర్గతం చేసే బిల్లుకు మద్దతు ఇవ్వాలని హౌస్ రిపబ్లికన్లను కోరారు. దీన్ని ఇంతకుముందు వ్యతిరేకించిన ఆయన.. ఇప్పుడు నిర్ణయాన్ని మార్చుకోవడం అమెరికాలో సంచలనంగా మారింది. "దాయడానికి ఏమీ లేదు" అని ట్రంప్ ( ట్రూత్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. రిపబ్లికన్ పార్టీ విజయాల నుంచి దృష్టి మరల్చడానికే 'రాడికల్ లెఫ్ట్ డెమొక్రాట్'లు సృష్టించిన తప్పుడు ప్రచారం అని ఎప్‌స్టీన్ ఫైల్స్ కేసును ఉద్దేశించి అన్నారు. రిపబ్లికన్లు మళ్లీ అమెరికా ప్రయోజనాలపై దృష్టి కేంద్రీకరించాలని కోరారు.

**త్వరలో హౌస్‌లో ఓటింగ్**

ఈ వారంలోనే హౌస్‌లో ఎప్‌స్టీన్ ఫైల్స్ బహిర్గతానికి సంబంధించిన బిల్లు ఓటింగ్‌కు వచ్చే అవకాశం ఉంది. ట్రంప్ వ్యతిరేకిస్తున్నప్పటికీ.. పెద్ద సంఖ్యలో రిపబ్లికన్లు మద్దతు ఇస్తారని మద్దతుదారులు అంచనా వేస్తున్నారు. కెంటకీ ప్రతినిధి థామస్ మాస్సీ మాట్లాడుతూ.. దాదాపు 100 లేదా అంతకంటే ఎక్కువమంది రిపబ్లికన్లు బిల్లుకు ఓటు వేసే అవకాశం ఉందన్నారు. వీటోను తిప్పికొట్టగలిగే మెజారిటీ రావాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. మాస్సీతో పాటు కాలిఫోర్నియా ప్రతినిధి రోఖన్నా కలిసి ఈ బిల్లుపై ఓటింగ్ జరిపించడానికి గతంలో 'డిశ్చార్జ్ పిటిషన్' ప్రవేశపెట్టారు.

**రష్యాతో వ్యాపారం చేస్తే 500శాతం టారిఫ్‌లు..లిస్ట్‌లో భారత్..!**

ఎప్‌స్టీన్ కేసు ఫైల్స్‌లో ట్రంప్ ( పేరు కూడా ఉందని గతంలో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అయితే, ఎప్‌స్టీన్‌తో పరిచయం ఉన్నప్పటికీ.. ఆయన ఎలాంటి తప్పు చేయలేదని వైట్‌హౌస్, స్పీకర్ జాన్సన్ అన్నారు. ఇటీవల 2019 నాటి ఈమెయిల్ ఒకటి బయటపడింది. దానిలో ట్రంప్‌నకు "ఆ అమ్మాయిల గురించి తెలుసు" అని రాసి ఉంది.

**కుంభకోణం ..**

ఎప్‌స్టీన్ ( సెక్స్ కుంభకోణం అగ్రరాజ్యాన్ని కుదిపేసిన విషయం తెలిసిందే. పేద, మధ్యతరగతి బాలికలు, యువతులకు భారీ మొత్తం ఆశ చూపించి ఫ్లోరిడా, న్యూయార్క్, వర్జిన్ ఐలాండ్స్, మెక్సికోల్లోని నివాసాలకు పిలిపించి అఘాయిత్యాలకు పాల్పడేవాడనేది ప్రధాన ఆరోపణ. బాధితురాలికి కొంత డబ్బు ఇచ్చి, మరో యువతిని ఆ బంగ్లాకు తెస్తే ఇంకొంత కమీషన్ ఇస్తానని ఆశ చూపేవాడని అప్పట్లో బయటపడింది. దాదాపు రెండు దశాబ్దాల పాటు సాగిన ఈ చీకటి వ్యవహారం 2005లో బట్టబయలైంది. నిందితుడిని అప్పుడు అరెస్టు చేసి కొన్ని నెలలు జైల్లో ఉంచారు. 2019లో 'మీ టూ' ఉద్యమం సమయంలో మరోసారి ఎప్‌స్టీన్‌పై ఆరోపణలు రావడంతో అతడిని అరెస్టు చేశారు. అదే ఏడాది ఆగస్టులో అతడు జైల్లోనే అనుమానాస్పద స్థితిలో మరణించాడు. దాన్ని ఆత్మహత్యగా పోలీసులు తేల్చారు.

# తెలంగాణలో మరో 15 ఏళ్లు కాంగ్రెస్‌దే అధికారం

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**వుదయం , మిర్యాలగూడ:**

మరో 15 ఏళ్లు రాష్ట్రంలో కాంగ్రెస్సే అధికారంలో ఉంటుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో ఇది రుజువైందని చెప్పారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం కాల్వపల్లి వద్ద రింగురోడ్డు పనులకు మరో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం కోమటిరెడ్డి మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఒక పార్టీకి డిపాజిట్ గల్లంతైందని.. మరో పార్టీ కుటుంబ కలహాలతో కొట్టుమిట్టాడుతోందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. అన్ని సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లుగా మారుస్తున్నామన్నారు. స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే వారి ద్వారా అన్నిరంగాల్లో మరింత అభివృద్ధి సాధిస్తామని చెప్పారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు ఉమ్మడి నల్గొండ జిల్లా కార్యకర్తల కృషి కారణమన్నారు.

# జిల్లా ఎస్పీని కలిసిన ఆర్టిఏ సభ్యులు పోషల్ రాజేష్



నారాయణపేట టౌన్ నవంబర్ 17(వుదయం ప్రతినిధి) జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ వినీత్ ఐపీఎస్ ని ఆర్టిఏ సభ్యులు పోషల్ రాజేష్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు రవాణా భద్రత కార్యక్రమంలో పాల్గొంటూ ఎలాంటి ప్రమాదాలకు తావివ్వకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీ పై ఉందని సూచించారు. సంబంధిత అధికారులు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి నెల జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించే రోడ్ సేఫ్టీ మీటింగ్ కు రావాలని సూచించారు. జాతీయ రహదారి 167 రాయచూరు రోడ్డులో రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతూ ఉంటాయి వాటి నివారణకు సంబంధిత అధికారులు నిర్వహించే రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలకు హాజరుకావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల, ప్రైవేటు పాఠశాలల స్కూల్ బస్ డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. ఇకముందు జరిగే రోడ్డు భద్రత కు సంబంధించిన అన్ని కార్యక్రమలలో పోలీసు శాఖ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాలు మళ్లీ జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. నారాయణపేట జిల్లాలోని రోడ్డు సైడ్ ఉన్న స్కూల్ దగ్గర రోడ్డు సేఫ్టీ కి సంబంధించిన సూచికలు ఏర్పాటు చేయాలని డిసెంబర్ 1 నుండిరాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు భద్రతావారోత్సవాల్లో ప్రతి స్కూలు పిల్లలకు రోడ్ సేఫ్టీ గురించి వ్యాసరచన పోటీలను నిర్వహించాలన్నారు. నారాయణపేట జిల్లాలోని పలు ప్రాంతాల్లో రద్దీగా ఉండే ఏరియాలను గుర్తించాలని రోడ్డు భద్రతకు ఇబ్బందిగా ఉన్న సమస్యలను మా దృష్టికి తీసుకురావాలని ఆయన ఆదేశించారు. డిసెంబర్ ఒకటో తారీకు నుండి రోడ్డు భద్రత వారోత్సవాలు జరుగుతాయి అని ఆర్టీఏ మెంబర్ పోష ల్ రాజేష్ ఎస్పీ కి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ జిల్లాలోని రోడ్డు భద్రత వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆయన తెలిపారు. నేటి బాలలు రేపటి భావి భారత పౌరులని జిల్లాలోని ప్రతి పాఠశాలలో రోడ్ సేఫ్టీ గురించి తెలపాలని, రోడ్ సేఫ్టీ గురించి వ్యాసరచన,ఉపన్యాస పోటీలు నిర్వహించాలని సూచించారు.

# నియోజకవర్గంలో మరో 2 కొత్త 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్లలు

## ఎమెల్యే జారే ఆదినారాయణ కృషితో విద్యుత్ సమస్యలకు మోక్షం



దమ్మపేట నవంబర్ 17 (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మల్లారం మరియు జగ్గారం గ్రామాల్లో విద్యుత్ సబ్ స్టేషన్ కు జారే ఆదినారాయణ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ సమస్య పరిష్కారం కోసం దమ్మపేట మండలంలోని మల్లారం ,జగ్గారం గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి 5కోట్ల 27లక్షల82 వేలు రూపాయల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలియజేశారు.. 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయితే, ఆయా ప్రాంతాల ప్రజలకు ముఖ్యంగా రైతులకు విద్యుత్ పరంగా ఉన్న సమస్యలు పూర్తిగా తొలగిపోతాయని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలియజేశారు. నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుంది. సమస్యను ప్రభుత్వానికి విన్నవించడంతో సబ్ స్టేషన్ మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రికి, సంబంధిత శాఖ మంత్రి బట్టి విక్రమార్కకు ఆయన కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల అధ్యక్షులు సత్యప్రసాద్, మాజీ సర్పంచ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి నారాయణరావుని సత్కరించిన ఆర్యవైశ్య వన సమారాధన కమిటీ



మధిర, నవంబర్, 17 (వుదయం ప్రతినిధి) మధిర ఆర్య వైశ్య వన సమారాధన కార్యక్రమానికి బస్సు సౌకర్యాన్ని అందించి వనసమారాధన కార్యక్రమానికి సహకరించిన నారాయణ స్కూల్ అధినేత బోనగిరి నారాయణరావుని ఆర్యవైశ్య వన సమారాధన కమిటీ ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నారాయణరావు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం జరిగే ఆర్యవైశ్య వన సమారాధన కార్యక్రమానికి మా స్కూల్ నుంచి బస్సు సౌకర్యం కల్పిస్తున్నాము. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా మీ అభ్యర్థన మేరకు బస్సు సౌకర్యం కల్పించాను. మీరు చేసే ప్రతి సేవా కార్యక్రమాల్లో మా వంతు సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వన సమారాధన కమిటీ సభ్యులు పల్లపోతు ప్రసాదరావు, మిర్యాల వెంకటరమణ గుప్తా,చారుగుండ్ల నరసింహమూర్తి,కుంచం కృష్ణారావు, కాజా చక్రధర్ రావు,దాచేపల్లి రాము,నేరెళ్ల శ్రీనివాసరావు, ఇరుకుళ్ళ సురేష్, వేములపల్లి ప్రసాద్ తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్



వరంగల్ నవంబర్ 17 (వుదయం ప్రతినిధి): వరంంగల్, హన్మకొండ లోని వరంగల్ పబ్లిక్ స్కూల్ లో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ అందరిని ఆకట్టుకుంది అందులో భూమి పొరల గురించి విద్యార్థులు పెద్దూరి ఆదిత్రి,నందిత, నేత్ర, శివాని, విశ్వాస్, బుష్రా వివరించడం పలువురు విద్యార్థులను ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను తల్లిదండ్రులను ఆకట్టుకున్నవి. ఇట్టి కార్యక్రమంలో టీచర్ బుష్రా మరియు హౌజ్ ఇంచార్జ్ శ్రీదేవి టీచర్ పాల్గొనడం జరిగింది.

## మధిరలో పలు కార్యక్రమాలకు హాజరైన లింగాల కమల్ రాజు

మధిర, నవంబర్17 (వుదయం ప్రతినిధి) మధిర పట్టణంలో మాజీ శివాలయం చైర్మన్ వంకాయలు పాటి నాగేశ్వరరావు మనవడు అన్నప్రాసన కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించినారు.యన్నం కోటేశ్వరరావు తండ్రి యన్నం వెంకట్రావు ఇటీవల స్వర్గస్తులైనారు వారి దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు,పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు,మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి,మాజీ సర్పంచ్ చావా వేణుబాబు యూత్ అధ్యక్షుడు కోన నరేందర్ రెడ్డి, ఆళ్ల నాగబాబు, దోకుపర్తి సత్యంబాబు, భువనగిరి నారాయణ, వైవిఅప్పారావు, కటికల సత్యనారాయణ రెడ్డి, కపిలవాయి జగన్,చీదిరాల రాంబాబు,అబ్దుల్ కురేశ్, నాగులవంచ రామారావు,కొత్తపల్లి నరసింహారావు, లంకె మల్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## యన్నంశెట్టి వెంకట్రావు దశ దిన కర్మకు హాజరై నివాళు లర్పించిన పట్టణ ప్రముఖులు



మధిర, నవంబర్17, (వుదయం ప్రతినిధి) జీలుగుమాడు గ్రామంలో కాంగ్రెస్ నాయకులు యన్నం శెట్టి కోటేశ్వరరావు తండ్రి యన్నం శెట్టి వెంకటరావు దశ,దిన కర్మకు హాజరై నివాళు లర్పించిన న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, దిరిశాల జగన్ మోహన్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తిపరపు సంగయ్య,షేక్ జహంగీర్,సంపసాల రామకృష్ణ,చేకూరి నాగార్జున, కటికల సీతారామిరెడ్డి, బాహాట శ్రీనివాసరాజు, తిరువేదుల వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు చేకూరి శేఖర్ బాబు,రంగారావు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# ప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించాలి జిల్లా కలెక్టర్



**జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 18(వుదయం ప్రతినిధి):** ప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం మంజూరు నగర్ లో భూపాలపల్లి నూతన శాఖను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఆధునిక, సమగ్ర బ్యాంకింగ్ సేవలను అందించాలనే లక్ష్యంతో, ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన ఇండియా బ్యాంక్ జిల్లాలో నూతన శాఖను ప్రారంభించినట్లు తెలిపారు. ఇండియా బ్యాంక్ శాఖను ఏర్పాటు చేయడం వలన వ్యాపారులకు, రైతులకు, మరియు సాధారణ ప్రజలకు ఆర్థిక కార్యకలాపాలు నిర్వహణకు సౌలభ్యత కలుగుతుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించిన రుణాలు, సబ్సిడీలు మరియు ఇతర ప్రాధాన్యత రంగాలకు బ్యాంకింగ్ సేవలను ప్రజలకు సులభంగా అందించి సేవల్లో మన్ననలు పొందాలని సూచించారు. బ్యాంక్ సిబ్బంది ప్రజలతో మర్యాద పూర్వకంగా, స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ సేవలు అందించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎల్డిఎం తిరుపతి, ఫీల్డ్ జనరల్ మేనేజర్ ప్రాణేష్ కుమార్, డిప్యూటీ జోనల్ మేనేజర్,కేశవరావు, జోనల్ మేనేజర్ సుధాకర్ రావు, భూపాలపల్లి శాఖ బ్యాంక్ మేనేజర్ ఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేంసూర్‌లో బాలల పరిరక్షణ కమిటీ సమావేశం



సత్తుపల్లి నవంబర్ 17 (వుదయం ప్రతినిధి) వేంసూర్ ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం అధికారులు మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాలల పరిరక్షణ విభాగం నుండి సోషల్ వర్కర్ హరిప్రసాద్ మాట్లాడుతూ 0-18 సంవత్సరాల పిల్లలకు సంబంధించిన అంశములు బడిబయట పిల్లలు బాల కార్మికులు బాల్య వివాహములు బిక్షటన దత్తత చట్టపరంగా తీసుకోవలసిన నియమ నిబంధనలు, అక్రమ దత్తత వల్ల కలిగే చట్టపరమైన చర్యలు గురించి తెలిపారు. సత్తుపల్లి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఎండి మహమూద్ అలీ మాట్లాడుతూ 14సంవత్సరాల లోపు పిల్లలతో దుకాణాలలో కానీ ఏదైనా సంస్థలో కానీ పనిలో పెట్టుకుంటే బాల కార్మికుల చట్టం ప్రకారంచట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ఎంపీడీవో కావ్య మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులకు కూడా అవగాహన కల్పించి గ్రామస్థాయిలో ఏదైనా పిల్లల సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయచ్చని తెలిపారు. అదేవిధంగా తాసిల్దార్ మాణిక్‌రావు మాట్లాడుతూ దత్తత బాల్యవివాహాలు గురించి విస్తృత ప్రచారం చేస్తామని తెలిపారు. ఎస్సై కవిత మాట్లాడుతూ పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ చలంచర్ల వెంకటేశ్వర రావు ఏపీఎంసుబ్బారావు ఏవో రామ్మోహన్ మెడికల్ ఆఫీసర్ ఇందు ప్రియాంక ఐసిడిఎస్ సూపర్వైజర్ లు భవాని కమల వసంత రాణి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు చేసుకునేలా అవగాహన కల్పించాలి జిల్లా కలెక్టర్



నారాయణపేట టౌన్ నవంబర్ 17(వుదయం ప్రతినిధి) ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు చేసుకునేలా గర్భిణీలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. సోమవారం గుండుమల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో నెల నెలా ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో మొత్తం 26 మంది గర్భిణీల నమోదు కు గాను ప్రసవాలకు గాను 22 సిజరిన్ లు కాగా వాటిలో 15 ప్రైవేటులో జరిగాయని, 4 ఆరోగ్య కేంద్రంలో జరిగాయని వైద్య సిబ్బంది కలెక్టర్ కు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రులలోనే ప్రసవాలు జరిగేలా ముందస్తు చర్యలు తీసుకోవాలనీ ఆమె ఆదేశించారు. హెచ్.బి తక్కువ ఉన్న గర్భిణీలకు ఐరన్ మాత్రం అందించాలన్నారు. ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. ఆస్పత్రిలో నిమోనియా కేసులు ఏమైనా నమోదు అయ్యాయా అని ఆరా తీశారు. టీబీ ముక్త్ అభియాన్ క్యాంపులు నిర్వహిస్తున్నారా ? క్యాంపులో ఎన్ని ఓ పీ లు చూస్తారని, క్యాంపులో మొబైల్ ఎక్స్ రే యంత్రం అందుబాటులో ఉంటుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి లో ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని అడిగిన కలెక్టర్ కు తాగునీటి సమస్య, ఒక ఇన్వెటర్ కావాలని సిబ్బంది కోరారు. న్యూట్రిషన్ డే, ఎన్సిడి స్క్రీనింగ్ గురించి వాకబు చేశారు. ట్యాబ్ లో సరైన వివరాలు నమోదు చేయకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలల్లో బాలబాలికలకు ఐరన్ ఫ్లోరిక్ మాత్రలను ఇవ్వాలన్నారు. గ్రామాల్లో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అంగన్ వాడీ కేంద్రంలో 20 మంది పిల్లలకు గాను 14 మంది ఉండటంపై వివరణ కోరారు. అంగన్ వాడీ కేంద్రం అపరిశుభ్రంగా ఉండటం, లైట్లు సరిగ్గా లేకపోవడం గమనించిన కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పది రోజుల్లో తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. తర్వాత మద్దూరు మండలం దోరెపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని తెలుసుకుని ఉపాధ్యాయులు, ఏజెన్సీ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారంలో గుడ్డు ఎన్ని సార్లు ఇస్తారని విద్యార్థులతో ఆరా తీశారు. ఉదయం అల్పాహారం ఏమేమి ఇస్తున్నారని అడిగారు. డైట్ రిజిస్టర్ ను పరిశీలించారు. ఎస్ ఏ - 1 ఎలా ఉందని, పదవ తరగతిలో విద్యార్థుల సంఖ్య వివరాలు తెలుసుకున్నారు. పది గతేడాది కంటే మెరుగైన ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.

# అపరాధ రుసుము లేకుండా పదవ తరగతి పరీక్ష ఫీజు గడువు

జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 17(వుదయం ప్రతినిధి): అపరాధ రుసుము లేకుండా పదవ తరగతి పరీక్ష ఫీజు గడువు ఈనెల 21వ తేదీ వరకు ఉన్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యం.రాజేందర్, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి సామల రమేష్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఈనెల 21వ తేదీలోగా ఎలాంటి అపరాధ రుసుము లేకుండా పదవ తరగతి పరీక్ష ఫీజు చెల్లించుకోవచ్చని రు.50 అపరాధ రుసుముతో డిసెంబర్ 1వ తేదీ, రు 200 రూపాయల అపరాధ రుసుముతో డిసెంబర్ 12వ తేదీ, రు.500 రూపాయల అపరాధ రుసుముతో డిసెంబరు 30వ తేదీలోగా సైబర్ ట్రెజరీ ద్వారా పరీక్ష ఫీజు చెల్లించవలెనని వారు తెలియజేశారు.విద్యార్థుల పూర్తి సమాచారము నింపేటప్పుడు తగు జాగ్రత్తలతో ఎటువంటి పొరపాట్లు లేకుండా బయోడేటా పూర్తి చేసి ఆన్లైన్లో సబ్మిట్ చేయవలెనని పూర్తి వివరాలకు www.bse.telangana.gov.in వెబ్సైట్ను సందర్శించవలెనని వారు తెలియజేశారు.

# బాల్య వివాహ రహిత తెలంగాణ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

సూర్యాపేట నవంబర్ 17(వుదయం) మహిళా శిశు సంక్షేమ శాఖ మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ తెలంగాణ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సోమవారం ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతీ ఒక్కరు సహకరించాలని జిల్లాను రాష్ట్రం లో బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే సీతారామారావు, డిఆర్డిఓ వేణుమాధవ్, మహిళా శిశు సంక్షేమ అధికారి కే నరసింహ రావు,హౌసింగ్ పి డి సిద్ధార్థ, డి పి ఓ యాదగిరి,డి ఈ ఓ అశోక్, డి యం హెచ్ వో వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు



కల్వకుర్తి నవంబర్ 17 (వుదయం ప్రతినిధి)కల్వకుర్తి పట్టణం సమీపంలోని జయప్రకాష్ తండాలో పవిత్ర కార్తీక సోమవారం పురస్కరించుకొని వాసవి సేవా ట్రస్ట్ కల్వకుర్తి ఆధ్వర్యంలో కార్తీక వనభోజనం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్తీక దామోదరులకు, లక్ష్మీనారాయణ లకు పూజలు నిర్వహించి ఉసిరి చెట్టు కింద మహిళలు దీపాలు వెలిగించి దీప దానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నాగర్కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ మాట్లాడుతూ ఆర్థిక మాసంలో ఆ పరమశివుని పూజిస్తే సకల సౌభాగ్యాలు కలుగుతాయి అన్నారు. సామూహికంగా పూజ నిర్వహించడం ఐక్యత భావాన్ని పెంచుతుందన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావంతో మెలగాలని నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆటపాటలతో ఆ ప్రాంతం ఉత్సాహంతో నిండిపోయింది. మహిళలకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులను పంపిణీ చేశారు. అనంతరం సామూహిక భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర ఇసుక పోతే నాన్న స్వామి దేవస్థానం చైర్మన్ కల్వ మనోహర్, జిల్లా కోశాధికారి శివ జగదీశ్వర్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ ప్రచార కార్యదర్శి రాజయ్య మండల శాఖ అధ్యక్షుడు గంధం ప్రసాద్ పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, గందేరవి,వాసవి సేవా ట్రస్ట్ అధ్యక్షుడు దాచేపల్లి మనోహర్ కార్యదర్శి దొంతు శ్రీనివాస్ కోశాధికారి గుబ ప్రభాకర్ ముత్యాలు గుబ్బ కిషన్ గౌరయ్య శోభన్ బాబు గుగ్గిళ్ళ శంకర్, మహిళా సంఘం అధ్యక్షురాలు మౌనిక తదితరులతో పాటు పలువురు పాల్గొన్నారు

# వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభం - ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన పెద్దపల్లి మండలంలో ఎమ్మెల్యే విజయరమణ రావు పర్యటన



పెద్దపల్లి జిల్లా: నవంబర్ 17 (వుదయం) ప్రతినిధి: పెద్దపల్లి మండలం అప్పన్నపేట సింగిల్ విండో ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సహకార వారోత్సవాల్లో భాగంగా ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సులో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పాల్గొన్నారు. తదుపరి పెద్దపల్లి మండలంలోని అందుగులపల్లి, దేవునిపల్లి, రంగాపూర్ గ్రామాల్లో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులు, అధికారులు కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తరచూ వడ్ల సాగు వల్ల రసాయనిక ఎరువుల వినియోగం పెరిగి భూసారం దెబ్బతింటోందని తెలిపారు. పంటల మార్పిడి వల్ల భూములు సౌడు భూములుగా మారే పరిస్థితి ఉండదని, ఆయిల్ ఫామ్ వేసుకుంటే మూడు సంవత్సరాల శ్రమ తర్వాత సుదీర్ఘకాలం మంచి లాభాలు వస్తాయని చెప్పారు. దేశంలోనే పామ్ ఆయిల్ ఉత్పత్తి పెంచేందుకు రైతులు ముందుకు రావాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలకు కూడా ఆయిల్ ఫామ్ పంట తట్టుకుంటుందని, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి నానో యూరియా, నానో డీఏపీ వాడాలని సూచించారు. కటింగ్ లేకుండా వడ్ల కొనుగోలు జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, జిల్లా వ్యవసాయ అధికారులు, పరిశోధకులు, సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ, నవంబర్ 17 (వుదయం జిల్లా ప్రతినిధి) : ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన వినతుల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశపు హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిలకు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు వినతులను అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, గృహ నిర్మాణ, మున్సిపల్, తదితర సమస్యలపై ప్రజలు 139 వినతులను కలెక్టర్, అదనపు కలెక్టర్లకు అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు వినతి పత్రాలను అందజేస్తూ తమ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ను కోరగా అక్కడే ఉన్న సంబంధిత శాఖల అధికారులను వినతుల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా పలు మండలాలకు సంబంధించిన వినతులపై పరిష్కార చర్యల నిమిత్తం తహసిల్దార్లను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పలువురు తహసీల్దార్లు పాల్గొన్నారు.

# కాంగోలో ఘోర ప్రమాదం

ఆఫ్రికా దేశమైన కాంగోలో ఘోర ప్రమాదం జరిగింది. ఆగ్నేయ కాంగోలోని ఓ రాగి గని వద్ద వంతెన కూలిపోవడంతో కనీసం 32 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఏడాది దేశంలో జరిగిన అతిపెద్ద గని ప్రమాదాల్లో ఇది ఒకటిగా నిలిచింది. లుఅలాబా ప్రావిన్స్‌లోని కలాండో గని వద్ద శనివారం ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. గని వద్ద భద్రతగా ఉన్న సైనికులు గాల్లోకి కాల్పులు జరపడంతో కార్మికుల్లో భయాందోళనలు చెలరేగాయని కాంగో ఆర్టిసానల్ మైనింగ్ ఏజెన్సీ తెలిపింది. ప్రాణభయంతో కార్మికులు అక్కడున్న ఓ ఇరుకైన వంతెనపైకి ఒక్కసారిగా దూసుకురావడంతో అది బరువును తట్టుకోలేక కుప్పకూలింది. దీంతో ఒకరిపై ఒకరు పడిపోవడంతో ఊపిరాడక, తొక్కిసలాటలో చాలామంది మరణించినట్లు ఏజెన్సీ వివరించింది. ఈ ప్రమాదంలో 32 మంది మరణించినట్లు ప్రావిన్షియల్ మంత్రి కౌంబా అధికారికంగా ప్రకటించారు. అయితే, మృతుల సంఖ్య 49 అని, మరో 20 మంది పరిస్థితి విషమంగా ఉందని ఏజెన్సీ వర్గాలు పేర్కొన్నాయి. వంతెన కూలడానికి ముందు సైనికులకు, కార్మికులకు మధ్య ఘర్షణలు జరిగాయని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఈ ఘటనలో సైన్యం పాత్రపై స్వతంత్ర విచారణ జరపాలని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ డిమాండ్ చేసింది. కాంగోలో లక్షలాది మందికి అశాస్త్రీయ గనుల తవ్వకమే జీవనాధారం. అయితే, భద్రతా ప్రమాణాలు పాటించకపోవడంతో ఇలాంటి ప్రమాదాలు తరచూ జరుగుతుంటాయి. సొరంగాలు కూలిపోవడం, కొండచరియలు విరిగిపడటం వంటి ఘటనల్లో ప్రతి ఏటా అనేక మంది కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, మృతుల సంఖ్యపై పూర్తి స్పష్టత రావాల్సి ఉందని అధికారులు తెలిపారు.

# అల్లా నాకు జీవితాన్ని ఇచ్చాడు.. దాన్ని తీసుకుంటాడు:



న్యూఢిల్లీ: గతేడాది బంగ్లాదేశ్‌లో జరిగిన హింసాత్మక ఘటనల నేపథ్యంలో మాజీ ప్రధాని షేక్ హసీనా అమానుష చర్యలకు పాల్పడినట్టు వచ్చిన ఆరోపణలపై అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ నేడు తీర్పు వెలువరించనున్న విషయం తెలిసిందే. ఐసీటీ తీర్పుకు ముందు తన మద్దతుదారులను ఉద్దేశించి హసీనా మాట్లాడారు. 'కార్యకర్తలు ఎవరూ ఆందోళన చెందొద్దు. నేను బతికే ఉన్నాను. బతికే ఉంటాను. మళ్లీ ప్రజల సంక్షేమం కోసం పని చేస్తాను. బంగ్లాదేశ్ గడ్డపై న్యాయం చేస్తాను' అని తెలిపారు. 'తీర్పు రానివ్వండి. తీర్పు గురించి నాకు ఎలాంటి పట్టింపూ లేదు. నేను అలాంటి తీర్పులకు భయపడను. అల్లా నాకు జీవితాన్ని ఇచ్చాడు. దాన్ని తీసుకుంటాడు. కానీ నేను నా దేశ ప్రజల కోసం పనిచేస్తూనే ఉంటాను. నేను నా తల్లిదండ్రులను, తోబుట్టువులను కోల్పోయా. వారు నా ఇంటిని తగలబెట్టారు' అని హసీనా ఆవేదన వ్యక్తం చేశారు. యూనస్ ప్రభుత్వం తన పార్టీ అయిన అవామీ లీగ్‌ను పూర్తిగా నాశనం చేయాలని కుట్ర చేస్తోందని ఆరోపించారు. 'మా పార్టీని నాశనం చేయడం అంత సులభం కాదు. అవామీ లీగ్.. అధికార దురాక్రమణదారుల జేబుల్లోంచి వచ్చిందికాదు. అట్టడుగు స్థాయి నుంచి పుట్టుకొచ్చింది' అని ఆమె వ్యాఖ్యానించారు. అవామీ లీగ్ పాలనలో దోపిడీలు, నేరాలను అరికట్టేందుకు కఠిన చట్టాలు తీసుకొచ్చినట్లు ఈ సందర్భంగా షేక్ హసీనా తెలిపారు. అయితే, ఇప్పటి తాత్కాలిక ప్రభుత్వ హయాంలో నేరగాళ్లు హీరోలు అవుతున్నారని.. తనపై కుట్రలు పన్ని తప్పుడు కేసులు నమోదు చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

# సీఎం స్టాలిన్ సహా పలువురి నివాసాలకు బాంబు బెదిరింపులు..



చెన్నై: తమిళనాడు చెన్నైలో మరోసారి బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సహా పలువురు సినీ ప్రముఖులకు వరుస బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. సీఎం ఎంకే స్టాలిన్‌తోపాటూ ప్రముఖ నటులు అజిత్ కుమార్, అరవింద్ స్వామి, ఖుష్బూ నివాసాలను ఆదివారం రాత్రి బాంబు బెదిరింపులు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. డీజీపీ కార్యాలయానికి ఆ బెదిరింపు మెయిల్ వచ్చింది. బెదిరింపు మెయిల్‌తో అప్రమత్తమైన పోలీసులు వెంటనే వారి నివాసాల వద్దకు చేరుకొని తనిఖీలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో క్షుణ్ణంగా తనిఖీల చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. దీంతో అది బూటకపు బెదిరింపుగా పోలీసులు తేల్చారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, తమిళనాడులోని పలువురు ప్రముఖుల ఇళ్లు, కార్యాలయాలకు గత కొన్నిరోజులుగా వరుస బాంబు బెదిరింపులు వస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, టీవీకే చీఫ్, ప్రముఖ నటుడు విజయ్, ప్రముఖ నటులు త్రిష, నయనతార, ప్రభు, రజినీకాంత్, ధనుష్, ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ఇళయరాజా స్టూడియోస్, బీజేపీ ప్రధాన కార్యాలయానికి, డీజీపీ ఆఫీసుకి, రాజ్‌భవన్, చెన్నైలోని అమెరికా, రష్యా, ఇంగ్లాండ్, థాయిలాండ్, శ్రీలంక, సింగపూర్ కార్యాలయాలకు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ఈ మెయిల్స్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. చెన్నైలోని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ నివాసానికి కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. అయితే, అవన్నీ నకిలీ బెదిరింపులుగా అధికారులు తేల్చారు.

# ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రిమీ లేయర్ ఉండాలి



న్యూఢిల్లీ: షెడ్యూల్డు కులాలకు ఇస్తున్న రిజర్వేషన్లలోనూ క్రిమీలేయర్ విధానం ఉండాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ తెలిపారు. ఆయన ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ, రిజర్వేషన్ల విషయంలో ఐఏఎస్ అధికారి పిల్లలను, పేద రైతు కూలీ సంతానాన్ని సమానంగా చూడకూడదని స్పష్టం చేశారు. ఇంద్ర సాహ్నీ కేసులో వచ్చిన తీర్పులో కనిపించినట్లుగా, తాను క్రిమీలేయర్ భావనను తీసుకున్నానని చెప్పారు. ఈ విషయంలో తన తీర్పుపై తీవ్ర విమర్శలు వచ్చినప్పటికీ, ఇతర వెనుకబడిన తరగతులు (ఓబీసీ)లకు వర్తించే దానినే ఎస్సీలకు కూడా వర్తింపజేయాలన్నారు. జస్టిస్ గవాయ్ 2024లో ఏం చెప్పారంటే, ఎస్సీలు, ఎస్టీలలో క్రిమీలేయర్‌ను గుర్తించడానికి, వారికి రిజర్వేషన్ల ప్రయోజనాలను నిరాకరించడానికి ఓ విధానాన్ని రాష్ట్రాలు రూపొందించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం స్థిరమైనది కాదని చెప్పారు. రాజ్యాంగం నిరంతరం పరిణామం చెందాలని, సహజసిద్ధంగా ఉండాలని, అత్యాధునిక సజీవ పత్రంగా ఉండాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పారని తెలిపారు. రాజ్యాంగాన్ని సవరించే అవకాశాన్ని అధికరణ 368 ఇచ్చిందన్నారు.

# పాక్‌లో ముదిరిన న్యాయ సంక్షోభం



పాకిస్తాన్‌లో శనివారం జ్యుడిషియల్ సంక్షోభం మరింత ముదిరింది. దేశ రాజ్యాంగానికి నూతనంగా తీసుకువచ్చిన సవరణ ద్వారా రాజ్యాంగంపై, న్యాయవ్యవస్థపై దాడి చేయడాన్ని నిరసిస్తూ ఇప్పటికే సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఇద్దరు రాజీనామా చేయగా, తాజాగా లాహోర్ హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి షామ్స్ మెహమూద్ మీర్జా శనివారం రిజైన్ చేశారు. దీంతో వివాదాస్పదమైన సవరణ.. చట్టంగా మారిన తర్వాత హైకోర్టుకు రాజీనామా చేసిన తొలి న్యాయమూర్తి మీర్జా అయ్యారు. జస్టిస్ మీర్జా 2028లో పదవీ విరమణ చేయాల్సి ఉంది. సవరించిన చట్టం ప్రకారం, రాజ్యాంగానికి సంబంధించిన అంశాలను విచారించడానికి ఫెడరల్ రాజ్యాంగ కోర్టు (ఎఫ్‌సీసీ)ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతమున్న సుప్రీంకోర్టు కేవలం సాంప్రదాయ సివిల్, క్రిమినల్ కేసులను మాత్రమే విచారిస్తుంది. కొత్తగా ఏర్పాటు చేసిన పాకిస్తాన్ ఫెడరల్ రాజ్యాంగ కోర్టుకు తొలి చీఫ్ జస్టిస్‌గా జస్టిస్ అమినుద్దీన్ ఖాన్ నియమితులయ్యారు. ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ 2030వరకు చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్ (సీడీఎఫ్) పదవిలో కొనసాగేందుకు కూడా రాజ్యాంగానికి చేసిన ఈ 27వ సవరణ అనుమతిస్తుంది. 27వ సవరణను అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారీ ఆమోదించిన గంటల వ్యవధిలోనే ఈ నెల 13న సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తులు జస్టిస్ సయ్యద్‌మన్సూర్ అలీ షా, జస్టిస్ అథర్ మినల్లా రాజీనామా చేశారు. దేశ అత్యున్నత న్యాయ వేదికగా ఉన్న సుప్రీంకోర్టును ఎఫ్‌సీసీ కాలరాసిందని వారు విమర్శించారు. ఎఫ్‌సీసీ తీసుకున్న నిర్ణయాలకే సుప్రీంకోర్టు సహా అన్ని కోర్టులు కట్టుబడి ఉండాలి. దీన్ని వారు తీవ్రంగా నిరసించారు.

# అమెరికాలో బర్డ్‌ఫ్లూ కలకలం

అమెరికాలో బర్డ్‌ఫ్లూ కలకలం సృష్టిస్తోంది. వాషింగ్టన్ రాష్ట్రంలో ఒక వ్యక్తికి బర్డ్‌ఫ్లూ వైరస్‌లో నూతన వేరియంట్ హెచ్5ఎన్5 సోకినట్లు గా గుర్తించారు. గురువారం ప్రాథమిక పరీక్షల్లో హెచ్5ఎన్5ను గుర్తించగా, శుక్రవారం ధ్రువీకరించారు. ఫిబ్రవరి తరువాత అమెరికాలో ఇది తొలి బర్డ్‌ఫ్లూ కేసు. తాజాగా గుర్తించిన ఇన్ఫెక్షన్ మునుపటి ఇన్ఫెక్షన్ల కన్నా భిన్నంగా ఉందని వైద్య అధికారులు తెలిపారు. బర్డ్‌ఫ్లూ సోకిన వ్యక్తి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ బర్డ్‌ఫ్లూ కేసుతో అమెరికా లో ప్రజారోగ్యానికి ప్రమాదం పెరిగిందని ఆ దేశ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం కనుగొన్న హెచ్5ఎన్5, గతంలో వున్న హెచ్5ఎన్1 వైరస్‌ల మధ్య వ్యత్యాసం ఉందని వెల్లడించిది. వైరస్‌ను విడుదల చేయడంలోనూ, ఇతర కణాలకు వ్యాప్తి చెందడాన్ని ప్రోత్సహించడంలోనూ ఇది మరింత చురుగ్గా ఉంటుందని పేర్కొంది. ప్రసుత్తం బర్డ్‌ఫ్లూ సోకిన వ్యక్తిని గ్రేస్ హార్బర్ కౌంటీ నివాసి అయిన వృద్ధుడుగా గుర్తించారు. ఇతని ఇంటి వెనుక పెంపుడు జంతువుల శాల ఉంది. ఇందులో అడవి పక్షులను పెంచుతున్నారు. అమెరికాలో 2024, ఈ ఏడాది ప్రారంభంలో సంభవించిన బర్డ్‌ఫ్లూ వ్యాప్తిలో 70 మందికి ఈ వైరస్‌ను గుర్తించారు. వీరిలో ఎక్కువ మంది పాడి, పౌల్ట్రీ పరిశ్రమల్లో పనిచేశారు. వీరిలో ఒక వ్యక్తి మృతి చెందగా, మిగిలినవారు తేలికపాటి అనారోగ్యాలతో బాధపడ్డారు.

# ఏ దేశం పైనా జీ20 ఆధారపడదు

'జీ20 ఇక ఏ ఒక్క దేశంపై ఆధారపడే వేదిక కాదు. దానికి సొంత శక్తి, సొంత ప్రయోజనం ఏర్పడింది. అమెరికా హాజరు కాకపోయినా, జీ20 ఒక శక్తివంతమైన అంతర్జాతీయ వేదికగానే కొనసాగుతుంది' అని దక్షిణాఫ్రికా హైకమిషనర్ అనిల్ సూక్లాల్ పేర్కొన్నారు. 2025 జీ20 జోహాన్స్‌బర్గ్ సమ్మిట్‌కు అమెరికా దూరంగా ఉన్నా సమ్మిట్ యథావిధిగా జరుగుతుందని సూక్లాల్ స్పష్టం చేశారు. 2008 గ్లోబల్ ఫైనాన్షియల్ క్రైసిస్ సమయంలో వాషింగ్టన్‌లో మొదటి జీ20 సమ్మిట్‌ను నిర్వహించడంలో అమెరికా ప్రధాన శక్తిగా వ్యవహరించింది. ఉత్తర-దక్షిణ దేశాల నాయకులను ఒకే వేదికపైకి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించింది. "ఇప్పుడు ఆ దేశం చివరి సమ్మిట్‌కు దూరంగా ఉండటం దురదృష్టకరం" అని సూక్లాల్ అన్నారు. అమెరికా లేకున్నా మిగతా జీ20 దేశాలు దక్షిణాఫ్రికా ప్రాధాన్యతలకు బలంగా మద్దతు ఇస్తున్నాయని స్పష్టం చేశారు. జీ20 సమ్మిట్ నుంచి అమెరికా దూరంగా ఉంటుందని నవంబర్ 7న అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. దక్షిణా ఫ్రికాలో ఆఫ్రికన్లపై హింస, భూస్వాధీనం జరుగు తోందంటూ తీవ్ర ఆరోపణలు చేస్తూ, ఇలాంటి మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నంత వరకు ఏ అమెరికా ప్రభుత్వ అధికారి కూడా జీ20కి హాజరు కారని ఆయన ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. అదే సమయంలో ట్రంప్ 2026 జీ20 సమ్మిట్‌ను అమెరికాలోని మియామిలో నిర్వహిస్తానని కూడా ప్రకటించారు.

# మెక్సికోలో రెచ్చిపోయిన జెన్ జెడ్ .. నిరసనల్లో చెలరేగిన హింస



నేపాల్‌లో రోడ్లపైకి వచ్చిన జెన్ జెడ్ యువత రాజకీయ నాయకుల అవినీతి, అక్రమాలపై ఆందోళన చేపట్టిన సంగతి తెలిసిందే. జెన్ జెడ్ ధాటికి నేపాల్‌లో కేపీ ఓలీ ప్రభుత్వం పడిపోయింది. సుశీల కర్కి నేతృత్వంలో నేపాల్‌లో తాత్కాలిక ప్రభుత్వం కొలువు దీరింది. అయితే జెన్ జెడ్ చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఈ హింసలో 70 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. వందల సంఖ్యలో గాయపడ్డారు. ఇప్పుడు ఈ జెన్ జెడ్ ఉద్యమం ఉత్తర అమెరికాను తాకింది. తాజాగా మెక్సికోలో వేలాది మంది యువత రోడ్లపైకి వచ్చిన నిసనలు చేశారు. దేశ అధ్యక్షురాలు క్లాడియా షిన్‌బామ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే అధ్యక్ష భవనమైన నేషనల్ ప్యాలెస్‌లోకి దూసుకెళ్లేందుకు ఆందోళనకారులు ప్రయత్నించారు. దీంతో పోలీసులు నిరసనకారుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. మెక్సికో సిటీలో శనివారం (నవంబర్ 16) జెన్ జెడ్ యువత చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారాయి. నేషనల్ ప్యాలెస్ చుట్టూ ఉన్న ఇనుప కంచెలను ముసుగులు ధరించిన కొందరు నిరసనకారులు కూల్చేశారు. హింసను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. అధ్యక్ష భవనంలోకి దూసుకెళ్లేందుకు యత్నించారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు.. నిరసనకారులపైకి టియర్ గ్యాస్ ప్రయోగించారు. కాగా, ఈ ఘర్షణల్లో 100 మంది పోలీసులకు గాయాలయ్యాయని సిటీ సిటిజెన్ సేఫ్టీ సెక్రటరీ పాబ్లో వాజ్‌క్వెజ్ చెప్పారు. మరో 20 మంది యువత కూడా గాయపడ్డాని తెలిపారు. ఇప్పటికే 20 మంది నిరసనకారులను అరెస్టు చేసినట్లు వెల్లడించారు. నవంబర్ 1న మెక్సికో పశ్చిమ రాష్ట్రమైన మికోకాన్‌లోని ఉరుపాన్ నగర మేయర్.. కార్లోస్ మంజో దారుణ హత్యకు గురయ్యాడు. నేరాలకు వ్యతిరేకంగా ఈయన పోరాడేవాడు. 'డే ఆఫ్ ది డెడ్' అనే ఓ బహిరంగ కార్యక్రమంలో కార్లోస్‌ను దుండగులు కాల్చి చంపారు. ఈ దారుణ హత్య దేశవ్యాప్తంగా యువతలో తీవ్ర ఆగ్రహావేశాల్ని రేపింది.

# యురేనియం ఇక శుద్ధి చేయం




ఇరాన్ ఇక నుంచి యురేనియంను శుద్ధి చేయదని ఆ దేశ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరగచి ఆదివారం ప్రకటించారు. ఇరాన్ ఇనిస్టిట్యూట్ ఫర్ పొలిటికల్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్ నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ప్రస్తుతం ఇరాన్‌లో వెల్లడించని శుద్ధి చేసిన యురేనియం లేదు. దేశంలో ఉన్న అణుకేంద్రాలు కూడా అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ) నియంత్రణ, పర్యవేక్షణలో ఉన్నాయి' అని తెలిపారు. మంత్రి చేసిన వ్యాఖ్యలను ఈ ఏడాది జూన్‌లో తమ అణుకేంద్రాలపై అమెరికా దాడి తరువాత ఇరాన్ ప్రభుత్వం నుంచి వచ్చిన తొలి ప్రకటనగా భావిస్తున్నారు. అలాగే, ఈ కార్యక్రమంలో అబ్బాస్ అరగచి మాట్లాడుతూ అణు సాంకేతిక పరిజ్ఞానాన్ని శాంతియుతంగా ఉపయోగించుకోవడానికి, యురేనియంను శుద్ధి చేసుకోవడానికి ఇరాన్‌కు తిరుగులేని హక్కు ఉందని స్పష్టం చేశారు. ఇజ్రాయిల్‌తో 12 రోజుల పాటు జరిగిన సంఘర్షణల కారణంగా ఇరాన్ అణుకార్యక్రమం నిలిపివేసినట్టు తెలిపారు. అదేవిధంగా ఇరాన్‌తో చర్చలకు సముఖంగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను కూడా ఇరాన్ మంత్రి ఖండించారు. అమెరికా ప్రస్తుతం ఇరాన్‌తో న్యాయమైన చర్చలకు సిద్ధంగా లేదని అన్నారు. 'ఇంటర్నేషనల్ లా అండర్ అస్సాల్ట్ : అగ్రెషన్ అండ్ సెల్ఫ్ డిఫెన్స్' అనే అంశంపై ఈ కార్యక్రమం నిర్వహించారు. జూన్‌లో ఇజ్రాయిల్‌తో 12 రోజుల సంఘర్షణలపై ఇరాన్ వైఖరి గురించి ఈ కార్యక్రమంలో చర్చించారు. జూన్‌లో ముందుగా ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలపై ఇజ్రాయిల్ దాడి చేసింది. తరువాత ఈ నెల చివరిలో ఇరాన్‌కు చెందిన మూడు కీలక అణుకేంద్రాలు నటంజ్, ఇస్ఫాహన్, ఫోర్డోవోలపై అమెరికా దాడులకు ప్పాలడింది. సెప్టెంబరులో ఇరాన్ సుప్రీం ఖమేని మాట్లాడుతూ అణ్వాయుధ సామర్థ్యం ఉన్నా అణుబాంబును తయారు చేయని ఏకైక దేశం ఇరాన్ అని తెలిపారు. ఏదేమైనా సరే.. ఇరాన్ అణు కార్యక్రమంపై అమెరికా, ఇజ్రాయిల్ వంటి దేశాలకు ఆందోళన ఉంది. ముఖ్యంగా అనుమతించిన పరిమితికి మించి యురేనియంను ఇరాన్ శుద్ధి చేసిందని ఆయా దేశాలు భావిస్తున్నారు. అమెరికా జూన్‌లో జరిపిన దాడుల్లో 60 శాతం వరకూ శుద్ధి చేసిన యురేనియంను ధ్వంసం చేశారు. అణుబాంబు తయారీ కోసం యురేనియంను 90 శాతం వరకూ శుద్ధి చేయాలి. 2023లో నిర్వహించిన ఐఏఈఏ సర్వేలో 83.7 శాతం వరకూ శుద్ధి చేసిన యురేనియం కణాలను కనుగొన్నారు.

# తేజ్ ప్రతాప్ యాదవ్ ఎన్డీఏకు మద్దతు.. బీహార్ రాజకీయాల్లో షాక్!



పాట్నా: బీహార్ రాజకీయాలు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత మరింత ఉత్కంఠకరంగా మారాయి. ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబం నుంచి బయటపడిన తేజ్ ప్రతాప్ యాదవ్ స్వయంగా ఒక పార్టీని స్థాపించి, దానికి జనశక్తి జనతాదళ్ అనే పేరు పెట్టారు. తాజా ఎన్నికల్లో ఈ పార్టీ 22 మంది అభ్యర్థులను బరిలోకి దింపింది. ఫలితాల తర్వాత ఆదివారం తేజ్ ప్రతాప్ యాదవ్ నివాసంలో సమీక్షా సమావేశం జరిగింది. ఇందులో పోటీ చేసిన అభ్యర్థులు తమ ఓటమిపై అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సమావేశం అనంతరం, జనశక్తి జనతాదళ్ ఎన్డీఏకు నైతిక మద్దతు ఇవ్వాలని నిర్ణయించిందని జేడీ జేడీ జాతీయ అధికార ప్రతినిధి ప్రేమ్ యాదవ్ వెల్లడించారు. ఈ సందర్భంలో, తేజ్ ప్రతాప్ యాదవ్ తన కుటుంబ కలహాలపై మొదటిసారిగా స్పందించారు. సోదరి రోహిణి ఆచార్య పై జరిగిన అవమానాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ భరించలేనని ఆయన చెప్పారు. తన కుటుంబంపై దాడి చేసే వారిని బీహార్ ప్రజలు క్షమించరని హెచ్చరించారు. ఆయన మాట్లాడుతూ, 'నా సోదరి రోహిణిపై చెప్పు ఎత్తిన వార్త విన్నప్పటి నుంచి నా గుండెలో బాధ నిప్పులా మారిపోయింది. ప్రజల మనోభావాలు గాయపడినప్పుడు, తెలివితేటలపై ఉన్న దుమ్ము ఎగిరిపోతుంది. ఈ కొద్దిమంది ముఖాలు తేజస్వి తెలివితేటలను కూడా కప్పేశాయి' అని చెప్పారు. తత్పరంగా, తేజ్ తండ్రి లాలూ ప్రసాద్ యాదవ్ వద్ద అనుమతిని కోరారు. 'ఈ అన్యాయ పరిణామాలు భయంకరంగా ఉన్నాయి. గౌరవనీయులైన ఆర్జేడీ జాతీయ అధ్యక్షుడు, నా తండ్రి, నా రాజకీయ గురువైన లాలూ ప్రసాద్ జీకి విన్నపం - ఒక సిగ్నల్ ఇచ్చి చెప్పండి. తల ఊపితే చాలు. ఈ జైచంద్‌లకు బీహార్ ప్రజలు సమాధి కట్టేస్తారు. ఇది ఒక పార్టీ గురించి కాదు, ఇది కుటుంబ గౌరవం, కుమార్తె గౌరవం, బీహార్ ఆత్మగౌరవం గురించి' అని అన్నారు. అయితే, తేజ్ ప్రతాప్ ఎన్నికల్లో విజయం సాధించలేకపోయారు. జనశక్తి జనతాదళ్‌బరిలోకి నెట్టిన22 అభ్యర్థులందరూ తమ డిపాజిట్లను కోల్పోయారు. తేజ్‌ప్రతాప్ తన సొంతస్థానంలో విజయం పొందలేక, మహువా నుండి పోటీ చేసి మూడో స్థానంలో నిలిచారు. ఆయన లోక్ జనశక్తి పార్టీ (ఎల్‌జెపి) అభ్యర్థి సంజయ్ కుమార్ సింగ్ చేతిలో 51,938 ఓట్ల తేడాతో ఓడిపోయారు.

# మళ్లీ ముఖ్యమంత్రిగా నీతీశ్ కుమార్ .. పదవుల పంపకానికి కొత్త ఫార్ములా

న్యూఢిల్లీ: బిహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించింది. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) 89 సీట్లతో గెలిచి అతిపెద్ద పార్టీగా అవతరించింది. జేడీయూ 85 సీట్లు కైవసం చేసుకుంది. ఎల్‌జేపీ (రాం విలాస్) 19 సీట్లు దక్కించుకోగా.. ఇతరులు 9 సీట్లు గెలిచారు. దీంతో మొత్తంగా 202 సీట్లుతో సునాయాసంగా ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఎన్డీయే కూటమికి అవకాశం లభించింది. అయితే తదుపరి బిహార్ సీఎం ఎవరు అవుతారని సర్వత్రా చర్చ జరిగింది. నీతీశ్ కుమార్ మళ్లీ ముఖ్యమంత్రిగా ఉంటారని కొందరు అంటే.. మరికొందరు ఈ సారి మార్పులు ఉండచ్చేమో అని అభిప్రాయపడ్డారు. అయితే అందరి నిరీక్షణకు తెరదించుతూ బిహార్ సీఎం అభ్యర్థిని ఎన్డీఏ కూటమి ఫైనలైజ్ చేసినట్లు సమాచారం. మళ్లీ నీతీశ్ కుమార్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే ప్రభుత్వంలో బీజేపీ కీలకంగా మారనుందని సమాచారం. నీతీశ్ కుమార్ సీఎంగా పట్నా మైదానంలో నవంబర్ 19 లేదా 20 తేదీలలో కొత్త ప్రభుత్వం కొలువు తీరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు హాజరయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం కోసం గాంధీ మైదానంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇక ప్రధాని షెడ్యూల్ బట్టి తేదీని నిర్ణయించనున్నట్లు తెలుస్తోంది. సోమవారం (నవంబర్ 17) జరగనున్న మంత్రివర్గ సమావేశంలో అసెంబ్లీ రద్దుకు ఆమోదం తెలిపి.. ఆ తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత నీతీశ్ తన రాజీనామాను గవర్నర్‌కు సమర్పిస్తారు. తద్వారా కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు ఏర్పాట్లు చేస్తారు.

## సంపాదకీయం

# బీహార్ పాఠాలు

హెూరాహెూరీగా సాగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో నితీష్ కుమార్ నాయకత్వంలోని ఎన్‌డిఏ మళ్లీ విజయం సాధించడం ఆర్‌జెడి నాయకత్వంలోని మహాగట్ బంధన్ (ఎంజిబి)కి ఎదురు దెబ్బ. పాలక సంకీర్ణ కూటమి ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించుకుని, అనేక అవకతవకలకు పాల్పడుతూ, పెద్ద మొత్తంలో డబ్బును వెదజల్లిందన్న ప్రాథమిక విశ్లేషణలు సత్యదూరం కాకపోవచ్చు. అయితే, నితీష్ కుమార్ ప్రభుత్వం చేపట్టిన సైకిళ్ల పంపిణీ తదితర సంక్షేమ చర్యలు, మద్య నిషేధం వంటివీ ఎన్నికల విజయానికి సోపానాలయ్యాయి. ఎన్‌డిఏ గెలుపులో ప్రధానంగా మహిళా ఓటర్లు కీలక పాత్ర పోషించారు. ప్రతి ఎన్నికల్లోనూ బీజేపీ అమలు చేసే సోషల్ ఇంజనీరింగ్‌తోపాటు ప్రధాని, హెూంమంత్రి అంతటి అత్యున్నత స్థానాల్లో వున్నవారితో సహా తమ నేతలు చేసే మతోన్మాద, కులతత్వ వ్యాఖ్యలు, వాక్చాతుర్యం వంటి వాటి నుండి ఎన్‌డిఏ ప్రయోజనం పొందిందన్నది ఎవరూ కాదనలేని వాస్తవం. బీజేపీ కొమ్ము కాస్తూవస్తున్న కార్పొరేట్ మీడియా వాటిని చాకచక్యంగా ప్రజలకు చేరవేసింది. రెండవదశ పోలింగ్‌కు ఒక్కరోజు ముందు ఢిల్లీలో జరిగిన బాంబు విస్ఫోటనం మతపరమైన విభజన పెరగడానికి, విద్వేష వ్యాప్తికీ కారణమైంది. బీహార్ ఎన్నికల్లో కొత్త శక్తిగా ముందుకు వచ్చిన ప్రశాంత్ కిశోర్ నాయకత్వంలోని జనసురాజ్ పార్టీ ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చి ఎన్‌డిఏకు ఉపయోగపడిందన్న విశ్లేషణలు కూడా వస్తున్నాయి. సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) పేరిట నిరంకుశంగా 65 లక్షల మంది ఓటర్లను తొలగించిన ఎన్నికల కమిషన్ కూడా ఎన్‌డిఏకు తోడ్పడిందన్న విమర్శను కొట్టి పారేయలేం. ఎన్నికల ప్రక్రియ సాగుతున్నా లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి పది వేల రూపాయల చొప్పున బట్వాడా చేస్తున్నా దాన్ని నివారించకుండా ఎన్నికల కమిషన్ మిన్నకుండిపోవడం అందుకో గట్టి నిదర్శనం. గతంలో ఇటువంటివాటిని ఇసి సూమోటోగా నిలుపుదల చేసిన దృష్టాంతాలెన్నో వున్నాయి. ఫిర్యాదులు చేసినప్పటికీ జ్ఞానేష్‌కుమార్ ఆధ్వర్యంలోని ఇసి మౌనం దాల్చడం దాని పాక్షిక దృష్టికి మచ్చు తునక. వీటన్నిటి మధ్య మహాగట్‌బంధన్ లేవనెత్తిన నిరుద్యోగం, ధరల పెరుగుదల, వలసలు పోతున్న దుస్థితి వంటి కీలక ప్రజా సమస్యలు అంతగా చర్చనీయాంశాలు కాకపోవడం విచారకరం. అసెంబ్లీలోని 243 స్థానాలకుగాను ఎన్‌డిఏ 202 స్థానాల్లో గెలుపొంది భారీ ఆధిక్యాన్ని సాధించగా, ఎంజిబి 35 సీట్లకు పరిమితం కావలసివచ్చింది. అయితే, ఆర్‌జెడి అధికారానికి రాలేకపోయినా రాష్ట్రంలో అత్యధిక ఓట్లు సాధించడం అభినందనీయం. అలాగే ప్రాంతీయ పార్టీలతో చెలిమి చేసి వారి ప్రజా పునాదిని బీజేపీ తినేస్తుందన్న వాస్తవం బీహార్ ఫలితాల్లోనూ స్పష్టమైంది. ఇంత తీవ్రమైన పోటీలో విభూతిపూర్ నియోజక వర్గంలో సీపీఐ(ఎం), రెండు నియోజకవర్గాల్లో సీపీఐ(ఎంఎల్–లిబరేషన్) గెలుపొందడం ఎడారిలో ఒయాసిస్సు లాంటిదే! అణచివేతకు, దోపిడీకి గురవుతున్న వారి హక్కుల కోసం వామపక్షాలు సాగించే పోరాటాలకు ఈ విజయం తోడ్పడుతుందని ఆశించవచ్చు. మొత్తంగా చూస్తే బీజేపీని ఓడించడానికి ప్రతిపక్ష పార్టీలు మరింత సమైక్యంగా కృషి చేసి వుండాల్సిందని ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయి. గత పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ ఎక్కువ సీట్లలో పోటీ చేసి గెలవలేక విపక్షానికి చేటు చేసిందని ఆనాటి ఫలితాల విశ్లేషణలో తేలింది. ఈ ఎన్నికల్లో ఎంజిబి పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడం, స్నేహ పూర్వక పోటీల పేరిట ఓట్ల చీలికకు దారితీసిన కారణాలేమిటో ఆయా పార్టీలు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఫలి తాల వెనుక గల ఇతర కారణాలను సవివరంగా సమీక్షించుకుంటేనే భవిష్యత్తులో పరివార్ శక్తుల కుట్రలను ఎదుర్కోవడం, వాటిని తిప్పికొట్టడం పూర్తి స్థాయిలో సాధ్యమవుతుంది. ప్రతిపక్ష పార్టీల మధ్య సమన్వయం, సుహృద్భావం పెరగాలి. ఉమ్మడి శత్రువును ఐక్యంగా ఓడించాలన్న స్ఫూర్తి మరింత అభివృద్ధి కావాలి. ప్రజాధనాన్ని శత సహస్ర కోటీశ్వరులకు కట్టబెడుతున్న మతతత్వ– కార్పొరేట్ కూటమి పాలనకు వ్యతిరేకంగా ఐక్య ప్రజా ఉద్యమాలు సాగించాలి.

# జాతీయ జంతువు సంరక్షణ సామాజిక బాధ్యత



జంతు రాజ్యంలో అడవికి రాజైన సింహం తర్వాత అగ్రస్థానం పులిదే. పెద్దపులి రాజసం ఇతర ఏ జంతువుకు రాదు. వేటగాళ్ల బారి నుంచి కాపాడేందుకు ప్రభుత్వాలు లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నా.. ఆశించిన ఫలితాలు కనిపించడం లేదు. గత వందేళ్లలో పులుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. పులులు మనగడను ప్రశ్నార్థకముగా మార్చేస్తున్నాయి. పెద్దపులులను భవిష్యత్ తరాలు జూలోనే చూసేలా పరిస్థితులు తయారవుతున్నాయి. నాగరిక సమాజం పులుల పాలిట శాపంగా మారుతోంది. 1972 నవంబర్ 18 వ తేదిన భారత జాతీయ జంతువు గా పెద్దపులిని స్వీకరించారు. ప్రభుత్వం జాతీయ జంతువుగా ప్రకటించింది. పులి భారతదేశం, బంగ్లాదేశ్, మలేషియా, దక్షిణ కొరియా దేశాలకు జాతీయ జంతువు. శాస్త్రీయ నామం పాంథేరా టైగ్రిస్. టైగర్ అనే పదం గ్రీకు భాషలోని టైగ్రిస్ నుండి వచ్చింది. దాని అర్థం బాణం. పాంథేరా అంటే పసుపు జంతువు అని అర్థం. సుమారు 11 అడుగుల పొడవు, 300 కిలోల వరుకు బరువు ఉంటుంది. సుమారు 5 మీటర్ల దూరం వరకు దూకుతుంది. గంటకు 65 కిమీ వేగంతో పరుగెడుతుంది. పులి ఒంటి మీద దాదాపుగా 100 చారలు ఉంటాయి. ఏ రెండు పులుల ఒంటి మీద చారలూ ఒకేలా ఉండవు. పెద్ద పులి ఉ ంటే ఆ అడవిలో పర్యావరణ సమ తుల్యం పరిఢవిల్లుతుంది. ఒక పులి సంచరించే ప్రాం తం చుట్టుపక్కల మరో పులి సంచరించదు. 25 నుంచి 30 కిలోమీటర్ల మేర ఒక పులి తన సామ్రాజ్యాన్ని విస్తరిస్తుంది. ఫుడ్ పిరమిడ్‌లో అగ్రస్థానంలో ఉండే పెద్ద పులి నివసించాలంటే ఆ ప్రాంతంలో చిన్నా, పెద్దా అన్నిరకాల జంతువు లుండాలి. మంచి వర్షపాతం ఉండాలి. పచ్చని చెట్లతోకూడిన దట్టమైన అడవి అయ్యి ఉ ండాలి. ఇది పెద్దపులి రాజసం. మన దేశంలో రాయల్ బెంగాల్ టైగర్ ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన జాతి. రాణా టైగర్‌గా వ్యవహరించే ఈ పులిని మన ప్రభుత్వం జాతీయ జంతువుగా ప్రకటించింది. పులి (పాన్థెర టైగ్రిస్) ఫెలిడే కుటుంబానికి చెందినదిబీ పాన్థెరా తరగతికి చెందిన నాలుగు పెద్ద పిల్లులలో ఇది ఒకటి. భారతదేశం ప్రపంచంలో కెల్లా అత్యధికంగా అడవులలో నివసించే పులుల జనాభాను కలిగి ఉన్న దేశం. వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ ప్రకారం, ప్రపంచంలోని పులులలో, భారత దేశంలోనే ఉన్నాయి. పూర్వకాలములో పులులు ఎక్కువగా వుండేవి. ప్రజారక్షణ కారణంగా రాజులు వాటిని వేటాడేవారు. ఇప్పుడు వాటికే రక్షణ కరువైంది అనటంలో ఎటువంటి సందేహము లేదు. పులులను వేటాడటానికి , స్మగ్లింగ్ చేయటానికి కారణం పులి చర్మం, గోర్లు, దంతాలు చాలా విలువైనవి గా భావిస్తున్నారు. పులిలో ఔషధగుణాలు వున్నాయి అని నమ్ముతారు. ఔషధ గుణాలు వున్నట్టు ఎటువంటి శాస్త్రీయమైన ఆదారాలు లేవు. పులుల్ని వేటాడటం ఆ తర్వాత వాటి చర్మాలను ఇంట్లోని గోడలకు వేలాడదీయటం మన పూర్వపు రాజులకు ఒక ఆట. పులిగోర్లను లాకెట్లలో ధరించి మెడలో వేసుకోవటం రాచరికానికి హెూదాగా భావించేవారు. మొఘల్ చక్రవర్తులలో అక్బర్ కు పులుల వేట అంటే చాలా ఇష్టం. పులుల్ని వేటాడటం అనేది రాచరికపు హుందాతనానికి దర్పణంగా భావించేవారు. జానపద సాహిత్యంలో రాజకుమారుల వీరత్వాన్ని తెలపాలంటే, శౌర్యాన్ని ప్రదర్శించాలంటే పులులతో తలపడటమే ఉండేది. రాజులు, జమీందారులు పూర్వం వేటను వినోదంగా భావించేవారు. గ్రామాల్లోకి వచ్చే పులులను వేటగాళ్ళు కాపుకాసి మట్టుబెట్టేవారు. అడవుల విస్తీర్ణం తగ్గిపోవటం వలన, ఇలాంటి వేటల వలన కారణాలే మయితేనేం నేడు పులుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. చాల రకాల పులులు ప్రస్తుతం విలుప్తమై పోయాయి. కొన్ని రకాల పులులు విలుప్తమయే ప్రమాదస్థితిలో జీవిస్తున్నాయి. పులి రాజసానికి, ఠీవికి పేరు. దాని కళ్ళలోని స్ఫురద్రూపం, నడకలో గాంభీర్యం చూస్తేనే వణుకు పుడుతుంది. పులి మన జాతీయ జంతువు. పూర్వపు రాజులు పులుల బొమ్మలను తమ జెండాల మీదా, మిలటరీ చిహ్నాలుగానూ ఉపయోగించేవారు. క్రీడల పోటీల సమయంలో వాటిని ఆయాదేశాల మస్కట్ లుగా కూడా రూపొందిస్తునారు. అడవుల విస్తీర్ణం తగ్గిపోవడం వల్ల, వేటగాళ్ళ వల్ల పులుల సంఖ్య 2010 సంవత్సరంలో లెక్కల ప్రకారం 3200 సంఖ్యకు తగ్గిపోయాయి. పెద్ద సైజు అడవి పులులు 3.38 మీటర్ల పొడవు వరకు ఉంటుంది. 380 కిలోల బరువును కలిగి యుంటుంది. సాధారణ మగపులి దాదాపు 250 కిలోల బరువు ఉంటుంది. ఆడపులి సుమారు 160 కిలోల వరకు బరువు ఉండవచ్చు. సాధారణంగా పులులలో 41 రకాల ఉపజాతులున్నాయి. వీటిలో ఎన్నో రకాల పులులు ప్రస్తుతం అంతరించాయి. అంతరించిపోయే దశలో ఉన్నాయి. అందువలననే పులుల సంరక్షణ చాలా ఆవశ్యకం. ప్రస్తుతం ఉన్న జాతుల్లో బెంగాల్ టైగర్, ఇండో చైనీస్ టైగర్, మలయన్ టైగర్, సైబీరియన్ టైగర్, సౌత్ చైనా టైగర్, సుమత్రన్ టైగర్ ఉన్నాయి. భారత్, నేపాల్, టర్కి భూటాన్, రష్యా దేశాలలో పులులు ఎక్కువగా ఉంటాయి. 1913లో ప్రపంచ వ్యాప్తంగా పులులు లక్షదాకా ఉండేవి. పులులు అధికంగా జీవిస్తున్న దేశాలలో భారతదేశం మొదటి స్థానంలో ఉన్నది. మన దేశంలో పలు 47 అభయారణ్యాలు ఉన్నాయి. భారత్‌లో పన్నెండేళ్లలో పులుల సంఖ్య రెట్టింపైంది. 2006లో 1,411గా ఉన్న వీటి సంఖ్య, 2010లో 1,706గా ఉన్న పులుల సంఖ్య 2014 నాటికి 2,226కు, 2018లో 2,967కు చేరింది. గత ఆరేళ్లలో ఏడు వందలకు పైగా పెరిగింది. 2014లో అవిభాజ్య ఆంధ్ర ప్రదేశ్‌లో పులుల సంఖ్య 68 కాగా, 2018 నాటికి ఏపీ, తెలంగాణల్లో కలిపి వీటి సంఖ్య 74కు చేరింది. ఏపీలో 48, తెలంగాణలో 26 పులులు ఉన్నాయి. పెద్దపులులు గతంలో దట్టమైన అరణ్యాల్లోనే ఉ ండేవి. మనుషుల జాడ ఉంటే మకాం మార్చేవి. కొన్నాళ్లుగా పులుల సంతతి పెరుగుతోంది. అదే సమయంలో అటవీ విస్తీర్ణం తగ్గుతోంది. ఈ క్రమంలో ఆవాసం కోసం అటవీ శివారు ప్రాంతాలకు అంటే జనావాసాల సమీపానికి పులులు వచ్చేస్తున్నాయి. అడవుల పెంపకం పై దృష్టి సారించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.



రామ కిష్టయ్య సంగన భట్ల...

## శివ పూజకు ఉద్దిష్టమైనది

# మాస శివరాత్రి

మాస శివ రాత్రి. ప్రతి నెలా వచ్చే మన శివుని పండుగ. శివుని జన్మ తిథిని అనుసరించి ప్రతి నెలా కృష్ణ పక్షం చతుర్దశి నాడు ఆ భోళా శంకరుని ఉద్దేశించి చేసుకునే పూజ. ఈ రోజున ఉపవాసం, ప్రదక్షిణాలు ప్రత్యేకముగా, విశిష్టముగా ఉంటాయి. చంద్రమా మనసో జాతః అని పెద్దలు చెపుతూ ఉంటారు. అంటే చంద్రుడు మన మనస్సుకు కారకుడు. చంద్రుడు క్షీణ దశలో ఉన్నప్పుడు కేతువు ప్రభావము ఎక్కువగా ఉంటుంది. అందుకే ఆ చంద్రుడిని తల పైన పెట్టుకున్న చంద్రశేఖరుని శరణు వేడడం సదాచారం. ఓం నమఃశ్శివాయ అనే పంచాక్షరీ మహా మంత్రం యజుర్వేదం రుద్రాధ్యాయం లోనిది. 'న, మ, శి, వ, య. మంత్రం' 'ఓం' కారంతో ప్రారంభం అవుతుంది. ఓం... మహాబీజాక్షరం. 'న' అనేది భగవంతునిలోని కాంతిని తెలియ చేస్తున్న ఈ పంచాక్షరాలను పంచభూతాలు అని కూడా అంటారు. న అంటే భూమి, మ అంటే నీరు, శి అంటే నిప్పు, వ అంటే గాలి, య అంటే ఆకాశం అని ఈ మంత్రంలో ఉన్న అక్షరాలకు నిర్వచనం చెప్పారు. ఈ మంత్రోచ్చారణ పంచ భూతాల సంబంధంగా చెపుతారు. న అంటే భూమి, మ అంటే నీరు, శి అంటే నిప్పు, వ అంటే గాలి, య అంటే ఆకాశం అని ఈ మంత్రంలో ఉన్న అక్షరాలకు వివరణ ఇచ్చారు. మానవ శరీరం పంచభూతాత్మకం. నమశ్శివాయ అనే అయిదు అక్షరాలను పలికినప్పుడు పంచ భూతాలతో నిండిన శరీరం శుభ్రమవుతుంది. ఒక్కో అక్షరం ఒక్కో భూతాన్ని శుభ్రం చేస్తుంది. 'న' భూమికి సంబంధించిన భాగాలను, 'మ' నీటికి సంబంధించిన భాగాలను, 'శి' అగ్నికి సంబంధించిన భాగాలను, 'వ' గాలికి సంబంధించిన భాగాలను, 'య' ఆకాశానికి సంబంధించిన భాగాలను పరిశుభ్రం చేస్తాయి. భోళా శంకరుడు అభిషేక ప్రియుడు నాలుగు చుక్కల నీరు పోసి, మూడు దళాలు ఉన్న బిల్వ దళం మనసారా పెడితే సంతోషించి వరాలనిచ్చే వరదుడు. శివభక్తుడైన సౌనంద గణేశ ముని ఒకసారి యమ లోకానికి వెళ్లగా యమధర్మరాజు ఆయనను సత్కరించి, వచ్చిన కారణమేమిటని అడిగాడు. తాను యమలోకంలోని విశేషాలను చూడడానికి వచ్చినట్లు ముని చెప్పారు. దీంతో తన లోకంలో నరక యాతనలు అనుభవిస్తున్న పాపాత్ములను యముడు ఆ మునికి చూపించాడు. వారి పరిస్థితికి జాలిపడిన ఆ మహర్షి.. ఓ జనులారా! ఇది 'ఓం నమశ్శివాయ' అనే మంత్రం దీనిని ఉచ్చరిస్తే మీ యాతనలు పటాపంచ లవుతాయని తెలిపారు. ముని చెప్పగా వారంతా పంచాక్షరిని జపించారు. దీంతో వారికి నరక విముక్తి లభించి, అంతా కైలాసం చేరుకున్నారట. అధికార గర్వముతో దుర్వాస మహర్షిని అవమానించిన దేవేంద్రుడు ఆ మహానుభావుని శాప కారణంగా తన సమస్త సంపదలు సముద్రం పాలు అవ్వడం చూస్తూ ఉండి పోయాడు. మందర పర్వతమును కవ్వముగా, వాసుకిని తాడుగా చేసుకుని క్షీర సాగరమును మధించినప్పుడు ముందుగా లోకాలన్నిటినీ భస్మం చేస్తుందా అని అనిపించేలా ఉగ్రతతో హాలాహలం పుట్టింది. అమ్మవారి అనుమతి తీసుకుని ఆ లోకాధారుడు ఆ కాలకూట విషయాన్ని తాను స్వీకరించి లోకాలను కాపాడాడు. క్షీరసాగర మధనం మరలా కొనసాగేలా చూసాడు. తన లోపల ఉన్న లోకాలకు కష్టం కలగకుండా గొంతులోనే నిలుపుకుని శ్రీకంఠుడు, గరళకంఠుడు, నీలకంఠుడు అయ్యాడు. శివుడికి ఈ రోజును ప్రీతి పాత్రమైన రోజున శివుడికి అభిషేకాలు, పూజలు చేయడం వలన కోరిన కోర్కెలు నెరవేరుతాయి అని ప్రతీతి. శివరాత్రి అనగా శివుని జన్మదినం (లింగోద్భవం) అని అర్థం. శివుని జన్మ తిథిని అనుసరించి ప్రతి నెలా జరుపుకునేదే మాస శివరాత్రి. మహాశివుడు లయ కారకుడు. లయానికి (మృత్యువునకు) కారకుడు కేతువు. అమావాస్యకు ముందు వచ్చే చతుర్దశి సమయంలో చంద్రుడు క్షీణించి ఉంటాడు. చంద్రమా మనసో జాతః అనే సిద్ధాంతము ప్రకారము చంద్రుడు క్షీణ దశలో ఉ న్నప్పుడూ జీవులపై ఈ కేతు ప్రభావము ఉండటము వలన వారి వారి ఆహారపు అలవాట్లపై ప్రభావము చూపడం వలన జీర్ణశక్తి మందగిస్తుంది. తద్వారా మనస్సు ప్రభావిత మవుతుంది. మాస శివరాత్రి నాడు ఉపవాసము ఉండి, వీలైతే శివాలయ దర్శనం చేసుకొని, శక్తి మేర 3, 5, 11, 18, 21, 54, 108 ఇలా ప్రదక్షిణలు చేయవచ్చు. అదేవిధంగా ఆరోజు ప్రదోష వేళ శివునకు మారేడు దళములతో లేదా కనీసము గంగా జలముతో అభిషేకాది అర్చనలు చేయుడము మంచిది. ఇవేమీ చేయడానికి అవకాశములేని వారు, ఆరోగ్యవంతులు, అలాగే గృహములో అశౌచ దోషము లేనివారు ఈ రోజు ఉపవాసము ఉండడం చేయాలి. శివనామ స్మరణ చేస్తూ సాయంకాలం ప్రదోష సమయంలో శివునికి అభిషేకం చేయాలి. అభిషేకానంతరం, బిల్వాష్టోత్తరం చెపుతూ బిల్వ దళాలను శివునికి అర్పించాలి. కనీసం ఉపవాసం ఉండి, సాయం కాలం శివాలయానికి వెళ్ళి దీపారాధన చేసి పంచాక్షరీ మంత్రమైన ఓం నమః శివాయను జపించడం కూడా మంచిది. పన్నెండు మాస శివరాత్రులలో ఏ శివరాత్రికైనా సత్కర్మలుచేయడం వల్ల సత్ఫలితాలు పొందుతారు.

# ఆర్థికాభివృద్ధిలో పారిశ్రామికవేత్తలే కీలకం..



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ఆర్థిక వృద్ధి, ఉద్యోగ కల్పన, సాంకేతిక ఆవిష్కరణల పురోగతి వెనుక ఉన్న చోదక శక్తి పారిశ్రామిక వేత్తలు అని గుర్తించాలి. భారతదేశంలో పారిశ్రామితవేత్తల లేదా వ్యవస్థాపకుల లేదా వ్యాపారవేత్తల లేదా ఎంటర్‌ప్రూనర్స్ ఆవిష్కరణలు, వారు ప్రదర్శించే మానసిక ధైర్యం, దేశ ఆర్థికాభివృద్ధిలో వారి భాగస్వామ్యం, తమ ఉత్పత్తులతో ప్రజల జీవనశైలినా సులభతరం చేయడం లాంటి ప్రధాన బాధ్యతలను నిర్వహిస్తున్నారు. నూతనంగా స్టార్ట్అప్‌లను స్థాపించి, బాలారిష్టాలను అధిగమించి, సవాళ్లకు సవాళ్లు విసిరి తమదైన శైలిలో పరిశ్రమలను గాడిలో పెట్టి , వందల కుటుంబాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనోపాధిని కల్పించి, లాభాల పంటలను పండిస్తూ, దేశ సుస్థిరాభివృద్ధిలో పాలు పంచుకుంటున్న పారిశ్రామికవేత్తలు దేశానికి వ్యవసాయం తర్వాత స్థానాన్ని ఆక్రమించి, గౌరవ ప్రదంగా సమాజంలో గుర్తింపు పొంది మనకు ఆదర్శంగా నిలుస్తున్నారు. దేశాభివృద్ధిలో పారిశ్రామికవేత్తల పాత్రను గుర్తించిన పౌర సమాజం ప్రతి ఏట 18 నవంబర్ రోజు "జాతీయ పారిశ్రామికవేత్తల దినోత్సవం (నేషనల్ ఎంటర్‌ప్రూనర్స్ డే)" పాటించడం 2010 నుంచి ఆనవాయితీగా మారింది. చిన్న మొత్తంలో పరిశ్రమలను స్థాపించి, వ్యాపారాలను పెంచుకుంటూ, మార్పులకు అనుగుణంగా తాము మారుతూ, భవిష్యత్తు నాయకులకు స్ఫూర్తినిస్తూ, నూతన ఆవిష్కరణలకు పెద్ద పీట వేస్తూ, ఆర్థిక సామాజిక ప్రగతిలో మద్దతునిస్తూ ఎంటర్‌ప్రూనర్స్ శక్తివంతమైన స్థాయికి చేరుతూ, దేశాన్ని అగ్రభాగాన నిలుపుతూ ఎంతో మేలును చేస్తున్నారు. శూన్యం నుంచి ఒక సామ్రాజ్యాన్ని నిర్మించిన వ్యక్తులు సామాన్యులు కాదు, అసాధారణ ఘనులు అని అభివర్ణించాలి. చిన్న వ్యాపార యజమానుల నుంచి టెక్ స్టార్టప్ వ్యవస్థాపకుల వరకు అందరూ తమ మేధస్సుకా పని పెట్టి పౌర సమాజ ఆలోచనలకు అనుగుణంగా తమ ఉ త్పత్తులను రూపొందిస్తూ మన జీవితాలను సులభతరం చేస్తున్నారు. పారిశ్రామికవేత్తలు కేవలం కంపెనీ పెట్టడమే కాకుండా ఉద్యోగ ఉపాధులను కల్పించడం ఒక ముఖ్య అంశంగా గమనించాలి. ఈ దినోత్సవ వేదికగా వర్ధమాన, అనుభవజ్ఞులైన పారిశ్రామితవేత్తలకు అనువుగా వాతావరణాన్ని కల్పించడం, రుణాల రూపంలో ఆర్థిక చేయూత ఇవ్వడం, పరిశ్రమల స్థాపనకు చవకగా స్థలాలను కేటాయించడం లాంటి చర్యలను చర్చించడం జరుగుతుంది. పారిశ్రామికవేత్తల కీలక సహకారాల్లో ఉద్యోగ ఉపాధుల కల్పన, ఆధునిక సాంకేతిక ఆవిష్కరణలు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను బలపరచడం, పోటీతత్వాన్ని పెంచడం, నాణ్యతకు పెద్ద పీట వేయడం, పురోగతిలో భాగం కావడం లాంటివి ప్రధాన అంశాలుగా పేర్కొనబడ్డాయి. ప్రపంచ స్థాయిలో అత్యుత్తమ ఎంటర్‌ప్రూనర్స్ జాబితాలో థామస్ ఎడిసన్, హెన్రీ ఫోర్డ్, ఓప్రా విన్‌ఫ్రే, సామ్ వాల్టన్, స్టీవ్ జాబ్స్, బిల్ గేట్స్ లాంటి ఎందరో మహామహులు ఉన్నారు. భారత్‌లో అత్యుత్తమ పారిశ్రామితవేత్తల జాబితాలో రితేశ్ అగర్వాల్, ఫాల్గుని నాయర్, కిరణ్ మజుందార్, ధీరూభాయ్/ముఖేశ్ అంబానీ, సచిన్ బన్సల్, అజిమ్ ప్రేమ్ జీ, కునాల్ షా, నారాయణ మూర్తి, రతన్ టాటా, ఆనంద్? మహింద్రా, దీపిందర్ గోయల్, లక్ష్మీమిట్టల్ లాంటి ప్రముఖులు చాలా మంది ఉన్నారు.

జాతీయ పారిశ్రామితవేత్తల దినోత్సవం వేదికగా కార్యశాలల నిర్వహణ, వ్యాపారవేత్తలకు మద్దతు, విజయగాథలను చర్చించడం, ఎంటర్‌ప్రూనర్ విద్యను ప్రోత్సహించడం, సోషల్ మీడియాల్లో ప్రచారం రూపంలో పాల్గొనడం, మహిళా పారిశ్రామితవేత్తలకు చేయూత ఇవ్వడం లాంటి పలు కార్యక్రమాలను నిర్వహించవచ్చు. ఇన్ఫోసిస్ అధినేత నారాయణ మూర్తి ప్రారంభంలో వారి సతీమణి ఇచ్చిన పది వేల రూపాయల పెట్టుబడితో ఒక రూపంలో ప్రారంచించిన టెక్ కంపెనీ నేడు 3.23 లక్షల ఉద్యోగులతో 1.63 లక్షల కోట్ల టర్నోవర్‌తో ప్రపంచ స్థాయిలో అగ్రభాగాన నిలవడం చూస్తున్నాం.

# సరిహద్దు సైనికుల సేవలు నిరుపమానం

భారత దేశ ప్రజలు అనుక్షణం ప్రశాంత జీవనం గడుపుతూ సంతోషంగా ఉన్నారంటే కారణం భారత సైనికులు ఇరవై నాలుగు గంటలు సరిహద్దుల్లో దేశానికి కాపలా కాస్తూ ఎడారి ఎండల్ని, మంచుకొండల మంచును, నిరంతరం కురిసే వర్షాలను లెక్క చేయకుండా దేశ రక్షణలో ప్రాణ త్యాగానికైనా సిద్ధపడి ఉండడం వల్ల మాత్రమే. కోట్లాది భారతీ యుల కోసం తమ కుటుంబాలకు దూరంగా మంచు కొండల్లో, ఎముకలు కొరికే చలిలో విధులు నిర్వర్తిస్తూ దేశాన్ని కంటికి రెప్పలా కాపలా కాస్తూ, కేవలం దేశరక్షణకే పరిమితం కాకుండా వరదలు, భూకంపాల వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజల రక్షణలోనూ ముందుంటున్న మన సైనికుల రుణాన్ని ఏ విధంగా తీర్చుకోవడం సాధ్యం.. దేశానికి అన్నం పెట్టేది రైతన్న అయితే, దేశాన్ని కాపాడేది సైనికుడు. అందులోనూ త్యాగానికి ప్రతీక సైనికుడు. అందుకే "జై జవాన్, ఆ తరువాత జై కిసాన్" దని అని దేశ మలి ప్రధాని లాల్ బహదూర్ లాంటి పెద్దలు అన్నారు. దేశసేవ కోసం ఎంతో మంది సైనికులు సరిహద్దులో విధులు నిర్వర్తిస్తున్నారు. సైనికులలో మూడు బృందాలుండేవి. మద్రాస్ శాపర్స్, బెంగాల్ శాపర్స్, బాంబే శాపర్స్ ఉండగా 1932 నవంబర్ 18న వీటిని విలీనం చేశారు. అప్పటి నుంచి వీరి అత్యున్నత సేవలు చరిత్రలో భాగమయ్యాయి. అటు యుద్ధ సమయం లోనూ, ఇటు శాంతి సమయాల లోనూ వీరి సేవలు అసమానంగా సాగుతూ వస్తున్నాయి. భారతీయ సైన్యం చరిత్ర కొన్ని వేల సంవత్సరాలకు పైబడిందే. మహాభారత కాలాల్లో కురుక్షేత్ర సంగ్రామంలో లక్షలాది మంది యుద్ధంలో పాల్గొన్నారు. రథాలు, గుర్రాలు, ఏనుగులపై నుంచి యుద్ధం సాగించడమే కాకుండా నేలపై నుంచి కూడా యుద్ధం చేసారు. అప్పట్లో విశ్వశాంతి, ధర్మ పరిరక్షణల కోసం అనేక యుద్ధాలు జరిగాయి. క్రమక్రమంగా రాజ్య విస్తరణ కాంక్షతో, నాగరికత పెరిగే కొద్దీ వాయవ్య దిశగా హిందూకుష్ పర్వతాల ద్వారా చొరబాట్లు పెరిగాయి. ఎన్నో శతాబ్దాల పాటు అక్కడ పర్యవేక్షణ లేదు. ఆ తరువాత చొరబాట్లకు అనేక మార్గాలు ఏర్పడ్డాయి. వీటిని ఎదుర్కొనేందుకు ఆయా ప్రదేశాల రాజ్యాధినేతలు యుద్ధాలు చేయాల్సి వచ్చేది. స్వదేశీ తెగల్లోని సైన్యం ప్రధాన ఆయుధాలు విల్లు, బాణాలు. ఆనాటి యుద్ధ కారణాలు పరిమితంగా ఉ ండేవి. మనుగడ, చొరబాట్లకు సంబంధించినవే ఎక్కువ. భారతీయ రాజకీయ చరిత్రలో చెపుకోదగ్గ తొలి చొరబాటు క్రీ.పూ.327 లో అలెగ్జాండర్ అధ్వర్యంలో గ్రీకులది. ప్రాచీన భారతీయ సాహిత్యంలో రాజకీయాల్లో యుద్ధాల ప్రస్తావనలు ప్రముఖంగా కనిపిస్తాయి చంద్రగుప్త మౌర్యులు కాలంలోని సైన్యాన్ని ఈ సందర్భముగా ప్రస్తావనార్హం. ఆనాటి సైనిక చరిత్రకు అర్థశాస్త్రం ప్రామాణికం లాంటిది. కళింగ రాజుల కాలంలో యుద్ధభూమిలోకి ఏనుగులు వచ్చాయి. ఇవి 17 వ శతాబ్దిదాకా సాగాయి. మౌర్యుల కాలంలో శాంతి స్థాపన జరిగినది. గుప్తులకాలంలో మన దేశానికి ప్రపంచ గుర్తింపు లభించినది. ఈ విధంగా రాజ్యాల రక్షణ కోసం సైన్యము సైనిక అవసరాలు కలిగాయి. స్వాతంత్ర్యం సాధించుకున్నాక, స్వతంత్ర రాజ్యమైన కాశ్మీర్ మహారాజు ఇటు భారత దేశంలో లేదా అటు పాకిస్తాన్‌లో విలీనానికి అంగీకరించలేదు. ఈ కారణంగా పాకిస్తాన్ కొంతమంది చొరబాటు దారులను కాశ్మీరుకు పంపి ఊళ్ళను ఆక్రమించుకో సాగింది. మరి కొద్దిరోజులను తన సైన్యాన్ని పంపి కాశ్మీరును ఆక్రమించు కోవడానికి ప్రయత్నిస్తున్నపుడు మహారాజు భారత ప్రభుత్వాన్ని శరణు కోరి భారత దేశంలో కాశ్మీర్‌ను విలీనం చేయడానికి అంగీకరించి ఒప్పందం చేసాడు. అప్పుడు భారత ప్రభుత్వం జనరల్ తిమ్మయ్య నేతృత్వంలో సైన్యాన్ని పంపి పాకిస్తాన్ సైన్యాన్ని కాశ్మీర్ నుండి వెళ్ళగొట్టే చర్యలుచేపట్టింది. ఆ సమయంలో ఐక్యరాజ్య సమితి రెండు దేశాల మధ్య శాంతి చర్చలు ప్రారంభించి సరిహద్దు రేఖను నిర్ణయించడంతో వివాదానికి తెరపడింది. తర్వాత.. బ్రిటీష్, ఫ్రెంచ్ సైన్యాలు భారత దేశాన్ని విడిచి వెళ్ళినా, పోర్చుగీసు సైన్యం విడిచి వెళ్ళక గోవా, డామన్ డయ్యులను తన ఆధీనంలో ఉంచుకుంది. పోర్చుగీస్ అధికారులు చర్చలకు అంగీక రించక పోవడంతో భారత ప్రభుత్వం ఆపరేషన్ విజయ్ పేరుతో సైన్యాన్ని పంపింది.

# రోడ్డుపై గుంత.. ఆదమరిస్తే అంతే...



జన్నారం, నవంబర్ 17(వుదయం విలేకరి) రోడ్డుపై ఉన్న పెద్ద గుంతను పూడ్చి రహదారిని బాగు చేయాలని కోరుతూ బిజెపి నాయకులు అధికారులకు ఫిర్యాదు చేశారు. జన్నారం నుండి ధర్మారం వెళ్లే మార్గంలో లింగయ్య పల్లి కూడలి వద్ద రహదారిపై పెద్ద గుంత ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారంటు సోమవారం రోజున స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తహసీల్దార్ రాజ మనోహర్ రెడ్డి కి పందిరి మనీష్ ఫిర్యాదు చేశారు.గుంతకు పక్కనే 13వ నంబర్ కెనాల్ పై నిర్మించిన బ్రిడ్జి ఒకపక్కకు ఒరిగిపోయిందని దీంతో ఆ గుంత రోజు రోజుకి పెద్దగా అవుతుందని నిత్యం వందలాది వాహనాలు ఆ రోడ్డుగుండ ప్రయాణిస్తాయని ప్రాణ నష్టం జరగకముందే గుంతను పూడ్చివేయాలని అధికారులను కోరారు.అక్కడే రహదారి కూడా మలుపుగా ఉండడంతో వాహనదారులు ఆదమరిస్తే అంతే అన్నట్టుగా ఉంది.

# వరి పంటలు కోసే మిషిన్లు (హార్వెస్టర్లు) లేక ఇబ్బందులు పడుతున్నా రైతులు



బెల్లంపల్లి, నవంబర్17 (వుదయం ప్రతినిధి) తాండూరు మండల వ్యాప్తంగా 3750 ఎలకరాల్లో వరి పంట సాగుచేశారు. వరి పంట పొలాలు కోతకు వచ్చి తరిపోతున్నాయి, వరి పంట పొలాలు కోసే మిషన్లు ఆర్వెస్టర్లు లేక దొరకక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. పంట పొలాలు వేసినప్పుడు యూరియా దొరక్క ఇబ్బందులు పడ్డామని పంటలు కోసే సమయానకంటే ముందే ప్రకృతి వైపరీత్యం మొంత తుపాన్ ప్రభావంతో పంటలు నేలకొరిగాయని ఆవేదన చెందుతున్నారు. ఇప్పుడు పంటపొలాలు కొద్దామంటే వరి కోసే మిషన్లు దొరకక పంటపొలాలు తరిపోతున్నాయని ఆందోళన చెందుతున్నారు. పంట పెట్టుబడిలో సగం పెట్టుబడి వచ్చేల లేదని ఎకరానికి 20 నుంచి 30 బస్తాల దిగుబడి వచ్చే పరిస్థితి ఉందని రైతులు దిగులు చెందుతున్నారు. గత యసంగిలో క్వింటాలుకు రూ. 500 బోనస్ ను తక్షణమే రైతుల ఖాతాలో జమచేసి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

# షాదీఖాన నిర్మాణం కోసం ఎమ్మెల్యే దొంతిని కలిసిన ముస్లిం మైనార్టీ నాయకులు



ఖానాపురం, నవంబర్ 17 (వుదయం ప్రతినిధి): మండలంలోని బుదరావుపేట గ్రామంలోని షాదీ ఖానా నిర్మాణం పూర్తి చేసే విధంగా నియోజక వర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక చొరవ చూపి సహాయ సహకారాలు అందించి షాదీఖానా నిర్మాణం పూర్తి అయ్యే విధంగా చూడాలని గ్రామ ముస్లిం మైనార్టీ సోదరులు ఎమ్మెల్యేను కలిసి విన్నవించుకుకోగ ఎమ్మెల్యే దొంతి సానుకూలంగా స్పందించినట్లు ముస్లిం మైనార్టీ నాయకుడు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్కే లాల్ సాహెబ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీద్ సదర్ ఖమ్మం జానీ, ఉపసధర్ ఎస్ కే చాంద్ పాషా, టైలర్ జానీ, ఎస్ కే కాసిం తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు

## దేశ సమగ్రత మరియు ఐక్యత కోసం అహర్నిశలు కృషి చేసిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్



సిద్దిపేట, 17 నవంబర్ (వుదయం ప్రతినిధి) సర్దార్ వల్ల భాయ్ పటేల్ 150వ జయంతి పురస్కరించు కొని సిద్దిపేటలో సోమ వారం ఎక్తా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ బాలుర జూని యర్ కళాశాల నుండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు సాగిన ర్యాలీని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, జిల్లా అధికారులు మరియు ప్రభుత్వ-ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ, భారతదేశ తొలి ఉప ప్రధాని మరియు హెూం మంత్రి అయిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమగ్రత మరియు ఐక్యత కోసం అహర్నిశలు పనిచేశారని అన్నారు. స్వాతంత్ర్యం సమయానికి భారత్‌లో 565 కు పైగా సంస్థానాలు ఉన్నప్పటికీ, అవన్నీ ఒకే దేశంగా నిలవాలని సర్దార్ పటేల్ పిలుపునిచ్చారని తెలిపారు. హైదరాబాద్, జమ్ము%-%కాశ్మీర్ వంటి కొన్ని రాజ్యాలు స్వతంత్ర్య దేశాలుగా కొనసాగాలని ప్రయత్నించినప్పటికీ, నిజాం నవాబు పై ఆపరేషన్ పోలో పేరుతో హైదరాబాద్ పై భారత్ చేపట్టిన యుద్ధం అనంతరం దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 13 నెలల తరువాత హైదరాబాద్ 1948 సెప్టెంబర్ 15న అధికారికంగా భారతదేశంలో విలీనమైందని గుర్తుచేశారు. ఈసందర్భంగా భారత ప్రభుత్వం సర్దార్ పటేల్ జన్మదినాన్ని జాతీయ ఐక్యత దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. దేశాన్ని విచ్ఛిన్నం చేయాలనే కుట్రలు దేశ సమగ్రతకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయని పేర్కొంటూ, దేశం ఏక్ భారత్, శ్రేష్ఠ్ భారత్ గా ప్రపంచంలోనే నెంబర్ వన్ గా నిలవాలని, భారతదేశాన్ని 2047 నాటికి వికసిత దేశంగా తీర్చిదిద్దేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ, విద్యార్థులకు జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. తరువాత ప్రభుత్వం డిగ్రీ కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం, ఐక్యత కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చే పనిని ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. దేశ సమైక్యతను భంగం చేసే ఎవరికైనా భవిష్యత్తులో తగిన శిక్ష తప్పదని స్పష్టం చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు, దేశ ప్రజలు సంఘటితంగా ముందుకు సాగి 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశాల సరసన మార్గనిర్దేశకంగా నిలబెట్టాలని ఎంపి పిలుపునిచ్చారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి, ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులు మరియు పాఠశాల యాజమాన్యాలను సత్కరించారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ, సర్దార్ పటేల్ దేశాన్ని బలమైన సమైక్య భారతంగా తీర్చిదిద్దిన మహనీయుడు అని, యువత ఆయన బాటలో నడవాలని సూచించారు.అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ, 565 సంస్థానాలను ఏకం చేసి అఖండ భారతదేశాన్ని నిర్మించిన సర్దార్ పటేల్ దృఢ సంకల్పానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, క్రీడల అధికారి వెంకటనర్సయ్య, యువజన అధికారి రంజిత్ రెడ్డి, అర్బన్ తహసీల్దార్, ఎంఇఓలు, ట్రెస్మా టౌన్ అధ్యక్షులు, మై భారత్ కన్వీనర్లు, ప్రభుత్వ-ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కబ్జా చేశారంటూ ఫిర్యాదు



జన్నారం, నవంబర్ 17(వుదయం విలేకరి) ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ జన్నారం ఎంపీడీవో ఉమర్ షరీఫ్ కు ఫిర్యాదు చేశారు.సోమవారం రోజున నిర్వహించిన ప్రజావాణిలో జన్నారం మండల కేంద్రంలో గల 370 సర్వే నెంబర్ లో ఉన్న ప్రభుత్వ భూమిలో అక్రమ కబ్జాలు చేసి వాటిలో భవనాలు కట్టి అద్దెకి కూడా ఇస్తున్నారంటు నల్లపు కృష్ణ ఫిర్యాదు చేసి అట్టి వారిపై వెంటనే చర్యలు తీసుకొని అక్రమ కట్టడాలను తొలగించాలని అలాగే ప్రభుత్వ ఆస్తుల ను కాపాడాలంటూ అధికారులను కోరారు.

# గచ్చుబావి శివాలయానికి పూర్వ వైభవం తెస్తాం

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



కల్వకుర్తి నవంబర్ 17 (వుదయం ప్రతినిధి) కల్వకుర్తి పట్టణంలోని పురాతన గచ్చుబావి శివాలయానికి పూర్వ వైభవం తీసుకొస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు సోమవారం శివాలయం దేవాలయ పరిసరాలను పరిశీలించారు సుమారు 400 ఏండ్ల చరిత్ర కలిగిన శివాలయం చరిత్ర మీడియాలో రావడం పట్ల స్పందించిన ఎమ్మెల్యే సోమవారం వెళ్లి కాంగ్రెస్ నాయకులతో కలిసి మాట్లాడారు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పునర్నిర్మాణానికి తోడ్పాటు అందిస్తామని పేర్కొన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, భూపతి రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, సంజీవ యాదవ్, ఇజాజ్, రమాకాంత్, అలీ, నారాయణ, తదితరులు ఉన్నారు అనంతరం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో కల్వకుర్తి డిపో చెందిన నూతనంగా మహబూబ్నగర్ . శ్రీశైలం, కల్వకుర్తి నుండి గచ్చిబౌలి నూతన బస్సులను జెండా ఊపి బస్సు డ్రైవింగ్ చేసి ప్రారంభించారు.

# నియోనాటల్,108 అంబులెన్సు లను ఆకస్మిక తనిఖీ చేసిన -జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కృష్ణమూర్తి



జగిత్యాల నవంబర్17(వుదయం విలేఖరి): జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రిలో ఉన్న నియోనాటల్, 108అంబులెన్స్ లను సోమవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కృష్ణమూర్తి,108 జిల్లా మేనేజర్ ఆశోద ఐలయ్య తో కలిసి ఆకస్మిక తనిఖీ చేసి అంబులెన్స్ లో ఉన్న ఇన్క్యుబేటర్,వెంటిలేటర్, మల్టీఛానల్ మానిటర్ తో పాటు ఇతర వైద్య పరికరాల పనితీరు, ఆక్సిజన్,అత్యవసర పరిస్థితుల్లో అవసరమయ్యే మందులను,పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు.అత్యవసర పరిస్థితుల్లో అన్ని వేళల అందుబాటులో ఉండి మరింత మెరుగైన సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు.వారి వెంట డా.సునీల్,జిల్లా 108సిబ్బంది చంద్రశేఖర్, కుమార స్వామి, సాగర్,మమత తదితరులు ఉన్నారు.

# ప్రజావాణితోనే పలు సమస్యలు పరిష్కారం



సిద్దిపేట, 17 నవంబర్ (వుదయం ప్రతినిధి) ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి జిల్లాఅదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి పలువురు అర్జిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణిలో భూ సంబంధిత, హౌసింగ్, ఆసరా పింఛన్ల మరియు ఇతర అర్జిలు మొత్తం 160 వచ్చాయి. అర్జిదారులకు న్యాయం చేసి తిరిగి అర్జి పెట్టుకోకుండా పని చెయ్యాలని అధికారులను ఆదేశించారు.

# ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యం ఎస్పీ డి జానకి



మహబూబ్ నగర్ నవంబర్ 17(వుదయం ప్రతినిధి) ప్రజల వద్ద నుండి స్వీకరించిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం అని జిల్లా ఎస్పీ డి. జానకి అన్నారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఎస్పీ మొత్తం 21 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ప్రతి ఫిర్యాదును చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా విచారించి త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ కావడం, వారి సమస్యలు సమర్థవంతంగా పరిష్కారం చేయడం పోలీసు శాఖ ముఖ్య బాధ్యత అని తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది దగ్గరకు వచ్చే ఫిర్యాదుదారులను మర్యాదపూర్వకంగా స్వాగతించి, వారి వినతులను పూర్తిగా విని, అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి చట్టప్రకారం న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు.గ్రీవెన్స్ డే కు వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్ లో నమోదు చేసి, పరిష్కారం అయ్యే వరకు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. గ్రీవెన్స్ డే వేదికగా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం వల్ల వాటి పరిష్కారం వేగవంతమవుతుందని ఎస్పీ జానకి జిల్లా ప్రజలకు వెల్లడించారు.

# రైతు సంక్షేమమే ప్రజాప్రభుత్వ లక్ష్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎఎంసి చైర్మన్ లావణ్య



ధర్మపురి నవంబర్ 17(వుదయం విలేకరి): మండలంలోని దోనూర్, తీగల ధర్మారం గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల.లావణ్య,వైస్ ఛైర్మన్ సంగ.నరసింహులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రైతులు ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర ను పొందాలని, ధాన్యంను దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. కొనుగోలు కేంద్రాలలో హమాలీల కొరత లేకుండా చూసి తేమ17 శాతం ఉన్న వడ్లను ఏ గ్రేడ్ 2320 ,బి గ్రేడ్ 2300 కొనుగోలు మద్దత్తు ధర ఇవ్వాలని నిర్వాహకులకు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన వసతులు మంచి నీరు, టర్పాలిన్ కవర్స్, విద్యుత్ లైట్స్ అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో చిలుముల లక్ష్మణ్, కొండపల్లి ప్రకాష్ రావ్ ముత్యం గంగారాం, మాజీ సర్పంచ్ జంగిలి ప్రభాకర్, దాసరి పురుషోత్తం, వేముల రఘుపతి రెడ్డి,చిరుత శ్యాంసుం దర్,పందిరి అశోక్,వంగపల్లి సుధాకర్ రావు, పొడేటి తిరుపతి, మేతరి గంగాధర్, వేముల కర్ణాకర్ రెడ్డి, చంద్ పాష,పొడేటి ఉపేందర్, పల్లి లక్ష్మణ్,తోట రామన్న,అయి ల్నేని కమలాకర్ రావు,గంధం సత్తన్న,ముత్యం లచ్చన్న, గొట్టం పోచయ్య,మారంపల్లి లక్ష్మణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాతరంటే సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఉండాలి



సిద్దిపేట, 17 నవంబర్ (వుదయం ప్రతినిధి) సిద్దిపేట జిల్లా కొమరవెల్లి మండల కేంద్రంలోని కొమురవెల్లి మల్లన్న కల్యాణం, జాతరలను తెలంగాణ ఆధ్యాత్మిక సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా వైభవోపేతంగా నిర్వహించాలని దేవాదాయ ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. వేలాదిగా జాతరకు తరలివచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకుని ఏ చిన్న పొరపాటు తలెత్తకుండా పటిష్టమైన కార్యాచరణతో ఏర్పాట్లు చేయాలని మంత్రి సురేఖ అధికారులకు సూచించారు. సోమవారం డా.బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ లోని దేవాదాయ ధర్మాదాయ మంత్రిత్వశాఖ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో మంత్రి సురేఖ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశం కంటే ముందు మల్లన్న జాతర, కళ్యాణం పోస్టరును మంత్రి సురేఖ రిలీజ్ చేశారు.రివ్యూ సమావేశంలో దేవాదాయ శాఖ మంత్రి సురేఖ మాట్లాడుతూ.., గత సంవత్సరం కంటే మరింత వైభవోపేతంగా మల్లికార్జున స్వామివారి కల్యాణం, జాతరను నిర్వహించనున్నట్లు తెలిపారు. గత సంవత్సరం జాతర, కల్యాణం నిర్వహించిన సమయంలో తలెత్తిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ సారి అవి రాకుండా చూడాలని సూచించారు. డిసెంబర్ 14 ఉదయం 10.45 గంటలకు శ్రీ మల్లికార్జున స్వామి వారి కల్యాణాన్ని, జనవరి 18 నుండి 10 వారాలపాటు మార్చి 16 వరకు జాతరను నిర్వహించేందుకు నిర్ణయించినట్లు మంత్రి సురేఖ ప్రకటించారు. ఈ దిశగా భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేయాలని పోలీస్, విద్యుత్, వైద్యారోగ్యం, ఆర్టీసి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులను మంత్రి సురేఖ ఆదేశించారు. భక్తులు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కల్యాణాన్ని వీక్షించి, స్వామి అమ్మవార్లను దర్శించుకుని తిరుగు ప్రయాణమయ్యేందుకు వీలుగా అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరించేలా చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ కలెక్టర్ ను నిర్దేశించారు. అనంతరం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ మల్లన్నస్వామి భక్తురాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ రివ్యూ మీటింగులో పాల్గొన్న ఆయన... ఈ సందర్భంగా మాట్లాడుతూ... మంత్రి సురేఖ చాలా భక్తి కల్గిన మంత్రి అని ఉద్ఘాటించారు. ఆమె జాతర సమయంలోమల్లన్న పట్నాలు వేసుకుంటూ తన భక్తిని స్వామివారి పట్ల ప్రదర్శిస్తారని చెప్పారు. దాంతోపాటు, వైద్య సిబ్బందిని చేర్యాలతోపాటు దగ్గరలో ఉన్న ఆసుపత్రుల నుంచి తీసుకొచ్చి జాతర జరుగుతున్న రోజులు భక్తులకు వైద్య సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ జాతర ఏర్పాట్లపై ఈనెల 15వ తేదీన శనివారం కలెక్టరేట్లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి స్వామి వారి కళ్యాణం మరియు బ్రహ్మోత్సవాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లపై ఆయా శాఖల ద్వారా నిర్వహించాల్సిన విధులపై ప్రాథమికంగా సమీక్ష నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి(జనగామ), ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, సిద్దిపేట కలెక్టర్ హైమావతి, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ ఉన్నతాధికారులు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ), ఆర్డివో, కొమురవెల్లి ఆలయ ఈవో టంకశాల వెంకటేశ్, ఆర్టిసి డిపో మేనేజర్, డిఎంహెచ్ఓ, డిపిఓ, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, ఫైర్, ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ తదితర శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

**జాతర వారములు:**

**18-01-2026** మొదటి ఆదివారం
**25-01-2026** రెండో ఆదివారం
**01-02-2026** మూడో ఆదివారం
**08-02-2026** నాలుగో ఆదివారం
**15-02-2026** ఐదో ఆదివారం
**15-02-2026** మహాశివరాత్రి
**22-02-2026** ఆరొవ ఆదివారం
**01-03-2026** ఏడో ఆదివారం
**08-03-2026** ఎనిమిద ఆదివారం
**15-03-2026** తొమ్మిది ఆదివారం.

# విద్యార్థులు సమాజంపై అవగాహన కలిగి ఉండాలి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వై శ్యాంసుందర్



నాగర్ కర్నూల్ నవంబర్ 17(వుదయం ప్రతినిధి) గ్రంథాలయాలు విజ్ఞాన బండా గారాలని వాటిని సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థులు సమాజంపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వై శ్యాంసుందర్ తెలిపారు. సోమవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు విద్యార్థిని విద్యార్థులకు గ్రంథాలయాలు వాటి ప్రాముఖ్యతపై వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సందర్శించి విజ్ఞానాన్ని పొందాలని సూచించారు. విద్యార్థులు యువత నిరుద్యోగులు గ్రంథాలయ వారోత్సవాలలో భాగస్వామ్యం కావాలని గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యాలయ ఇంచార్జి ఆర్ పరమేశ్వరి, లైబ్రేరియన్ జిలానీబేగం, జిల్లా గ్రంథాలయ ఉద్యోగులు అరుంధతి, కర్నె.వెంకటేష్, తాజో ద్దీన్, వివిధ పాఠశాలల, ఉపాధ్యాయులు,, గ్రంథాలయ పాఠకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ జక్క కొమురయ్య అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీ జడ్పీ ప్లో లీడర్ పెద్ది స్వప్న



చెన్నరావుపేట నవంబర్. 17 (వుదయం ప్రతినిధి)చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో మాజీ ఎంపీపీ బీఆర్ఎస్ మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ తండ్రి మాజీ సర్పంచ్ జక్క కొమురయ్య అనారోగ్యంతో ఆదివారం నాడు మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పి ఫ్లో లీడర్ పెద్ది స్వప్న తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కొమురయ్య నివాసానికి చేరుకొని జక్క కొమురయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కొమురయ్య చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో: మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ . మాజీ జెడ్పిటిసి బానోత్ పత్తి నాయక్. జున్నుతుల రాంరెడ్డి. నెక్కొండ మండల నాయకులు కొమ్ము రమేష్ యాదవ్.దుగ్గండి మాజీ ఎంపీపీ భద్రయ్య. మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు అమ్మ రాజేష్, కొండవీటి ప్రదీప్ కుమార్. మండల ప్రధాన కార్యదర్శి భూక్య రవీందర్, మండల కార్యదర్శి సాదు నర్సింగరావు, మాజీ సర్పంచ్ కుండే మల్లయ్య. మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్. గ్రామ పార్టీ అధ్యక్షులు బుర్ర సుదర్శన్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ కందికొండ విజయ్. టిఆర్ఎస్వి సదిరం వినయ్ కుమార్, మాజీ ప్రజా ప్రతినిధులు. మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు. మండల నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు. క్లస్టర్ బాధ్యులు. కార్యకర్తలు.బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ,తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మదశి కురువల అందరికీ కుల పత్రాలు జారీ చేయాలి

## జీవో నెంబర్ 19 అమలు చేయాలి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విజయకుమార్



నాగర్ కర్నూల్ నవంబర్ 17 (వుదయం ప్రతినిధి) జిల్లాలోని మదాసి కురువల అందరికీ కుల పత్రాలను జారీ చేయాలని, జీవో నెంబర్ 19 అమలు చేయాలని మాదాసి, మాదారి కుల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విజయకుమార్ డిమాండ్ చేశారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మాదాసి మాదారి కుల సభ్యులతో తమ హక్కులు తమకు కావాలంటూ పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా కురువ కులానికి అన్యాయం జరుగుతుందని, ప్రభుత్వాలు కురువ కులస్తుల ఓట్లు కావాలే తప్ప వారి అభివృద్ధి గురించి ఆలోచించడం లేదని కురువకులస్తుల్లో చాలామంది బడుగు బలహీన వర్గాల వారు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 10 సంవత్సరాల నుంచి పోరాటాలు చేస్తున్నామని దానికి అనుగుణంగా జాతీయ ఎస్సీ కమిషన్ కురువలకు కుల పత్రాలు అందజేయాలని చెప్పినప్పటికీ ఇప్పటివరకు అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు కావస్తున్న కుల పత్రాలు అందజేయకపోవడం చాలా బాధాకరమైన విషయం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎస్సీ కమిషన్ ఆదేశాల మేరకు జీవో నెంబర్ 1268 రాష్ట్ర చీఫ్ సెక్రటరీ విడుదల చేయడం జరిగిందని అన్నారు. గతంలో ఎవరికైతే కురువ కుల పేరుమీద తప్పుడు బీసీ సర్టిఫికెట్లు ఇచ్చారో వారందరికీ మాదాసి కుల సర్టిఫికెట్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదాసి కురువ సోదరులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ధ్రువపత్రాలను అందజేస్తామని మాట ఇచ్చారని,ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తమ కులానికి అన్యాయం చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో తమ సత్తా ఏమిటో చాటుతామని హెచ్చరించారు. అనంతరం వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కురువ మల్లయ్య, ప్రధాన కార్యదర్శి కతే శంకర్, గౌరవ అధ్యక్షులు బీరయ్య, తాలూకా అధ్యక్షులు రాములు, కురువ సంఘ నాయకులు కతే ఆంజనేయులు, శివరాములు, శ్రీశైలం, అన్ని మండలాల కుల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులను పూర్తి చేయాలి.. జిల్లా కలెక్టర్



నాగర్ కర్నూల్ నవంబర్ 17(వుదయం ప్రతినిధి) డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించిన పెండింగ్ పనులన్నింటిని త్వరితగతిన పూర్తి చేసి, డిసెంబర్ లోగా ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని ఆర్టీసీ డిపోకు సమీపంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనుల పెండింగ్ వివరాల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న డిసెంబర్ లోగా గృహాల ప్రారంభోత్సవం చేపట్టనున్నందున, మిగిలి ఉన్న పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన నిజమైన లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అందేలా అధికారులు జాబితాను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్టీసీ డిపో వద్ద నిర్మితమైన 195 ఇళ్లలో విద్యుత్ సౌకర్యాలు, ప్లంబింగ్, ఫ్లోరింగ్, పెయింటింగ్ పనులు మిగిలి ఉన్నందున, వాటిని ఆలస్యం చేయకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారి నుంచి ఇళ్ల వరకు చేరుకునేలా రహదారి పనులు చేపట్టి పూర్తి చేసి, ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా వాతావరణం కల్పించాలని పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. ఇళ్ల పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టి, పచ్చదనాన్ని పెంపొందించే చర్యలు చేపట్టి, అక్కడ నివసించే ప్రజలకు ఆరోగ్యకరమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని మున్సిపల్ శాఖకి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ దేవ సహాయం, గృహనిర్మాణ శాఖాధికారి సంగప్ప, ఈఈ పంచాయతీ రాజ్ విజయ్ కుమార్, మున్సిపల్ ఇతర శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# విత్తనోత్పత్తితో అన్నదాతలకు అధిక లాభాలు




నాగర్ కర్నూల్ నవంబర్ 17(వుదయం ప్రతినిధి) రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లోనే నాణ్యమైన విత్తనోత్పత్తి చేపడితే అధిక లాభాలు ఆర్జించవచ్చని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం, రాజేంద్రనగర్ డైరెక్టర్ సీడ్స్ డాక్టర్ ఎంవీ. నగేష్ కుమార్ అన్నారు. నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని బిజినాపల్లి మండలంలోని మహదేవునిపేట గ్రామానికి చెందిన మహిళా రైతు విజయ పోలంలో తాము పంపిణీ చేసిన కేఎన్ఎం-1638 అనే వరి రకం పంటను పరిశీలించి రైతులకు విత్తనోత్పత్తి ద్వారా కలిగే లాభాలను వివరించారు. నాగర్కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 1044 మంది ఉత్తమ రైతులను గుర్తించి వారందరికీ ఉచితంగా కేఎన్ఎం-1638 వరి విత్తనం అందజేసి విత్తనోత్పత్తిని ప్రోత్సహించినట్లు తెలిపారు. విత్తనోత్పత్తి చేపట్టే విత్తన రకం, పంట కాలం, నీటి వినియోగం, తెగుళ్ళను తట్టుకునే రకాలను ఎంపిక చేసుకొని విత్తుకోవాలని సూచించారు. విత్తనోత్పత్తి సాగులో తీసుకోవల్సిన జాగ్రత్తలను. యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించి ప్రోత్సహించారు. విత్తనోత్పత్తి చేపట్టడం ద్వారా రైతులకు విత్తన ఖర్చులు తగ్గడంతో పాటు కల్తీ లేని నాణ్యమైన విత్తనం సాగు చేసుకోవడం ద్వారా అధిక దిగుబడులు పొంది ఆదాయం పొందవచ్చని తెలిపారు. పాలెంలోని ఆర్ ఏ ఆర్ ఎస్ ఏడీఆర్ డాక్టర్ ఎల్ కృష్ణ మాట్లాడుతూ యాసంగిలో సాగు చేసే వివిధ పంటల్లో తీసుకోవల్సిన జాగ్రత్తలను, తెగుళ్ల నివారణకు చేపటాల్సిన సస్యరక్షణ చర్యలను వివరించారు. అలాగే రైతులకు వివిధ పంటల సాగులో ఎలాంటి సందేహాలు: ఉన్నా వ్యవసాయ శాస్త్రవేత్తలను కలిసి నివృత్తి చేసుకొని లాభదాయకమైన సాగు చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో కేవీకే కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి, గారు మాట్లాడుతూ రైతు సోదరులు సాగు లొ సమయాను సరంగా వాతావరణ మార్పులకు అనుగుణంగా సరైన యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలొ కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ బి.రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

# సత్తుపల్లి సింగరేణిలో ప్రాచీన యోగా దినచర్య కార్యక్రమం



సత్తుపల్లి నవంబర్ 17 (వుదయం ప్రతినిధి) సత్తుపల్లి సింగరేణి ఏరియాలో సింగ రేణి సిఎండి బలరాం, సత్తు పల్లి ఏరియా జిఎం చింతల శ్రీనివాస్ ఆదేశాల మేరకు ప్రాచీనయోగా దినచర్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి జిఎం చింతల శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమమును ఉద్దేశించి మాట్లాడుతూ ఉద్యోగులందరూ ఆరోగ్యంగా ఉంటేనే సంస్థలో రక్షణ,ఉత్పత్తిఉత్పాదకత బాగుంటుందని, దీనిలో భాగంగా ప్రాచీన దినచర్య యోగాను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ప్రాచీన యోగ ట్రైనర్ షణ్ముఖ శివ చంద్ర ఆరోగ్యం మరియు పురాతన యోగా జీవనశైలి పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాసరావు కిష్టారం ఓసి ప్రాజెక్ట్ అధికారి ఏ ఎల్ ఎస్ వి సునీల్ వర్మ జె.వి.ఆర్ ఓసి ప్రాజెక్ట్ అధికారి వీఆర్ ప్రహ్లాద సింగరేణి అధికారులు సోమశేఖర్ డి శ్రీనివాసరావు జి వెంకటేశ్వరరావు షణ్ముఖ శివచంద్ర బి రాజేశ్వరరావు జి కళ్యాణ్ రామ్ బి రామకృష్ణ వెల్ఫేర్ ఆఫీసర్లు దారా కావ్య కే శ్రీనివాస్, ఐఎన్టియు సి నాయకులు నాగప్రకాష్ ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సుధాకర్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కోదాడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పద్మావతి పర్యటన



కోదాడ నవంబర్ 17 (వుదయం) కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి నేడు నియోజకవర్గ పరిధిలోని మునగాల, నడిగూడెం, అనంతగిరి, కోదాడ మండలాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారు.

# చెన్నారావుపేట గ్రామ అభివృద్ధిని అడ్డుకుంటే ఊరుకునేది లేదు.. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కంది నారాయణ రెడ్డి



చెన్నరావుపేట నవంబర్ 17 (వుదయం ప్రతినిధి) చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్దేశ్వర ఆలయం కమిటీ హాల్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే సహకారంతో ప్రొసీడింగ్ కాపీ రావడం జరిగింది. గుడి ప్రాంగణం స్థలంలోనే కమిటీ హాల్ నిర్మాణము చేయడం జరుగుతుందని గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కంది నారాయణ రెడ్డి గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్క విజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు... కొంతమంది నాయకులకు అవగాహన లేక వృద్ధులకి భవనం నిర్మిస్తున్నట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని తప్పుడు సంకేతాలు ఇస్తూ ప్రజలను తప్పుతోవ పట్టిస్తున్నారు. ఈ విషయాన్ని ప్రజలందరు గమనించవలసిందిగా విజ్ఞప్తి చేసారు. గ్రామంలో జరిగేఅభివృద్ధిని అడ్డుకుంటే ఊరుకునేదిలేదని వారు అన్నారు.

# ఈ నెల 23వ తేదీన ఎన్. ఎం. ఎం.ఎస్. ప్రవేశ పరీక్ష

జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 17(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నేషనల్ మెయిన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ ఎం ఎం ఎస్) ప్రవేశ పరీక్షను రెవెన్యూ డివిజన్ కేంద్రము కాటారంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కాటారం మరియు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, భూపాలపల్లి నందు ఈనెల 23వ తేదీన ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటల వరకు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి సామల రమేష్ సోమవారం ఒక పేర్కొన్నారు ప్రవేశ పరీక్షలకు విద్యార్థులు ఒక గంట ముందు హాజరుకావాలని ఎటువంటి క్యాలిక్యులేటర్లు సెల్ఫోను తీసుకురాకూడదని విద్యార్థులకు సూచనలు జారీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత చీఫ్ సూపరింటెండెంట్లను ఆదేశించారు. ప్రవేశ పరీక్షలో ఎంపిక కాబడిన విద్యార్థులకు 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు నాలుగు సంవత్సరాలు ప్రతినెల రు.12,000/- చొప్పున ఉపకార వేతనం లభించనున్నట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించుటకు ఫ్లైయింగ్ స్క్వాడ్, స్క్వాడ్, రూట్ ఆఫీసర్లను, ఇన్విజిలేటర్లను నియమించినట్లు తెలియజేశారు. అన్ని పరీక్ష కేంద్రాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని వెల్లడించారు.

# అయ్యప్ప మాల ధారణ చేపట్టిన కాకర్ల



నారాయణపేట టౌన్ నవంబర్ 17(వుదయం ప్రతినిధి) కార్తీక మాసంలో శ్రీ అయ్యప్ప స్వామి మాల ధారణ చేపట్టడం ఎంతో పుణ్య సార్ధకమని అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాకర్ల భీమయ్య అన్నారు.సోమవారం మోత్కపల్లి బాల భీమా సేన స్వామి ఆలయంలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి కాకర్ల భీమయ్య 29వ పాదం పూజారి భీమాచార్య శ్రీనివాసాచారి చేతుల మీదుగా అయ్యప్ప దీక్షను చేపట్టారు. అంతకుముందు దేవాలయంలో స్వామివారికి అభిషేకము అలంకరణ చేపట్టి మంగళహారతి నిర్వహించారు. అనంతరం పూజారి శ్రీనివాసాచారి కాకర్ల భీమయ్యకు అయ్యప్ప మాల ధారణ చేశారు.ఈ సందర్భంగా 29వ పాదం కాకర్ల భీమయ్య మాట్లాడుతూ కార్తీక మాసంలో అయ్యప్ప మాల దీక్ష చేపట్టడం ఎంతో పుణ్యసార్ధకమని ఆయన అన్నారు. ఈ మాసంలో మాల ధరించడం మనసుకు ఎంతో సంతోషకరంగా ఉంటుందని ఆయన అన్నారు. అంతేకాకుండా అయ్యప్ప మాల వేసుకున్న ప్రతి స్వామి నియమ నిష్టలతో అయ్యప్పను పూజిస్తే ఎన్నో జన్మల పుణ్య సర్ధకమని ఆయన అన్నారు. అయ్యప్ప మాల వేసుకున్న స్వాములు ప్రతినిత్యం అయ్యప్పను స్మరిస్తూ పూజలు చేయడం తో అయ్యప్ప అనుగ్రహం వారిపై ఉంటుందని ఆయన అన్నారు. అయ్యప్ప మాల వేసుకోవాలంటే ఎన్నో పూర్వజన్మల అనుగ్రహం ఉండాలని ఆయన అన్నారు.మకర సంక్రాంతి రోజున అయ్యప్పను దర్శించుకుని నెయ్యి అభిషేకం చేయడం ఎంతో పుణ్యా సార్ధకమని ఆయన అన్నారు. అయ్యప్ప మాల దీక్షలు ప్రతినిత్యం అయ్యప్పను స్మరించుకుంటూ పూజలు చేయడం ఎంతో పుణ్యం లభిస్తుందని ఆయన అన్నారు.

# 11వ వార్షికోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించిన ముదిరాజ్ సంఘం నాయకులు



నారాయణపేట నవంబర్ 17 (వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా కేంద్రంలోని సిటిజన్ క్లబ్ ఆవరణలో సోమవారం 11 వార్షికోత్సవ పోస్టర్లు ముదిరాజ్ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా పల్లె పల్లెకు ముదిరాజ్ జెండా- ముదిరాజ్ ఆత్మగౌరవ ఎజెండా మొట్టమొదటి సారి ముదిరాజులే మత్స్యకారులు అనే నినాదంతో ప్రపంచమత్స్యకారుల దినోత్సవం నవంబర్ 21, 2014 సంవత్సరంలో ఆవిర్భవించింది అని ఆ సంఘం నాయకులు గుర్తు చేశారు. ప్రతి గ్రామంలో ఉదయం 9:00 గంటలకు ముదిరాజ్ జెండా ఎగురవేసి, నారాయణపేట జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న జిల్లా మత్స్య సహకార సంఘం కార్యాలయం వద్ద కు ఉదయం 11:00 చేరుకొని ముదిరాజ్ జెండా ఎగరవేసి సంబరాలు జరుపుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజ్, పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బి.వెంకటయ్య , వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొనంగేరి హన్మంతు, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఎం.కాంత్ కుమార్, జిల్లా ఆర్.టి.ఎ.మెంబర్ పోషల్ రాజేష్, ముదిరాజ్ సంఘం యువత అధ్యక్షులు ఎం.రాము, పి.ఎ.సి.యస్. డైరెక్టర్ సంకలపూరం మల్లేష్ , డాక్టర్ కాకర్ల భీమయ్య,పళ్ళ వెంకట్రాములు, బపన్ పల్లి పరమాత్మ, సంజీవ్ రిపోటర్, గొడుగు లక్ష్మణ్, సిరి, పాండు, ఓబణ్ణ, గబ్బర్ రాజు, నక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జివిఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 26న నిరసన దీక్ష




మహబూబ్ నగర్ నవంబర్ 17 (వుదయం ప్రతినిధి) లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని కొంతమంది కుట్రపూరిత ప్రచారాలకు తెర లేపుతున్నారని, లంబాడాలపై జరుగుతున్న కుట్ర లకు నిరసనగా ఈ నెల 26న చలో మహబూబ్ నగర్ పేరుతో జిల్లా కేంద్రంలో నిరసన దీక్ష చేపడుతున్నట్లు గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం మహబూబ్ నగర్ ప్రెస్ క్లబ్‌లో లంబాడీల నిరసన దీక్ష గోడపత్రికలను ఆవిష్కరించారు.అనంతరం రవీందర్ నాయక్ మాట్లాడుతూ వేల సంవత్సరాల నుండి లంబాడాలు భారతజాతి రక్షకులుగా పనిచేశారని, భారత స్వతంత్ర సంగ్రామంలో కూడా లంబాడీలు కీలక భూమిక వహించారన్నారు. 1976లో ఆర్టికల్ 342 ద్వారా నాటి ప్రధాని ఇందిరాగాంధీ చొరవతో ఎస్టీ జాబితాలో లంబాడాలను చేర్చినట్లు పేర్కొన్నారు. భారతదేశమంతటా ఒకే భాష ఒకే ఆహార్యాంతో లంబాడీలు విస్తరించి ఉన్నట్టు తెలిపారు. తెలంగాణలో అధికారిక లెక్కల ప్రకారం 40 లక్షల మంది లంబాడాలు ఉన్నట్లు చెప్పారు.కొంతమంది ఆదివాసి నాయకులు ఉద్దేశపూర్వకంగా ఆదివాసీలు, లంబాడాల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతూ పబ్బం గడుపుకుంటున్నట్లు విమర్శించారు. ఈ కార్యక్రమంలో జీవీఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్, నాయకులు రమేష్ నాయక్, నరేష్ నాయక్, భాస్కర్ నాయక్, పూర్య నాయక్, రాజు నాయక్, తరుణ్ నాయక్, గోపాల్ నాయక్, మహేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం



రాయపర్తి నవంబర్ 17 (వుదయం ప్రతినిధి) కాట్రపల్లి 2 మొరిపిరాల 2 నేను నా సమాజంతో వృద్ధులు వందనం వారి శ్రేయస్సుసమాజంలో వారి సమానత్వానికి కట్టుబడి ఉంటానని వృద్ధులకు గణనీయమైన సహకారాన్ని అందించి వారిని గౌరవిస్తానని మనమందరం కలిసి వృద్ధులకు విలువిచ్చే సమాజాన్ని ఏర్పాటు చేసుకొని ఈ వయోవృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందాం టీచర్స్ యాకుబు బి రమా పద్మ వృద్ధులు భద్రమ్మ పద్మ కవిత భవాని తదితరులు పాల్గొన్నారు.

## శివరామ క్షేత్రంలో కార్తీక మాస పూజలు




ఖానాపురం, నవంబర్ 17 (వుదయం ప్రతినిధి): మండలంలోని ధర్మరావుపేట గ్రామంలోని శివరామ క్షేత్రంలో కార్తీక మాస%శీ% చివరి సోమవారంను పురస్కరించుకొని శివరామ క్షేత్రంలో కార్తీక మాసం పూజలను అంగరంగ వైభవంగా ఆలయ అర్చక స్వామి ఎస్ పీ శేఖరచార్యులు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములు అయ్యప్ప పూజలను అంగరంగ వైభవం నిర్వహించగా భక్తులు పరవశించిపోయారు. అనంతరం గ్రామానికి చెందిన లెంకలపల్లి ఎల్లయ్య అనే భక్తుడు శివాలయానికి నంది గోదానమును ఆలయ కమిటీకి అందజేశారు. అనంతరం అయ్యప్ప స్వాములు భక్తులు ఆలయ ప్రాంగణంలో కార్తీక వన భోజనాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెయింటెనెన్స్ అధ్యక్షుడు కోదాటి వెంకటేశ్వర్ రావు, ప్రధానకార్యదర్శి పలెపాటి సంపత్ రావు, కమిటీ సభ్యులు పోల్సాని సంపత్ రావు, కత్తల సంపత్ రావు, విద్యాసాగర్ రావు, అయ్యప్ప స్వాములు, భక్తులు గ్రామస్తులు ఆలయ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం

### గ్రామ పార్టీ అధ్యక్షుడు ముచ్చ యాదగిరిరావు

ఖానాపురం, నవంబర్ 17 (వుదయం ప్రతినిధి): మండలంలోని అశోక్ నగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త దేశబోయిన ప్రశాంత్ యాదవ్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చె%శీ%దగ మృతిని చిత్రపటానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూలమాలవేసి మృతుని కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి ఉమ్మడి జిల్లా మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ గోగులోతు రామస్వామినాయక్ పంపించిన 50 కేజీల బియ్యాన్ని మృతుని కుటుంబానికి అందజేసినట్లు గ్రామ పార్టీ అధ్యక్షుడు ముచ్చ యాదగిరిరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామసహాయం ఉపేందర్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్చార్జ్ ఊడుగుల రాజుయాదవ్, నాయకులు జినుక వెంకటయ్య, కర్ర రమేష్, కాస్ట్రాల రమేష్, ఇరుగు దేవేందర్ రావు, జెట్టి వెంకన్న, ముద్దంగుల సంపత్, గోవిందు రాంబాబు, నోముల నరేష్, నీలారపు రమేష్, బసనబోయిన యాకయ్య, బండోజు లాలు, అంగిరేకుల నాగరాజ్, లెంకలపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి చిరునామా కాంగ్రెస్ ప్రజా పాలన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



వెల్దండ నవంబర్ 17 (వుదయం ప్రతినిధి) అభివృద్ధికి చిరునామా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు సోమవారం మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు గ్రామానికి చెందిన మల్లేష్ ముదిరాజ్ కు మంజూరైన ఇందిరమ్మ ఇల్లును గృహప్రవేశం చేయించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గ్రామంలోని కొండ కొత్త చెరువుల చేపలను వదిలారు, మరియు రైతు వేదిక భవనంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను మహిళలకు పంపిణీ చేశారు చివరగా మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి తీరుతానని జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవడం అభివృద్ధికి సూచకమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, మార్కెట్ చైర్మన్ సంజీవ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటేష్ గౌడ్ పర్వత్ రెడ్డి, శేఖర్, పుల్లయ్య,, అలీ, నారాయణ, రమేష్, రషీద్, ఎర్ర శీను ముదిరాజ్, తోపాటు నాయకులు పాల్గొన్నారు.

# పొగమంచు కారణంగా రాత్రి, తెల్లవారు జామున ప్రయాణాలు చేయకండి

**- పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




హనుమకొండ, నవంబర్ 17 (వుదయం జిల్లా ప్రతినిధి): వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగటంతో వీలైనంత వాహనదారులు రాత్రి, తెల్లవారుజామున ప్రయాణాలు చేయవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగడం కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో ప్రజలను వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రకటన చేస్తూ. రాత్రి, తెల్లవారుజామున దట్టమైన పొగమంచు కారణంగా రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు, పాదాచారులను గుర్తించడం, వీక్షించే సామర్థ్యం తక్కువుగా వుంటుంది. ఈ సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశాలు ఉన్నందున, ప్రజలు అత్యవసరమైతే తప్ప ఈ సమయాల్లో ప్రయాణాలను మానుకోగలరని వరంగల్ సీపీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే పొగమంచు ఎక్కువగా ఉండే సమయంలో వాహనాలు నడుపుతున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సీపీ సూచింస్తూ. వాహనాలను వేగంగా నడపొద్దని, వాహనదారులు శ్రద్ధతో, నిదానంగా ప్రయాణించాలి. తక్కువ వీక్షించే సామర్థ్యం కారణంగా ఇతర వాహనాలు, పాదచారులు, మలుపులు, రోడ్డు విభాగాలు సరిగా కనిపించక ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున, హెడ్‌లైట్లను లో బీమ్‌లో ఉంచి, ఫాగ్ లైట్లను వాడాలని సూచించారు.

అత్యవసర సమయాల్లో ప్రయాణం తప్పనిసరి అయితే వాహనాల స్థితిని ముందుగానే తనిఖీ చేసుకోవంతో పాటు ముఖ్యంగా బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉన్నాయో లేదో సరి చూసుకోవాలని. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, ఆకస్మికంగా ఓవర్‌టేక్ చేయడం, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించడం వంటి ప్రమాదకరమైన చర్యలకు పాల్పడవద్దని. పోలీసుల సూచనలతో పాటు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనదారులు వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకోవడమే వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రధాన లక్ష్యమని సీపీ వెల్లడించారు.

# ఉచిత మెగా వైద్య శిబిరంను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ, నవంబర్ 17 (వుదయం జిల్లా ప్రతినిధి): రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. వరంగల్ కాకతీయ వైద్య కళాశాల, హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండల ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎల్కతుర్తి గ్రామ పంచాయతీ, ఎంపీడీవో కార్యాలయాల ప్రాంగణంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రారంభించారు. మెగా వైద్య శిబిరంలో ఓపి నమోదు, హెల్ప్ డెస్క్, ల్యాబ్, ప్రాథమిక పరీక్షల కౌంటర్లను కలెక్టర్ పరిశీలించారు. జనరల్ ఫిజీషియన్ విభాగాలతోపాటు ఎముకలు, శస్త్ర చికిత్స, పిల్లలు, చెవి ముక్కు గొంతు, చర్మవ్యాధి, ఛాతీ, కంటి, స్త్రీ వైద్య నిపుణులు వైద్య సేవలను అందిస్తుండగా కలెక్టర్ సందర్శించి ఆయా విభాగాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీ కౌంటర్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన వైద్య సేవలను అందించాలని వైద్యులకు సూచించారు. కాకతీయ వైద్య కళాశాలకు చెందిన పది విభాగాలు, ఎంజీఎం ఆసుపత్రి నుండి స్పెషలిస్ట్ వైద్యులు ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఎల్కతుర్తి, గోపాలపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఏఎన్ఎంలు, ఆశా లు , మహిళా సమాఖ్య సభ్యులు , గ్రామ కార్యదర్శులు సంబంధిత గ్రామ ప్రజలను గుర్తించి శిబిరానికి పంపించగా వివిధ విభాగాల వైద్యులు పరీక్షించారు. ఈ శిబిరంలో కాకతీయ వైద్య కళాశాల ,ఎంజీఎం ఆసుపత్రి నుండి 38 మంది స్పెషలిస్ట్ వైద్యులు, 60 మంది పీజీ విద్యార్థులు , ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు,పారామెడికల్ సిబ్బంది పాల్గొనగా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరఫున 35 మంది డాక్టర్లు ,సూపర్వైజర్లు , ల్యాబ్ టెక్నీషియన్లు , ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తల బృందం పాల్గొన్నారు. అలాగే ప్రజలకు వివిధ ఆరోగ్య అంశాల పట్ల, ప్రభుత్వం చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన అవగాహన ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరికి బీపీ తో పాటు అవసరమైన వారికి షుగర్ , హిమోగ్లోబిన్ పరీక్షలను అక్కడే నిర్వహించగా ఇతర ల్యాబ్ పరీక్షలకు నమూనాలు సేకరించి తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ లో పరీక్షల నిమిత్తం పంపించారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని , స్థానికంగా అందుతున్న వైద్యంతో పాటు, స్పెషలిస్ట్ వైద్య సేవలు అవసరం ఉండి పనుల ఒత్తిడి వల్ల అలాగే వైద్య పరీక్షలకుటెస్టులకు అదనంగా డబ్బులు వెచ్చించలేక పట్టణాలకు వెళ్లలేక పోతున్న వారి కోసం మండల కేంద్రంలో



వారికి అందుబాటులో వైద్య సేవలు అందించాలని ఉద్దేశ్యంతో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 93 మందికి ఒక్కరికి దాదాపుగా 1800 రూపాయల చొప్పున 1,67,000 వేల విలువైన ల్యాబ్ పరీక్షలు,122 మందికి 16000 విలువైన రాండమ్ బ్లడ్ షుగర్ పరీక్షలు, 2 లక్షల పైగా విలువచేసే మందులను పంపిణీ చేయడం జరిగింది. డి ఎం హెచ్ ఓ విజ్ఞప్తి మేరకు వరంగల్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అసోసియేషన్ వారు దాదాపుగా 15 వేల రూపాయల విలువైన మందులు అందించారు. మొత్తం వైద్య శిబిరంలో ( 762)వైద్య సేవలు అందుకోగా అందులో జనరల్ మెడిసిన్ (292) ఎముకలవైద్యానికి సంబంధించి ( 127)శ్వాస సమస్యలు (26)పిల్లలకు సంబంధించిన సమస్యలు ( 20)చర్మవ్యాధి సమస్యలు ( 30)చెవి ముక్కు గొంతు సంబంధిత సమస్యలు ( 45)జనరల్ సర్జరీ ( 25)స్త్రీలకు సంబంధించిన సమస్యలు(27) కంటి సమస్యలకు (170)చికిత్స అందించడం జరిగింది. అలాగే మరింత మెరుగైన పరీక్షలు చికిత్స నిమిత్తం (115 ) మందిని ఎంజీఎం ఆసుపత్రి, జిఎంహెచ్ లకు రిఫర్ చేశారు.

ఈ కార్యక్రమంలో కేఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్య, ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరిశ్చంద్రారెడ్డి, డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, స్థానిక తహసీల్దార్ ప్రసాద్ రావు, ఎంపీడీపీ విజయ్ కుమార్, ఏఎంసి ఛైర్మన్ సంతాజీ, సీఐ రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటం చేస్తా.

**- బిఆర్ఎస్, బిజెపి వైఫల్యం వల్లే జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ గెలుపు.**

**- జాగృతి సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత.**




మధిర,నవంబర్ 17(వుదయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉన్న ప్రతిపక్ష పార్టీలైన బిఆర్ఎస్ బిజెపి వైఫల్యాల వల్లనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందిందని జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం ఖమ్మం జిల్లా మధిర నుండి ఎర్రుపాలెం మండలం జమలాపురంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. కవిత మీడియాతో మాట్లాడుతూ కవిత వెన్నుపోటురాలు అని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేసిన ఆరోపణలపై స్పందిస్తూ తనపై ఆరోపణలు చేస్తున్న వ్యక్తుల్ని దీర్ఘకాలం ఎవరూ రక్షించలేరని ఆమె ఘాటుగా విమర్శించారు.ప్రజా జీవితంలో ఎవరిపై ఆరోపణలు వచ్చిన దానికి సమాధానం చెప్పి తీరాల్సిందేనన్నారు.కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీల అమలుపై ప్రజా సమస్యలపై నిరంతరం జాగృతి సంస్థ పోరాటం చేస్తుందన్నారు.ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ జాగృతి సంస్థను బలోపేతం చేయనున్నట్లు ఈ సందర్భంగా ఆమె తెలిపారు.అనంతరం మధిర మున్సిపాలిటీ పరిధిలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న లెదర్ పార్కు స్థలాన్ని పరిశీలించారు.

# హైకేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలకు క్రీడా సామగ్రి పంపిణీ.



మధిర,నవంబర్17(వుదయం ప్రతినిధి): విద్యార్థులను క్రీడలలో ప్రోత్సాహం అందించే లక్ష్యంగా క్రీడా చేయూత, హైకేర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో మధిర మండల పరిధిలోని పది ప్రభుత్వ పాఠశాలలకు 60 వేల రూపాయల క్రీడా సామగ్రిని సోమవారం పంపిణీ చేశారు.వాలీబాల్ నెట్స్, వాలీబాల్స్,వాలీబాల్ పోల్స్ ను ఆయా పాఠశాలల పి ఈ టి లకు అందించారు.ఖమ్మం జిల్లా నుండి రాష్ట్రస్థాయికి ఎంపికైన కోకో జట్టు విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేశారు.ఈసందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించడం,గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను వెలికి తీయడమే ఈ పంపిణీ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్రీడా చే యూత అధ్యక్షుడు అయిలూరి వెంకటేశ్వర రెడ్డి,ఎంఇఒ ప్రభాకర్, గూడూరు కోటి రెడ్డి, జంగా కోటి రెడ్డి, హైకేర్ ఆసుపత్రి డాక్టర్ నవీన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీహరి, శ్యామ్, ప్రమీలరాణి ఎస్జిఎఫ్ జిల్లా కార్యదర్శి రామరావు,పిడి చిన్నీ, రంజాన్, విజ్జి,హర్షిత,అపర్ణ, నరసింహరావు,చైతన్య, వీర రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేటలో న్యాయవిజ్ఞాన సదస్సు

నారాయణపేట నవంబర్ 17(వుదయం ప్రతినిధి): నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ అఫ్ ఫస్ట్ క్లాస్ నారాయణపేట బి. సాయి మనోజ్ ఆధ్వర్యంలో సోమవారం అంబెడ్కర్ భవన్ లో మైంటెనెన్సు, వెల్ఫేర్ అఫ్ ప్యారెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ ఆక్ట్ పైన విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ విజ్ఞాన సదస్సు లో ప్రిన్సిపాల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ అఫ్ ఫస్ట్ క్లాస్ నారాయణపేట బి. సాయి మనోజ్ మాట్లాడుతూ వెల్ఫేర్ అఫ్ పేరెంట్స్ సీనియర్ సిటిజన్స్ తమ హక్కులను తెలుసుకోవాలని అవసరమైనప్పుడు సహాయం తీసుకోవడం, పెద్దలు ఇంట్లో ఉన్న చిన్నవాళ్లకి గౌరవంగా ఎలా జీవించాలో తెలియచేయలి అన్నారు.కుటుంబ బాధ్యత, గౌరవం సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు ఉన్నాయి అని అన్నారు. వృద్ధాశ్రమాలను ఏర్పాటు చేసి, ప్రత్యేక ఆసుపత్రి సౌకర్యాలు, వృద్ధాప్య సంరక్షణతో వైద్య సహాయం అందించాలన్నారు. తల్లిదండ్రులు సీనియర్ సిటిజన్ల నిర్వహణ సంక్షేమ చట్టం, 2007 అనేది భారత ప్రభుత్వ సామాజిక న్యాయం,సాధికారత మంత్రిత్వ శాఖ[1] ద్వారా ప్రారంభించబడిన ఒక చట్టం, ఇది తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ,సంక్షేమం కోసం మరింత



ప్రభావవంతమైన ఏర్పాటును అందిస్తుందన్నారు. ఓల్డేజ్ హోమ్, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ ప్రయోజనాలపై అవగాహన, న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కే. లక్ష్మిపతి గౌడ్,శరణప్ప (డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సంగం సెక్రటరీ),డి.నర్సిములు (డిస్ట్రిక్ట్ హబ్ ఫర్ ఎంపవర్మెంట్ అఫ్ విమెన్ కోఆర్డినేటర్) బి. కృష్ణయ్య గౌడ్ (ఏ.స్.ఐ) పీ.ఎల్.విస్ పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయము ముందు కురువల ధర్నా



గద్వాల నవంబర్ 17 (వుదయం ప్రతినిధి): గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయము ముందు మాధాసి కురువలు ధర్నా చేయడం జరిగింది. అంబెడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీతో వచ్చి కలెక్టర్ కార్యాలయము ముందు ధర్నా చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర సంఘ అధ్యక్షుల ఆదేశాను సారము కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా చేస్తున్నట్లు కురుమ సంఘ నాయకులు కురుమలు చెప్పడం జరిగింది. ఎన్ని సార్లు మండల అధికారులకు అర్జీలు పెట్టుకున్నా నిమ్మకు నీరెట్టినట్లు వ్యవహరిస్తున్నారని, కోర్టు ఆదేశాలను తుంగలో తొక్కుతున్నారని, గతంలో ఎలాగైతే మ్యానువల్గా ఇచ్చేవారో అలాగే ఇవ్వాలని, కులాన్నే మార్చి ఇవ్వడం ఎంత నీచమైన పనో, వేరొక కులాన్ని తెచ్చి పెట్టి దాంట్లో మమ్ము కలపడం ఎంత ధర్మార్గమైన పనో మీరే అర్థం చేసుకొండని అంటున్నారు. ఈ విషయమై రాష్ట్ర ముఖ్య మంత్రి ఒక సభలో విన్న వించుకున్నా ఎ అధికారి పట్టించుకోవడం లేదని, మీసేవలో అప్లై చేసుకోవడానిలో వెళితే బేకాతరు చేస్తారని ఎమ్మార్వో ఆఫీసుకు నెలల తరబడి తిప్పుకుంటున్నారని, అప్పట్లో మా పెద్దలకు చదువులు రాక మీరు ఎ సర్టిపికెట్లు ఉస్తున్నారో తెలువక తీసుకెళ్ళారు. మేము గతంలో ఎ విధంగా జీవో లో ఉన్న విధంగా ఇవ్వాలని కొత్త రాజ్యాంగాన్ని ఏర్పరిచి ఇవ్వమని చెప్పడం లేదు కొత్త జీవో విధాన్ని తీసుకురమ్మని చెప్పడం లేదు, మాకు ఏదైతే జీఒ విధానం ఉందొ అదే విధంగా ఇవ్వాలని లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేస్తామని కురువలు చెప్పడం జరిగింది.

# శ్రీ అయ్యప్ప స్వామి వారి పూజ మహోత్సవంలో పాల్గొన్న ఎమెల్యే జారే



దమ్మపేట నవంబర్17, (వుదయం ప్రతినిధి): నియోజకవర్గంలోని ముష్టిమండ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ మల్లికార్జునస్వామివారి దేవాలయంలో (శివాలయం )అయ్యప్ప స్వాములు ఏర్పాటు చేసిన పూజా ఇరుముడి మహోత్సవంలో శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..అనంతరం గండుగులపల్లి ప్రైమరీ స్కూల్ లో ఇరుముడి పూజామహోత్సవంలో పాల్గొని, స్వామివారి (బిక్ష) అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు.. అయ్యప్ప స్వాములు.. భక్తులు తదితరులు..పాల్గొన్నారు.

# ప్రతి ఆరోగ్య సంస్థ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ నిబంధనలు పాటించాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 18(వుదయం ప్రతినిధి): జిల్లాలో వైద్యసేవలు నాణ్యతగా, పారదర్శకంగా అందించడానికి ప్రతి ఆరోగ్య సంస్థ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు, డయగ్నస్టిక్ సెంటర్లు, స్కానింగ్ కేంద్రాలు, క్లినిక్స్ నమోదు (రిజిస్ట్రేషన్) మరియు పునరుద్ధరణ (రెన్యువల్) ప్రక్రియలను సమీక్షించారు. రోగుల భద్రత, వైద్య నైతిక విలువలు, అవసరమైన సిబ్బంది, పరికరాలు సంబంధిత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయెా లేదో సంబంధిత అధికారులతో కలిసి ఖచ్చితంగా పరిశీలించాలని సూచించారు.



రిజిస్ట్రేషన్ లేకుండా నడుస్తున్న ఆసుపత్రులు లేదా వైద్య సదుపాయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే దరఖాస్తులు సమర్పించిన కేంద్రాల పరిశీలనను వేగవంతం చేసి త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. పోలీస్, వైద్య, పంచాయతి, మున్సిపల్, ఐఎంఏ అధికారులతో కలిసి సంయుక్తంగా టీము ఏర్పాటు చేయాలని అన్నారు. టీములు తనిఖీ నివేదికను నిర్ణీత ప్రొఫార్మా లో ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ కానీ స్కానింగ్ కేంద్రాలు, లాబ్స్ ఉంటే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎఎస్పీ నరేష్ కుమార్, జిల్లా వైద్యాధికారి డామధుసూదన్, ఐఎంఏ అధ్యక్షులు డా కిరణ్, మారి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు సదానందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 106 ఫిర్యాదులు



గద్వాల నవంబర్ 17 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 106 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ నర్సింగరావు, హౌసింగ్ పిడి శ్రీనివాసరావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు కాగా వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై వరి విత్తనాలు : ఏవో అంజిత్ కుమార్



జన్నారం, నవంబర్ 17(వుదయం విలేకరి): 50 శాతం సబ్సిడీతో 475 రూపాయలకు సన్న రకము వరి ధాన్యం విత్తన బస్తాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్ తెలిపారు. సోమవారం రోజున ఆయన మాట్లాడుతూ.. మంగళవారం మధ్యాహ్నం నుండి పోనకల్ రైతు వేదికలో సన్న రకం జెజిఎల్ 25 కేజీలు గల విత్తనపు బస్తాలను రైతులకు 50 శాతం సబ్సిడీతో అందజేస్తామని కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.బస్తాలు కావలసిన రైతులు ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్, బ్యాంకు ఖాతా పాసు బుక్ తీసుకురావాలని కేవలం 30 క్వింటాళ్ల విత్తనాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయని ముందుగా వచ్చిన రైతులకు మాత్రమే ఈ అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

# అధికారులు బయోమెట్రిక్ హాజరు విధానాన్ని తప్పనిసరిగా నమోదు చేయాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 17(వుదయం ప్రతినిధి): అన్ని శాఖల అధికారులు, సిబ్బంది బయోమెట్రిక్ హాజరు విధానాన్ని తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో బయోమెట్రిక్ హాజరు నమోదుపై అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాఖల వారీగా బయోమెట్రిక్ హాజరు నమోదు తప్పనిసరి చేస్తూ, బయోమెట్రిక్ హాజరు పరిశీలన ఆధారంగా మాత్రమే వేతనాలు చెల్లించే విధానం అమలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. హాజరులో నిర్లక్ష్యం కనిపించినట్లయితే సంబంధిత శాఖాధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. అన్ని శాఖల.జిల్లా అధికారులు సమయ పాలన పాటిస్తూ బయోమెట్రిక్ హాజరు పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ రవి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# బిజినెస్



# మళ్లీ తెరపైకి ప్రభుత్వ బ్యాంకుల విలీనం

ప్రభుత్వ బ్యాంకుల విలీనంపై కొద్ది రోజులుగా విస్తృతంగా వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. మరోసారి మెగా బ్యాంకుల విలీనం ఉంటుందని చర్చలు నడుస్తున్నాయి. ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా దీనిపై మాట్లాడారు. బ్యాంకుల విలీనం , ప్రైవేటీకరణ మంచి దేనని అన్నారు. అంతర్జాతీయ బ్యాంకులుగా ఎదగాలంటే పెద్ద బ్యాంకులు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం ఉన్న బ్యాంకులతోనే ఇది సాధ్యం కాదని చెప్పారు. దీంతో మరోసారి విలీనం జరగక తప్పదని.. అప్పుడే పెద్ద బ్యాంకులుగా ఏర్పడే అవకాశం ఉందని చెప్పకనే చెప్పారు. దీంతో మరోసారి విలీనం ప్రక్రియ గురించి ఊహాగానాలు జోరందుకున్నాయి. 2020లో అప్పుడు చిన్న ప్రభుత్వ బ్యాంకుల్ని పెద్ద బ్యాంకుల్లో విలీనం చేశారు. ఇప్పుడు మలివిడత విలీన ప్రక్రియకు కేంద్రం సిద్ధమైనట్లే తెలుస్తోంది. ఇప్పుడు 12 ప్రభుత్వ బ్యాంకుల్ని.. 8 కి పరిమితం చేసే యోచనలో ఉందని సమాచారం. తాజాగా పబ్లిక్ సెక్టార్ బ్యాంకుల విలీనంపై అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు.. ఎస్బీఐ ఛైర్మన్ శ్రీనివాసులు శెట్టి కీలక వ్యాఖ్యలు చేశారు. బహిరంగంగానే మద్దతు ప్రకటించారు. మరోసారి విలీనం జరిగితే మంచిదేనని అభిప్రాయపడ్డారు. అప్పటికి కూడా చిన్న బ్యాంకులు మనుగడలోనే ఉంటాయని ఒక



ఆంగ్ల వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఎస్బీఐ ఇప్పటికే దిగ్గజ బ్యాంకుగా ఉన్నప్పటికీ.. మార్కెట్లో తన వాటాను మరింత పెంచుకునే విషయంలో రాజీ పడట్లేదని శెట్టి స్పష్టం చేశారు. బ్యాంకింగ్ వ్యవస్థను బలోపేతం చేయడం సహా అంతర్జాతీయ స్థాయిలో పోటీని తట్టుకునేలా చేయడం కోసం కేంద్రం.. 2017 నుంచి విలీనాల్ని ప్రారంభించింది. ఈ క్రమంలోనే ప్రస్తుతం ప్రభుత్వ బ్యాంకుల సంఖ్య గతంలో 27 గా ఉండగా.. 12కు తగ్గాయి. 2020లోనే చూస్తే.. 10 చిన్న ప్రభుత్వ బ్యాంకులు 4 పెద్ద బ్యాంకులుగా మారాయి. ఓరియెటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్, యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.. పంజాబ్ నేషనల్‌బ్యాంకు లో కలిశాయి. సిండికేట్ బ్యాంకు.. కెనరా బ్యాంకులో విలీనమైంది. ఆంధ్రా బ్యాంక్, కార్పొరేషన్ బ్యాంక్.. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో విలీనమైంది. అలహాబాద్ బ్యాంకు.. ఇండియన్ బ్యాంకులో విలీనమైంది. దానికి ముందు 2017-19లో విజయా బ్యాంకు, దేనా బ్యాంకు.. బ్యాంక్ ఆఫ్ బరోడాలో కలిశాయి. ఇప్పుడు విలీన పరిశీలనలో ఉన్న బ్యాంకుల విషయానికి వస్తే.. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో.. బ్యాంక్ ఆఫ్ ఇండియాను విలీనం చేసేందుకు ప్రతిపాదన సిద్ధమవుతోంది.

## తాజా ఆంక్షలకు ముందుగా రూ. 26,000 కోట్ల రష్యా చమురు కొనుగోళ్లు




ఈ ఏడాది అక్టోబరులో పాశ్చాత్య దేశాలు తాజా ఆంక్షలు విధించడానికి ముందు.. రష్యా నుంచి భారత్ 2.5 బిలియన్ యూరోల (దాదాపు రూ.26,000 కోట్ల) విలువైన ముడి చమురు కొనుగోలు చేసిందని ఐరోపా పరిశోధనా సంస్థ సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్ (సీఆర్ఈఏ) వెల్లడించింది. అక్టోబరులో రష్యా చమురు సంస్థల నుంచి చమురు అధికంగా కొనుగోలు చేయడంలో చైనా తర్వాత స్థానంలో భారత్ ఉందని పేర్కొంది. రష్యాకు చెందిన అతి పెద్ద ఇంధన ఉత్పత్తి సంస్థలు రాస్‌నెఫ్ట్, లుక్‌ఆయిల్‌పై అమెరికా అక్టోబరు 22న ఆంక్షలు విధించింది. అక్టోబరులో రష్యా 60 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును ఎగుమతి చేయగా.. అందులో రాస్‌నెఫ్ట్, లుక్‌ఆయిల్ సంస్థలే 45 మిలియన్ బ్యారెళ్లను సరఫరా చేశాయి.అమెరికా తాజా ఆంక్షల తరవాత రిలయన్స్, హెచ్‌పీసీఎల్-మిత్తల్ ఎనర్జీ లిమిటెడ్, మంగళూరు రిఫైనరీ అండ్ పెట్రోకెమికల్స్ సంస్థలు చమురు దిగుమతులను తాత్కాలికంగా నిలిపివేశాయి. అక్టోబరులో రష్యా నుంచి మొత్తం 3.1 బిలియన్ యూరోల (దాదాపుగా రూ.32,000 కోట్ల) విలువైన ఇంధన ఉత్పత్తులను భారత్ దిగుమతి చేసుకుంది. ఇందులో 81% (2.5 బి.యూరోల) ముడి చమురు కాగా, 11% (351 మిలియన్ యూరోల - రూ.3,600 కోట్ల) బొగ్గు, 7% చమురు ఉత్పత్తులు (222 మి.యూరోలు-సుమారు రూ.2,300 కోట్లు) ఉన్నాయి.

## గ్రో దూకుడు..లక్ష కొట్లకు మార్కట్ విలువ

పముఖ స్టాక్ బ్రోకింగ్ సంస్థ గ్రో మాతృ సంస్థ బిలియన్ బ్రెయిన్స్ గ్యారేజ్ వెంచర్స్ షేర్లు స్టాక్ మార్కెట్‌లో దూసుకెళుతున్నాయి. గత వారం స్టాక్ మార్కెట్‌లో లిస్టయిన ఈ కంపెనీ.. వరుసగా నాలుగో రోజూ లాభాల్లో కొనసాగుతోంది. సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి ఎన్ఎస్ఈలో మరో 13 శాతం లాభంతో 168 వద్ద సరికొత్త గరిష్ఠాల వద్ద ట్రేడవుతోంది. ఈ క్రమంలోనే కంపెనీ మార్కెట్ విలువ రూ.1లక్ష కోట్ల మార్కు దాటింది. బిలియన్ బ్రెయిన్స్ గ్యారేజ్ వెంచర్స్ షేర్లు గత బుధవారం 14 శాతం ప్రీమియంతో మార్కెట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇష్యూ ధర రూ.100తో పోలిస్తే.. ఎన్ఎస్ఈలో 12 శాతం ప్రీమియంతో రూ.112 వద్ద ట్రేడింగ్ మొదలుపెట్టాయి. అదేరోజు 128.85 వద్ద క్లోజ్ అయ్యాయి. లిస్టింగ్ తర్వాత కంపెనీ షేర్లు దాదాపు 46 శాతం పెరిగాయి. రూ.6,632 కోట్ల నిధుల సమీకరణలో భాగంగా ఈనెల 4న పబ్లిక్ ఇష్యూకు వచ్చిన ఈ కంపెనీ.. ధరల శ్రేణిని రూ.95-100గా కంపెనీ నిర్ణయించింది. మొత్తం 17.60 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. 2016లో ప్రారంభమైన గ్రో.. దేశంలోనే అతిపెద్ద స్టాక్ బ్రోకర్‌గా ఉంది. 2025 జూన్‌కు కంపెనీకి 26 శాతానికి పైగా మార్కెట్ వాటా ఉంది.



## బీఎస్ఎన్ఎల్ స్టూటెండ్ స్పెషల్ ప్లాన్..

ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ అత్యంత చౌకైన ప్లాన్స్ అందిస్తూ మొబైల్ ఫోన్ వినియోగదారులను ఆకర్షిస్తోంది. ప్రత్యర్థి టెలికాం సంస్థలకు గట్టి పోటీ ఇస్తోంది. ఎప్పటికప్పుడు కొత్త కొత్త ప్లాన్స్ తీసుకొస్తూ ఔరా అనిపిస్తోంది. చాలా తక్కువ ధరకే భారీగా డేటా, అన్‌లిమిటెడ్ కాల్స్ ఇస్తుండడం గమనార్హం. దీంతో చాలా మంది బీఎస్ఎన్ఎల్‌కి మారిపోతున్నారు. ఇప్పుడు మరోసారి కొత్త తరహా ప్లాన్ ప్రకటించింది. అదే బీఎస్ఎన్ఎల్ స్టూడెంట్ స్పెషల్ ప్లాన్ . కేవలం రూ.251తో రీఛార్జ్ చేసుకుంటే సరిపోతుందని చెబుతోంది. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా వివరాలు వెల్లడించింది. బీఎస్ఎన్ఎల్‌తో చదువుకోండి, వీడియోలు స్ట్రీమింగ్ చేయండి, విజయం సాధించండి అంటూ ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేసింది. బీఎస్ఎన్ఎల్ స్టూటెండ్ స్పెషల్ ప్లాన్ పేరుతో పరిమిత కాల రీఛార్జ్ ప్లాన్ ప్రకటించింది. రూ.251గా ఈ ప్లాన్ ధరను నిర్ణయించింది. ఈ స్టూడెంట్ ప్లాన్ ద్వారా 28 రోజుల వ్యాలిడిటీ అందిస్తోంది. అలాగే 100 జీబీ డేటాతో పాటుగా అన్‌లిమిటెడ్ కాల్స్ వస్తాయి. అలాగే రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు 28 రోజుల పాటు లభిస్తాయి. జియో, ఎయిర్‌టెల్, వీఐ వంటి టెలికాం కంపెనీలు కనీస రీఛార్జ్ ప్లాన్స్ రూ.300 పైన ఉంటుండగా నెల రోజుల పాటు రూ.251కే భారీగా డేటా, అపరిమిత కాల్స్ అందిస్తుండడం గమనార్హం. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ ప్లాన్ రీఛార్జ్ చేసుకునేందుకు లిమిటెడ్ టైమ్ ఉంటుంది. నవంబర్ 14, 2025 రోజున లాంచ్ చేసిన ఈ స్టూడెంట్ స్పెషల్ ప్లాన్ డిసెంబర్ 14, 2025 వరకే అందుబాటులో ఉంటుంది. ఆ లోపు రీఛార్జ్ చేసుకున్న వారికే 28 రోజుల వ్యాలిడిటీతో 100జీబీ డేటా, అపరిమిత కాల్స్ వస్తాయని చెప్పవచ్చు. పరీక్షల కాలం మొదలవుతున్న క్రమంలో విద్యార్థులకు ఈ ప్లాన్ ఎంతగానో ఉపయోగపడుతుందని బీఎస్ఎన్ఎల్ పేర్కొంది. అవసరమైన మేర డేటా ఉండడంతో మొబైల్ ద్వారా చదువుకునేందుకు వీలుకలుగుతుందని తెలి పింది. మరోవైపు.. బీఎస్ఎన్ఎల్ పండగల సమయంలో ప్రత్యేకంగా రూ.1 ప్లాన్ తెచ్చిన సంగతి తెలిసిందే. గత దీపావళికి సైతం రూ.1 ప్లాన్ ప్రకటించింది.




## రూ.1 లక్షకు ఏడాదికి పోస్టాఫీసు నుంచి 10 పథకాలు

ఈ ఏడాది 2025లో చాలా బ్యాంకులు ఫిక్సడ్ డిపాజిట్ పథకాలు వడ్డీ రేట్లను భారీగా తగ్గించాయి. దీని ఫలితంగా తక్కువ వడ్డీకే డిపాజిట్లు చేయాల్సి వస్తోంది. ఇప్పుడు డిపాజిట్ చేయాలనుకుంటున్న వారికి సైతం తక్కువ వడ్డీ రేట్లే వస్తాయి. ఇలాంటి పరిస్థితుల్ల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటి దిగ్గజ బ్యాంకుల్లోని వడ్డీ రేట్ల కంటే ఎక్కువ వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తోన్న పోస్టాఫీస్ చిన్న మొత్తాల పొదుపు పథకాలు బెస్ట్ ఆప్షన్‌గా చెప్పవచ్చు. ప్రస్తుతం ప్రభుత్వ రంగ బ్యాంకులు సహా చాలా పెద్ద బ్యాంకుల్లో ఫిక్సడ్ డిపాజిట్ వడ్డీ రేట్లు 6-7 శాతం వరకే ఉన్నాయి. మరోవైపు పోస్టాఫీస్ స్మాల్ సేవింగ్స్ స్కీమ్స్‌లో 7 శాతానికి పైగా వడ్డీ రేట్లు ఉన్నాయి. అలాగే పాత పన్ను విధానంలో ఈ స్కీమ్స్ ద్వారా ట్యాక్స్ మినహాయింపులు సైతం పొందవచ్చు. చాలా వరకు దిగ్గజ బ్యాంకుల్లోని ఫిక్సడ్ డిపాజిట్ పథకాల కంటే పోస్టాఫీస్ పొదుపు పథకాలు బెట్టర్ రిటర్న్స్ ఇస్తున్నాయి.




అయితే, పోస్టాఫీస్ పథకాల వడ్డీ రేట్లను ప్రతి మూడు నెలలకు ఒకసారి కేంద్ర ప్రభుత్వం సమీక్షిస్తుంది. కొన్నిసార్లు పెంచడం లేదా తగ్గించడం చేస్తుంది. లేదా యథాతథంగా కొనసాగిస్తుంటుంది. ప్రస్తుతం పోస్టాఫీసు పథకాల్లో చాలా పథకాలకు 7 శాతానికి పైగా వడ్డీ వస్తోంది. మరి ఆ పథకాలు ఏవి, అందులో రూ.1 లక్ష డిపాజిట్ చేసినట్లయితే ఏడాది చొప్పున చేతికి ఎంత వడ్డీ లభిస్తుంది? వడ్డీ ఎప్పుడెప్పుడు చెల్లిస్తారు?

## ఫ్లిప్‌కార్ట్‌లో కొనసాగుతున్న ఫిట్‌నెస్ కార్నివల్ సేల్




టెక్నాలజీ మన జీవితంలో అంతర్భాగంగా మారిన ఈ రోజుల్లో, ఆరోగ్యంపై శ్రద్ధ కూడా అదే స్థాయిలో పెరిగింది. మన ఫిట్‌నెస్‌ను, ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు ట్రాక్ చేసుకునేందుకు స్మార్ట్‌వాచ్‌లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. అలాంటి వారి కోసమే ప్రముఖ ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ 'ఫిట్‌నెస్ కార్నివాల్' పేరుతో ప్రత్యేక సేల్‌ను నిర్వహిస్తోంది. నవంబర్ 14న ప్రారంభమైన ఈ సేల్, నేటితో ముగియనుంది. ఈ సేల్‌లో భాగంగా ఆపిల్, సామ్‌సంగ్, గార్మిన్ వంటి టాప్ బ్రాండ్ల స్మార్ట్‌వాచ్‌లపై కనీవినీ ఎరుగని డిస్కౌంట్లను అందిస్తోంది.ఈ ఆఫర్లకు అదనంగా ఎంపిక చేసిన బ్యాంక్ కార్డులపై ప్రత్యేక తగ్గింపులు, 9 నెలల వరకు నో-కాస్ట్ ఈఎంఐ సౌకర్యం, పాత డివైజ్‌ల ఎక్స్‌చేంజ్‌పై అదనంగా రూ.300 వరకు డిస్కౌంట్ వంటి ప్రయోజనాలు కూడా ఉన్నాయి. %జు+%, బ్లడ్ ఆక్సిజన్ మానిటరింగ్, స్లీప్ ట్రాకింగ్, జీపీఎస్ వంటి అధునాతన ఫీచర్లతో వస్తున్న ఈ స్మార్ట్‌వాచ్‌లు మీ ఫిట్‌నెస్ ప్రయాణాన్ని మరింత సులభతరం చేస్తాయి.

# అంధుల టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్‌పై భారత్ ఘన విజయం



అంధుల మహిళల టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టు తన జైత్రయాత్రను కొనసాగించింది. కొలంబోలోని బీఓఐ గ్రౌండ్స్‌లో తమ చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో భారత్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి ఘన విజయం సాధించింది.అద్భుతమైన ఫీల్డింగ్, ఆ తర్వాత బ్యాటింగ్‌లో విధ్వంసకర ప్రదర్శనతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. ఈ విజయంతో టోర్నీలో వరుసగా ఐదో గెలుపును నమోదు చేసుకుని, అజేయంగా నిలిచింది. ఇప్పటికే సెమీఫైనల్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకున్న భారత్, ఈ గెలుపుతో మరింత ఆత్మవిశ్వాసాన్ని పెంచుకుంది.ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ జట్టు నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 135 పరుగులు చేసింది. భారత బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌కు పాక్ టాప్ ఆర్డర్ కుప్పకూలింది. కేవలం 23 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో బీ3 కేటగిరీ బ్యాటర్ మెహ్రీన్ అలీ (57 బంతుల్లో 66) ఒంటరి పోరాటం చేసింది. ఆమెకు మరో బీ3 బ్యాటర్ బుష్రా అష్రఫ్ (38 బంతుల్లో 44) చక్కటి సహకారం అందించడంతో పాకిస్థాన్ గౌరవప్రదమైన స్కోరు చేయగలిగింది. అయితే, ఈ మ్యాచ్‌లో భారత ఫీల్డింగ్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మన ఫీల్డర్లు కళ్లు చెదిరే రీతిలో ఏకంగా ఏడుగురు పాక్ బ్యాటర్లను రనౌట్ చేసి పాకిస్థాన్ పతనాన్ని శాసించారు. భారత బౌలర్లలో ఫులా సరెన్, అను కుమారి, గంగా కదం క్రమశిక్షణతో బౌలింగ్ చేసి పాక్ బ్యాటర్లపై ఒత్తిడి పెంచారు.అనంతరం 136 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు ఏ దశలోనూ తడబడలేదు. ఓపెనర్లు ఆరంభం నుంచే దూకుడుగా ఆడారు. ముఖ్యంగా, భారత కెప్టెన్ దీపిక టీసీ కేవలం 21 బంతుల్లోనే 214.29 స్ట్రైక్ రేట్‌తో 45 పరుగులు చేసి విజయానికి బలమైన పునాది వేసింది. ఆమె ఔటైన తర్వాత క్రీజులోకి వచ్చిన అనేఖ దేవి పాక్ బౌలర్లపై విరుచుకుపడింది. కేవలం 34 బంతుల్లో 188.24 స్ట్రైక్ రేట్‌తో అజేయంగా 64 పరుగులు చేసి జట్టును విజయతీరాలకు చేర్చింది. పాకిస్థాన్ బౌలర్లు ఎంత ప్రయత్నించినా భారత బ్యాటర్ల జోరును అడ్డుకోలేకపోయారు. దీంతో భారత జట్టు సునాయాసంగా లక్ష్యాన్ని ఛేదించింది.తన అద్భుతమైన బ్యాటింగ్‌తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన అనేఖ దేవికి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది. టోర్నమెంట్‌లో భాగంగా సోమవారం శ్రీలంక, ఆస్ట్రేలియా జట్ల మధ్య మరో కీలక మ్యాచ్ జరగనుంది.

# పిచ్ ఎలా ఉన్నా ఆడాలి.. భారత బ్యాటర్లకు పుజారా క్లాస్

ఇంగ్లాండ్ గడ్డపై ఇంగ్లాండ్ మీద ఇటీవల టెస్ట్ సిరీస్‌లో అదరగొట్టిన యువ భారత్.. సొంత గడ్డపై మళ్లీ చేతులెత్తేసింది. దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో.. 124 రన్స్ ఛేదించలేక 93 పరుగులకే పరిమితమైంది. దీంతో మరోసారి విమర్శల పాలవుతోంది. దాదాపు 15 ఏళ్ల తర్వాత సౌతాఫ్రికా.. భారత్‌పై భారత్‌లో ఒక టెస్ట్ మ్యాచ్ ఓడించడం గమనార్హం. గతేడాది న్యూజిలాండ్.. మన గడ్డపైనే టెస్ట్ సిరీస్ క్లీన్ స్వీప్ చేయగా.. ఇప్పుడు సౌతాఫ్రికా కూడా భారత్ గడ్డపై భారత్‌ను భయపెడుతోంది. ఇక్కడ విపరీత టర్న్, బౌన్స్ అవుతూ వచ్చిన ఈడెన్ గార్డెన్స్ పిచ్‌పై.. మన స్పిన్నర్ల కంటే సౌతాఫ్రికా స్పిన్నర్లు మెరుగ్గా రాణించారని చెప్పొచ్చు. ఏ ఒక్క బ్యాటర్ కూడా వారిని తట్టుకొని ఎక్కువ సేపు నిలబడలేదు. ఈ



క్రమంలోనే భారత మాజీ బ్యాటర్, మూడో స్థానంలో సుదీర్ఘ కాలం అడ్డుగోడలా నిల్చున్న ఛెతేశ్వర్ పుజారా కీలక వ్యాఖ్యలు చేశాడు. భారత బ్యాటర్ల వైఫల్యంపై స్పందించాడు. ఈ ఓటమిపై స్పందించిన పుజారా.. ఇక్కడ చర్చ పిచ్ గురించి కాదని.. సన్నద్ధత గురించి మాట్లాడాలని అన్నాడు. భారత్.. త్వరగా తన బ్యాటింగ్ విధానాన్ని మార్చుకోవాలని సూచించాడు. ఎలాంటి టర్నింగ్ పిచ్‌పై అయినా ఆడేందుకు సిద్ధంగా ఉండాలని చెప్పుకొచ్చాడు. 'ముందుగా.. టీమ్ మేనేజ్ మెంట్ ఇలాంటి పిచ్‌నే కోరుకుందో లేదో మనకు తెలి యదు. కానీ సర్ఫేస్ ఎలా ఉన్నా కూడా.. మీరు దానిపై ఆడేందుకు సిద్ధంగా ఉండాలి. మరింత మెరుగైన ప్రదర్శన చేసేందుకు ప్రయత్నించాలి. దురదృష్టవశాత్తు.. శుభ్‌మన్ గిల్ గాయం కారణంగా రెండో ఇన్నింగ్స్‌లో కూడా లేకపోవడం భారత్‌కు పెద్ద నష్టమే కలిగించింది' అని పుజారా కీలక వ్యాఖ్యలు చేశాడు.

# టెస్టు క్రికెట్‌ను నాశనం చేస్తున్నారు..



ఈడెన్ గార్డెన్స్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్టులో భారత్ 30 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. సఫారీలను స్పిన్ ఉచ్చులోకి దించి విజయం సాధించాలనుకున్న టీమ్ఇండియా వ్యూహం బెడిసికొట్టింది. దక్షిణాఫ్రికా స్పిన్నర్ల ధాటికి భారత్ బ్యాటర్లు విలవిల్లాడారు. ఫలితంగా భారత్‌లో సఫారీలు 15 ఏళ్ల తర్వాత టెస్టు విజయం సాధించారు. దీంతో టీమ్ మేనేజ్‌మెంట్‌పై పలువురు మాజీ ఆటగాళ్లు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. స్పిన్‌కు ఎక్కువగా అనుకూలించే పిచ్‌లు తయారుచేయడాన్ని విమర్శిస్తూ ఇలాంటి చర్యలతో టెస్టు క్రికెట్ భవిష్యత్‌ను నాశనం చేస్తున్నారని మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ ఫైర్ అయ్యాడు. 'స్పిన్‌కు అనుకూలించే పిచ్‌లు తయారుచేస్తూ టెస్టు క్రికెట్‌ను పూర్తిగా నాశనం చేస్తున్నారు.వాళ్లు ఎన్నో ఏళ్లుగా ఇలాంటి పిచ్‌లు రూపొందిస్తున్నారు. కానీ, దీనిగురించి ఎవరూ మాట్లాడరు. ఎందుకంటే ఇన్నాళ్లు బాగానే ఉంది. ఎవరో ఒకరు వికెట్లు తీయడంతో జట్టు గెలిచింది. వికెట్లు పడగొట్టినవారు గొప్ప క్రికెటర్లుగా మారారు. దీంతో అందరూ అంతా బాగానే ఉందని అనుకున్నారు.

టెస్టులో రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడిన భారత జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కోలుకుంటున్నాడు. మెడకు బంతి తాకడంతో

## ఆస్పత్రి నుంచి గిల్ డిశ్చార్జ్ ..

శనివారం ఆస్పత్రిలో చేరిన గిల్.. ఆదివారం డిశ్చార్జ్ అయ్యాడు. హాస్పిటల్ నుంచి నేరుగా టీమ్ హోటల్ చేరుకున్నాడు టీమిండియా సారథి. అయితే.. అతడికి వైద్యులు కొన్ని రోజులు విశ్రాంతి సూచించారు.



దాంతో.. సిరీస్‌లో కీలకమైన రెండో టెస్టుకు గిల్ అందుబాటులో ఉంటాడా? లేదా? అనేది తెలియాల్సి ఉంది. ఈడెన్ గార్డెన్స్‌లో అనూహ్యంగా ఓటమి పాలైన టీమిండియాకు మరో షాక్ తప్పేలా లేదు. రిటైర్డ్ హర్ట్ అయిన సారథి శుభ్‌మన్ గిల్ గువాహటి టెస్టులోఆడడంపై సందేహాలు నెలకొన్నాయి. మెడనొప్పితో ఆస్పత్రిలో చేరిన గిల్ ఆదివారం డిశ్చార్జ్ అయ్యాడు. ప్రస్తుతం అతడు మెడను ఈజీగా అటూఇటూ కదిలించగలుగుతున్నాడు. అయితే.. వెంటనే అతడు బ్యాటింగ్ ప్రాక్టీస్‌కు దిగకపోవచ్చు. టీమ్ హోటల్ చేరుకున్న గిల్‌ను బీసీసీఐ వైద్య బృందం పర్యవేక్షిస్తోంది. ఒకవేళ గిల్ రెండో టెస్టులోపు ఫిట్‌గా లేకుంటే.. రిషభ్ పంత్ కెప్టెన్‌గా వ్యవహరించే అవకాశముంది.

## నా చిట్టి చేతులతో ఒడిసిపట్టుకున్నా

కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరిగిన తొలి టెస్టులో పర్యాటక జట్టు విజయం సాధించింది. స్పిన్నర్లకు అనుకూలించిన పిచ్ మీద భారత బ్యాటర్లు సౌతాఫ్రికా బౌలర్లను ఎదుర్కోలేకపోయారు.దీంతో భారత జట్టుపై 30 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా విజయం సాధించింది. గత 15 ఏళ్లలో భారత గడ్డ మీద టెస్టు మ్యాచ్ గెలవడం దక్షిణాఫ్రికాకు ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ మ్యాచ్లో 8 వికెట్లు తీసిన సౌతాఫ్రికా స్పిన్నర్ సిమాన్ హార్మర్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. అయితే దక్షిణాఫ్రికాను గెలిపించింది మాత్రం కెప్టెన్ బవుమానే అనడంలో అతిశయోక్తి లేదు. జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు హాఫ్ సెంచరీ చేసి అజేయంగా నిలిచిన బవుమా.. కెప్టెన్సీలో తనదైన మార్క్ చూపించాడు. సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో.. బుమ్రా బౌలింగ్‌లో బవుమా బ్యాటింగ్ చేస్తున్నప్పుడు బంతి అతడి ప్యాడ్లకు తాకింది.



ఎల్బీడబ్ల్యూ కోసం అప్పీల్ చేసిన భారత ఆటగాళ్లు అంపైర్ ఔటివ్వకపోవడంతో రివ్యూ కోరదామని భావించారు. బవుమా బౌమా (పొట్టి/మరుగుజ్జు) కదా.. రివ్యూ తీసుకుందామని బుమ్రా అనగా.. బవుమా పొట్టోడు అయినప్పటికీ.. బంతి వికెట్ల కంటే ఎత్తులో వెళ్తుందని పంత్ చెప్పాడు. ఆ తర్వాత భారత్ రివ్యూ కోరలేదు. కానీ బవుమాను.. మరుగుజ్జు అంటూ బుమ్రా వ్యాఖ్యానించడం.. ఒక క్రికెటర్‌ను అవమానించడమే అని భారత క్రికెట్ అభిమానులే చెబుతున్నారు. ఎప్పుడైతే బవుమాను బుమ్రా మరుగుజ్జు అని సంబోధించాడో.. అప్పుడే భారత్ మ్యాచ్ లో ఓడిందని కొందరు అభిమానులు చెబుతున్నారు. బుమ్రా మాటలు బాధించాయేమో తెలీదు కానీ.. బవుమా రెండో ఇన్నింగ్స్‌లో బ్యాట్‌తో సత్తా చాటాడు. ఓ ఎండ్‌లో వికెట్లు పడుతున్నా సరే.. మరో ఎండ్‌లో పాతుకుపోయాడు. నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన సఫారీ కెప్టెన్.. 55 పరుగులు చేసిన నాటౌట్‌గా నిలిచాడు.

# చక్కని ఆరోగ్యం

మనం తీసుకునే ఆహారం, డ్రింక్స్ మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతాయి. ముఖ్యంగా రోజును ప్రారంభించేటప్పుడు తీసుకునే డ్రింక్ మన జీవక్రియ, రోజంతా ఉండే శక్తిని నిర్ణయిస్తుంది. పసుపు, నల్ల మిరియాల నీరు కలిపి తాగడం ఒక వరం లాంటిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో ఈ ప్రత్యేక డ్రింక్ తాగడం వల్ల అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఇది మిమ్మల్ని రోజంతా ఉత్సాహంగా ఉంచడమే కాకుండా అనేక ఆరోగ్య సమస్యల నుండి రక్షణ కల్పిస్తుంది. కణాల నష్టం నుండి రక్షణ: ఈ నీటిలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి రక్షణ కవచంగా పనిచేస్తాయి. ఈ సమ్మేళనాలు కణాలకు హాని కలిగించే ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరిస్తాయి. తద్వారా వృద్ధాప్య సంకేతాలను తగ్గించడంలో, అనేక దీర్ఘకాలిక వ్యాధుల నుండి కణాలను రక్షించడంలో సహాయపడతాయి. వాపు నుండి ఉపశమనం: కర్కుమిన్, పైపెరిన్ రెండూ శక్తివంతమైన సహజ యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. ఈ రెండూ కలిసి శరీరంలో దీర్ఘకాలిక వాపుకు కారణమయ్యే కారకాలను నిరోధించగలవు. ఈ డ్రింక్ తీసుకోవడం వల్ల శరీరంలో వాపు, నొప్పి, అసౌకర్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. మెరుగైన జీర్ణక్రియ: పసుపు, నల్ల మిరియాల కలయిక జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తికి తోడ్పడుతుంది. తద్వారా జీర్ణక్రియ మెరుగుపడుతుంది. పసుపు పిత్త ఉత్పత్తిని కూడా పెంచుతుంది. ఇది మనం తిన్న కొవ్వులను సమర్థవంతంగా జీర్ణం చేయడానికి చాలా అవసరం. క్రమం తప్పకుండా ఈ పానీయం తాగడం వల్ల మెరుగైన జీర్ణ

## ఈ మ్యాజిక్ డ్రింక్ తాగితే ఆస్పత్రి అవసరమే ఉండదు



వ్యవస్థకు పునాది పడుతుంది. మెదడు పనితీరు పెంపు: పసుపులో ఉండే కర్కుమిన్ ఒక అద్భుతమైన సమ్మేళనం. ఇది మెదడు నుండి ఉత్పన్నమైన న్యూరోట్రోఫిన్ స్థాయిలను పెంచుతుంది. ఈ ప్రోటీన్ మెదడు కొత్త నాడీ కణాలు, కనెక్షన్లను ఏర్పరచడంలో సహాయపడుతుంది. ఈ కలయిక జ్ఞాపకశక్తిని, మానసిక స్థితిని మెరుగుపరచడానికి, వయస్సు సంబంధిత అభిజ్ఞా నష్టం నుండి రక్షించడానికి సహాయపడుతుంది. మంచి రోజును ప్రారంభించడానికి, దీర్ఘకాలిక ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి పసుపు – నల్ల మిరియాల నీరు ఒక సరైన డ్రింక్. అయితే ఏదైనా కొత్త ఆహారపు అలవాటును ప్రారం భించే ముందు ఆరోగ్య నిపుణులను సంప్రదించడం ఎల్లప్పుడూ మంచిది.

## ఇది మామూలు ఆకు కాదు.. షుగర్ నుంచి డెంగ్యూ వరకు అన్నింటికి దివ్యౌషధం

బొప్పాయి ఆకులు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. విటమిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెంట్లతో నిండిన ఇవి ఆయుర్వేదంలో ఔషధంగా ఉపయోగిస్తారు. డెంగ్యూ, చికున్‌గున్యా సమయంలో ప్లేట్‌లెట్ కౌంట్‌ను పెంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి. అంతేకాదు రోగనిరోధక శక్తిని పెంచి, జీర్ణక్రియను మెరుగుపరిచి, కాలేయ రక్షణ, గుండె ఆరోగ్యం, రక్తంలో చక్కెర నియంత్రణకు సహాయపడతాయి. బొప్పాయి పండు మాత్రమే కాదు.. దాని ఆకులు కూడా లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ముఖ్యంగా విటమిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉండే బొప్పాయి ఆకులను శతాబ్దాలుగా ఆయుర్వేదంలో ఔషధంగా ఉపయోగిస్తున్నారు. డెంగ్యూ, చికున్‌గున్యా వంటి సమయాల్లో ఇవి ప్లేట్‌లెట్ కౌంట్‌ను పెంచడంలో కీలకపాత్ర పోషిస్తాయని అధ్యయనాలు నిరూపిస్తున్నాయి. బొప్పాయి ఆకుల యొక్క అతి ముఖ్యమైన పని ప్లేట్‌లెట్ కౌంట్‌ను పెంచడం. డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా వంటి వైరల్ ఇన్‌ఫెక్షన్ల సమయంలో బొప్పాయి ఆకుల రసం తక్షణ ఉపశమనాన్ని ఇస్తుంది. కాంప్లిమెంటరీ మెడిసిన్ అండ్ థెరపీస్‌లో ప్రచురించబడిన అధ్యయనం ప్రకారం, బొప్పాయి ఆకుల రసం డెంగ్యూ రోగులలో ప్లేట్‌లెట్ కౌంట్‌ను గణనీయంగా పెంచుతుంది. బొప్పాయి ఆకుల్లోని సమ్మేళనాలు ఎముక మజ్జను ప్రేరేపించి, ఎక్కువ ప్లేట్‌లెట్లను ఉత్పత్తి చేయడానికి సహాయపడతాయి. జీర్ణక్రియ మెరుగు: పపైన్, కైమోపాపైన్ వంటి శక్తివంతమైన ఎంజైమ్‌లు ఉండటం వలన ప్రోటీన్లను విచ్ఛిన్నం చేసి, జీర్ణక్రియ సాఫీగా జరగడానికి సహాయపడతాయి. మలబద్ధకం, ఉబ్బరం మరియు యాసిడ్ రిఫ్లక్స్‌ను తగ్గిస్తాయి. కాలేయ రక్షణ: ఈ ఆకులలోని యాంటీఆక్సిడెంట్లు కాలేయ పనితీరుకు మద్దతు ఇస్తాయి. శరీరం నుండి విషాన్ని తొలగిస్తాయి. కొవ్వు



కాలేయం వల్ల కలిగే నష్టం నుండి రక్షణ కల్పిస్తాయి. బొప్పాయి ఆకులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీవనశైలికి సంబంధించిన వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. రక్తంలో చక్కెర: ఇవి ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రయోజనకరంగా ఉంటాయి. గుండె ఆరోగ్యం: వీటిలోని ఫైబర్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్‌ను తగ్గించడం ద్వారా ఆరోగ్యకరమైన రక్తపోటు స్థాయిలకు మద్దతు ఇవ్వడం ద్వారా గుండె ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. బొప్పాయి ఆకుల్లోని సహజసిద్ధమైన లక్షణాలు శారీరక సౌందర్యానికి కూడా మేలు చేస్తాయి. చర్మం – జుట్టు: వీటిలోని యాంటీమైక్రోబయల్ సమ్మేళనాలు మొటిమలు, పిగ్మెంటేషన్, తామర చికిత్సకు సహాయపడతాయి. గాయాలు మానడాన్ని ప్రోత్సహిస్తాయి. అలాగే చుండ్రును తగ్గించి, జుట్టు మూలాలను బలోపేతం చేసి ఆరోగ్యకరమైన పెరుగుదలను ప్రోత్సహిస్తాయి.వాపు నివారణ: బొప్పాయి ఆకులు సహజంగా శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి. ఆర్థరైటిస్, ఉబ్బసం, ఇతర శోథ ప్రేగు వ్యాధుల వల్ల కలిగే అసౌకర్యాన్ని, వాపును తగ్గించడంలో ఇవి సహాయపడతాయి. బొప్పాయి ఆకులను క్రమం తప్పకుండా తీసుకోవడం వలన మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు మరియు అనేక వ్యాధుల నుండి రక్షించుకోవచ్చు అని నిపుణులు సూచిస్తున్నారు.

## ఈ కూరగాయతో మొలల వ్యాధికి గుడ్ బై..

ముల్లంగి ఎక్కువగా సాంబార్‌లలో వినియోగిస్తుంటారు. అయితే ముల్లంగి వలన టేస్ట్ బాగుండటమే కాకుండా, అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంట. ముల్లంగిలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా దీనిని చలికాలంలో తినడం వలన ఇది శరీరానికి చాలా మేలు చేస్తుందని చెబుతున్నారు నిపుణులు.ముల్లంగిలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మలబద్ధకం, మొలలు సమస్యతో ఇబ్బంది పడుతున్న వారికి ముల్లంగి దివ్యౌషధం అంటున్నారు నిపుణులు. మొలలు, వీటినే హెమోరాయిడ్స్ అని కూడా అంటారు. ఇవి మలద్వారం, పురీషనాళం లోపల వాపు, నొప్పి, రక్తస్రావం కలిగించే సిరలు. ఈ సమస్య ఉన్నవారు చాలా ఇబ్బందిపడుతుంటారు. కూర్చోవడం, నడవడం, చివరికి మలవిసర్జన చేయడం



కూడా కష్టంగా మారుతుంది. అయితే, శుభవార్త ఏమిటంటే, మనకు ప్రకృతి ప్రసాదించిన ముల్లంగి ఈ సమస్యకు ఒక సహజ పరిష్కారం. మొలల సమస్యతో బాధపడేవారికి ముల్లంగి ఒక వరం లాంటిది. దీనిని సరైన పద్ధతిలో ఉపయోగించడం ద్వారా మొలల వల్ల కలిగే బాధల నుండి సహజంగా ఉపశమనం పొందవచ్చు. ముల్లంగిలోని గుణాలు మొలల వల్ల కలిగే వాపు, నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. తద్వారా మలబద్ధకం, మొలల సమస్యలు రాకుండా చూస్తుంది. ప్రతిరోజూ ఉదయం పరగడుపున ఒక గ్లాసు ముల్లంగి రసం తాగడం వల్ల మొలల సమస్య తగ్గుతుంది. ముల్లంగిని సన్నగా తురిమి, పెరుగు, నిమ్మరసం, కొత్తిమీరతో కలిపి తీసుకోవచ్చు. ముల్లంగిలో అధిక మొత్తంలో పీచుపదార్థం ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని నివా

## ఈ గింజలు నానబెట్టిన నీళ్లు తాగే అలవాటు ఉందా?

మెంతులు తెలియని వారుండరు. వీటిని వంటకాల్లో ప్రతి ఇంట్లో వినియోగిస్తారు. మెంతి గింజలను సుగంధ ద్రవ్యాలతోపాటు పలు వంటల్లో ఉపయోగిస్తారు. మెంతి గింజలు ఆహార రుచిని పెంచడమే కాకుండా మహిళల ఆరోగ్యానికి కూడా ఎంతో ఉపయోగపడుతాయి. మెంతులు తెలియని వారుండరు. వీటిని వంటకాల్లో ప్రతి ఇంట్లో వినియోగిస్తారు. మెంతి గింజలను సుగంధ ద్రవ్యాలతోపాటు పలు వంటల్లో ఉపయోగిస్తారు. మెంతి గింజలు ఆహార రుచిని పెంచడమే కాకుండా మహిళల ఆరోగ్యానికి కూడా ఎంతో ఉపయోగపడుతాయి.

మెంతుల్లోని ఫైటోఈస్ట్రోజెన్ భాగాలు మహిళల హార్మోన్లను సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. మెంతి గింజలు క్రమరహిత పీరియడ్స్, మూడ్ స్వింగ్స్, పిసిఒఎస్‌కి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. మెంతుల నీళ్లు పీరియడ్స్ సమయంలో వచ్చే అసౌకర్యాన్ని కూడా తగ్గిస్తాయి. మెంతులు శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి తలనొప్పి, కడుపునొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తాయి. మెంతులు పాలిచ్చే తల్లులకు కూడా ఎంతో మంచిది. అయితే వైద్యుడిని సంప్రదించిన తర్వాతే వీరు మెంతులు తినడం మంచిది. నానబెట్టిన మెంతులు కడుపు నిండిన అనుభూతిని కలిగించడంలో సహాయపడతాయి. జీవక్రియను పెంచుతాయి. తద్వారా బరువు నియంత్రణలో సహాయపడతాయి. మెంతుల్లోని యాంటీఆక్సిడెంట్లు చర్మ కాంతిని పెంచుతాయి. మొటిమలను తగ్గిస్తాయి. జుట్టు రాలడం,చుండ్రును తగ్గిస్తాయి. మెంతి గింజలు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తాయి. ఇది రక్తంలో చక్కెరను సమతుల్యం చేయడానికి సహాయపడతాయి.



## క్యాప్సికమ్ తింటే ఈ వ్యాధులకు బైబై చెప్పొచ్చు..!

క్యాప్సికమ్ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. ఇది ఏడాది పొడవునా మార్కెట్లో అందుబాటులో ఉన్నప్పటికీ, ముఖ్యంగా శీతాకాలంలో ఇవి మరింత తాజాగా లభిస్తాయి. మీరు ఎక్కువగా ఆకుపచ్చ క్యాప్సికమ్ తినే ఉంటారు, కానీ క్యాప్సికమ్ పసుపు, ఎరుపు రంగులలో కూడా లభిస్తుంది. ఇందులో విటమిన్ సి, కె, ఎ, ఫైబర్, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. క్యాప్సికమ్‌లో లుటిన్, జియాక్సంతిన్ వంటి కెరోటినాయిడ్లు కనిపిస్తాయి. ఇవి కళ్ళను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణక్రియ మెరుగవుతుంది. శక్తి ప్రదాతగా పని చేస్తుంది. బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. క్యాన్సర్ నిరోధంలో సహాయకారి. ఈ కూరగాయలో ఫ్లేవనాయిడ్స్ అనే యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆక్సీకరణ నష్టం నుండి రక్షిస్తాయి. ఎర్ర క్యాప్సికమ్‌లో కనిపించే క్యాప్సంతిన్ అనే యాంటీఆక్సిడెంట్ చర్మాన్ని హానికరమైన యువి కిరణాల నుండి రక్షిస్తుంది. క్యాప్సికమ్‌లో విటమిన్లు ఎ, సి పుష్కలంగా ఉంటాయి. ఇవి మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. అనేక వ్యాధుల నుండి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడతాయి. శరీరంలో రక్తం లేకపోవడం వల్ల రక్తహీనత వస్తుంది. కానీ క్యాప్సికమ్‌లో ఉండే ఐరన్ కంటెంట్ రక్తహీనత ప్రమాదాన్ని నివారించడంలో సహాయపడుతుంది. క్యాప్సికమ్‌లో యాంటీఆక్సిడెంట్ లైకోపీన్, విటమిన్లు సి, ఎ లకు మంచి మూలం. ఈ పోషకాలన్నీ గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి.



అంతేకాదు.. బరువు తగ్గడానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. బరువు పెరగడంతో ఇబ్బంది పడుతున్న వారు తమ ఆహారంలో క్యాప్సికమ్‌ను చేర్చుకోవచ్చు. వీటిని తినడం వల్ల బరువు తగ్గడానికి సహాయపడుతుంది. క్యాప్సికమ్ క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుండి కూడా రక్షించడంలో సహాయపడతాయి. వాటిలో అపిజెనిన్, లూపియోల్, క్యాప్సియేట్, కెరోటినాయిడ్లు ఉంటాయి. ఇవి క్యాన్సర్‌తో పోరాడే యాంటీఆక్సిడెంట్లు.

## నల్లనువ్వులు ఆరోగ్యానికి ఓ వరం..!

పాలు, జున్ను, పెరుగు వంటి తెల్లటి ఆహారాలలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. అయితే, చాలా మందికి వాటి రుచి నచ్చదు. కొంత మందికి వీటికి అలెర్జీ ఉంటుంది. ఇది ఎముకల బలాన్ని అడ్డుకుంటుంది. తగినంత కాల్షియం పొందడానికి, పాలు ఎక్కువగా తాగాలి. అయితే, ఈ ఆహారం కొద్ది మొత్తంలో ఎముక బలహీనతను తగ్గిస్తుంది. కానీ, అస్థిపంజర బలానికి అవసరమైన అన్ని పోషకాలు అందాలంటే నల్ల నువ్వులు తప్పనిసరిగా తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. పాలకు బదులుగా నల్ల నువ్వులను తినడం అలవాటు చేసుకోండి. ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు. బలహీనమైన ఎముకలు, కీళ్ళ క్షీణతకు తీవ్రమైన కారణం కావచ్చు. తగినంత కాల్షియం తీసుకోకపోవడం దీనికి కారణం. నల్ల నువ్వులు పాల కంటే చాలా రెట్లు ఎక్కువ కాల్షియం కలిగి ఉంటాయి. వీటిని తినడం కూడా సులభం. మీరు వాటిని వేయించుకుని ఖాళీ కడుపుతో తినవచ్చు. నల్ల నువ్వులు సలాడ్లు, కూరగాయలు, నూడుల్స్, బియ్యంతో కూడా కలిపి తీసుకోవచ్చు. ఈ పరిహారం ఆర్థరైటిస్ నుండి బయటపడటానికి కూడా సహాయపడుతుంది. నల్ల నువ్వులలో పాల కంటే ఎక్కువ కాల్షియం ఉంటుంది. 100 మి.లీ. పూర్తి క్రీమ్ పాలు సుమారు 123 మి.గ్రా. కాల్షియంను అందిస్తాయి. యుఎస్‌డిఎ ప్రకారం అదే మొత్తంలో నల్ల నువ్వులు 1286 మి.గ్రా. కాల్షియంను అందిస్తాయి. ఇది ఎముకల బలం, అభివృద్ధికి చాలా అవసరం. నువ్వుల్లో పోషకాలు, ఖనిజాలు, విటమిన్లు అనేవి ఎక్కువగా ఉంటాయి. కాబట్టి శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అంతేకాదు.. నల్ల నువ్వుల నూనె రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. సీజనల్ ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. నల్ల నువ్వుల్లో ఫైబర్ అనేది అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గించడంలో బాగా పని చేస్తాయి. దీంతో కడుపులో నొప్పి, ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు ఉండవు. నువ్వుల్లో యాంటీ ఆక్సిడెంట్లు, పాలీ అన్ శాచురేటెడ్ కొవ్వులు మెండుగా ఉంటాయి. ఇవి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తుంది. గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. నల్ల నువ్వుల్లో ఉండే పోషకాలు ఒత్తిడి నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. నల్ల నువ్వులు తినడం వల్ల శరీరంలో సెరొటోనిన్ అనేది ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. ఇది ఒత్తిడి, ఆందోళనలను తగ్గిస్తుంది. అంతే కాకుండా నిద్ర లేమి, నొప్పులు వంటివి కూడా తగ్గించేందుకు సహాయ పడుతుంది. నల్ల నువ్వుల నూనె చర్మాన్ని హైడ్రేట్ చేసి పోషణ అందిస్తుంది. నల్ల నువ్వులు తరచూ చర్మంపై ఉపయోగిస్తే మచ్చలు, ముడతల తొలగిస్తుంది.



# సినిమా

## 'అఖండ-2' మాస్ పోస్టర్ విడుదల

గాడ్ ఆఫ్ ది మాసెస్ బాలయ్య అభిమానులంతా ఈగర్‌గా వెయిట్ చేస్తున్న లేటెస్ట్ మూవీ 'అఖండ-2'. బోయపాటి శ్రీను పవర్ ఫుల్ కొలాబరేషన్‌తో డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజాగా రాబోతుంది. రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి సగర్వంగా చిత్రాన్ని సమర్పిస్తున్నారు. హర్షల్ మల్హోత్రా ఈ సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయం కాబోతుంది. అఖండకు సీక్వెల్‌గా రాబోతున్న 'అఖండ-2తాండవం'లో బాలయ్య సరసన సంయుక్త మీనన్ హీరోయిన్‌గా కనిపించనుంది. ఇప్పటికే విడుదలైన టీజర్స్, ఫస్ట్ సింగిల్ తాండవం అద్భుతమైన రెస్పాన్స్ తో భారీ అంచనాలు సృష్టించాయి. ఈ చిత్రం డిసెంబర్ 25, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. అప్పుడే ప్రమోషన్స్ మొదలెట్టేసిన మూవీ మేకర్స్ వరుస అప్డేట్స్ ఇస్తూ అభిమానుల్లో హైప్ పెంచుతున్నారు. ఇటీవల ఈ సినిమా 3లో రాబోతున్నట్లు డైరెక్టర్ అధికారికంగా ప్రకటించి అందరినీ సర్‌ప్రైజ్ చేశారు. ఇక ఇప్పుడు 'అఖండ-2' నుంచి మరో అప్డేట్ రాబోతున్నట్లు వెల్లడించారు. తాజాగా, ఈ సినిమాకు సంబంధించిన సెకండ్ సింగిల్ వస్తున్నట్లు ఓ పోస్టర్‌ను షేర్ చేసి అభిమానుల్లో జోష్ పెంచారు. ఉజాజికాయ.. జాజికాయ'' అని సాగే ఈ పాటను వైజాగ్‌లోని జగదాంబ థియేటర్‌లో ఓ ఈవెంట్‌లో లాంచ్ చేయనున్నారు. ఈ లిరికల్ వీడియో నవంబర్ 18న రాబోతున్నట్లు తెలుపుతూ.. బాలయ్య బ్లాక్ అవుట్‌ఫిట్‌లో మీసాలపై వేలు పెట్టుకుని స్టైలిష్‌గా నిలబడి ఉండగా.. సంయుక్తా మీనన్ గోల్డ్ కలర్ డ్రెస్‌తో మెరిసిపోతుంది. ఈ మాస్ పోస్టర్ చూసిన నెటిజన్లు ఇక సంయుక్తకు దబిడి దిబిడే అని కామెంట్లు పెడుతున్నారు.



## ఇక ఊరుకునేది లేదు..



స్టార్ కిడ్ మంచు లక్ష్మి చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ ఇండస్ట్రీకి చెందిన వారందరితో పరిచయాలున్నాయి. ప్రగ్యా జైస్వాల్, రకుల్ ప్రీత్‌సింగ్ వంటి హీరోయిన్లతో పాటు మరి కొందరు ఈమెకు క్లోజ్ ఫ్రెండ్స్ అన్న విషయం తెలిసిందే. నిత్యం వెకేషన్లకు వెళ్తూ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తుంటారు. అవి కాస్త సోషల్ మీడియాలో అతి తక్కువ సమయంలోనే వైరల్ అవుతుంటాయి. కానీ గత కొద్ది కాలంగా ఈ ముగ్గురు ఎవరి లైఫ్‌లో వాళ్లు ఫుల్ బిజీగా ఉండటం వల్ల ట్రిప్పులకు వెళ్లడం లేదు. ఇటీవల ఒకేచోట కనిపించిన దాఖలాలు కూడా లేవు. దీంతో వీరి మధ్య గొడవలు వచ్చినట్లు పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈక్రమంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో భాగంగా మంచు లక్ష్మి రకుల్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వాల్సిన సమయం వచ్చిందని చెప్పింది. ఉమా ఇద్దరి జీవితాల్లోనూ చాలా మార్పు వచ్చింది. నేను ముంబైకి మకాం మార్చాను. రకుల్ పెళ్లి చేసుకుని ఎంజాయ్ చేస్తోంది. మా ఇద్దరి జీవితాల్లో మార్పు సహజం. నాకంటే రకుల్ పూర్తిగా మారిపోయింది. చిన్న ప్లాన్‌ను అయినా తన భర్తకు చెప్తుంది. నేను జాకీని అడిగి చెప్తా అంటుంది. ఎప్పుడూ ఏం అడిగినా పదే పదే ఆమె భర్తకు చెప్పాలని చెప్తుంది. ఇది కొత్తగా పెళ్ళైన వారిలో కనిపించే విషయం కాబట్టి మరో ఏడాది పాటు ఓపికపడతాను. ఆ తర్వాత ఖచ్చితంగా స్ట్రాంగ్‌గానే దండిస్తా. వార్నింగ్ కూడా ఇస్తాను'' అని సరదాగా చెప్పింది.

## పెళ్లి చేసుకోబోతున్న సాయి ధరమ్ తేజ్..



టాలీవుడ్ హీరోలు ఒక్కొక్కరిగా బ్యాచ్‌లర్ లైఫ్‌కు గుడ్ బై చెప్పేస్తున్నారు. ఇన్నాళ్లు చేసినట్లుగా కాకుండా అధికారికంగా ప్రకటించకుండానే సీక్రెట్‌గా పెళ్లి తంతును సైతం పూర్తి చేసుకుంటున్నారు. కొందరు మాత్రం పెళ్లి ప్రకటనతో సర్‌ప్రైజ్ ఇస్తున్నారు. ఇటీవల అల్లు శిరీష్ తన ఎంగేజ్‌మెంట్ చేసుకుని అందరినీ ఆశ్చర్యపరిచాడు. నైనికా అనే అమ్మాయిని ప్రేమించిన ఆయన త్వరలో పెళ్లి చేసుకోబోతున్నారన్న విషయం తెలిసి ఇదెప్పుడు జరిగిందని అంతా షాక్ అవుతున్నారు. ఇక ఇటీవల నారా రోహిత్ కూడా తనతో పని చేసిన సిరి లేల్లను ప్రేమించి పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో యంగ్ హీరో పెళ్లి చేసుకోబోతున్నట్లు వెల్లడించి బిగ్ షాకిచ్చాడు. అసలు విషయంలోకి వెళితే.. నేడు మెగా హీరో సాయి ధరమ్ తేజ్ తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఉనేను వచ్చే ఏడాది పెళ్లి చేసుకోబోతున్నాను. నాకు మంచి సినిమాలు, మంచి జీవితం ఇచ్చిన శ్రీవారికి కృతజ్ఞతలు తెలిపేందుకే తిరుమలకు వచ్చాను. కొత్త సంవత్సరం శ్రీవారి ఆశీస్సులతో ముందుకు సాగాలని కోరుకున్నాను. అందుకే ఇక్కడికి వచ్చాను. త్వరలో 'సంబరాల ఏటిగట్టు' సినిమాతో రాబోతున్నాను. నాకు ఈ ప్రాజెక్ట్ హిట్ ఇస్తుందని నమ్మకం ఉంది'' అని అన్నారు.ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు షాక్ అవుతున్నారు. కాగా.. పాన్ ఇండియా సినిమాగా రాబోతున్న 'సంబరాల ఏటిగట్టు' రోహిత్ కేపీ తెరకెక్కిస్తున్నారు.ఇది తేజ్ కెరీర్‌లో కీలక మలుపుగా మారనుంది. దీనిని ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా.. ఇందులో సాయి ధరమ్ తేజ్ సరసన ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్‌గా నటిస్తోంది. షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదల తేదీ ప్రకటించినప్పటికీ షూటింగ్ పూర్తి కానందున రిలీజ్ వాయిదా పడింది.

## మ్యూజికల్ లవ్ స్టోరీ రీ రిలీజ్..



సినీ ఇండస్ట్రీలో ప్రస్తుతం రీరిలీజ్ ట్రెండ్ థియేటర్స్‌లో రీరిలీజ్ అయ్యి మంచి టాక్ సొంతం చేసుకుంటున్నాయి. అలాగే కొన్ని సినిమాలు రిలీజ్ సమయంలో హిట్ అందుకోనప్పటికీ.. రీరిలీజ్‌లో ఎక్కువ వసూళ్లు రాబట్టి సూపర్ సక్సెస్ అవుతున్నాయి. ఇక సిని లవర్స్ కూడా తమ అభిమాన హీరో సినిమా రీరిలీజ్ అంటే ముందే ఉంటున్నారు. ఇందులో భాగంగానే ఇప్పుడు మ్యూజికల్ లవ్ స్టోరీ రీరిలీజ్‌కు సిద్ధం అయింది. 2010లో వచ్చి మ్యూజికల్ హిట్‌గా నిలిచిన 'ఆవారా' చిత్రం రీరిలీజ్ అయ్యేందుకు సిద్ధం అవుతోంది. కార్తీ, తమన్నా జంటగా నటించిన ఈ మూవీకి ఎన్. లింగుస్వామి దర్శకత్వం వహించారు. 2010లో వచ్చిన ఈ మూవీ మ్యూజికల్ బ్లాక్ బస్టర్ అయ్యింది. ఈ సినిమాలో సాంగ్స్ అప్పుడు, ఇప్పుడు అనే తేడా లేకుండా మ్యూజిక్ లవర్స్‌తో పాటు యూత్‌ను సైతం కట్టిపడేశాయి. అలాంటి ఈ చిత్రం ఇప్పుడు మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అయింది. ఈ మేరకు 'ది ఎవర్ రిఫ్రెషింగ్ లవ్ స్టోరీ ఆవారా నవంబర్ 22న తిరిగి విడుదలవుతోంది.. మ్యూజికల్ హిట్‌ను మరోసారి ఎంజాయ్ చేయండి' అంటూ అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రావడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు.

## నిత్యామీనన్ షాకింగ్ కామెంట్స్



నిత్యా మీనన్ 'అలా మొదలైంది' సినిమాతో ఇండస్ట్రీకి వచ్చి ప్రేక్షకుల మనసులు గెలుచుకుంది. అందం, అభినయంతో అతి తక్కువ సమయంలోనే వరుస ఆఫర్లు దక్కించుకుని ఇండస్ట్రీలో మంచి క్రేజ్ రాబట్టుకుంది. హీరోయిన్, సింగర్‌గా గుర్తింపు తెచ్చుకుని పలు చిత్రాలతో హిట్స్‌ను తన ఖాతాలో వేసుకుంది. చాలా రోజుల తర్వాత మళ్లీ ఇటీవల 'ఇడ్లీ కడై' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన నిత్యా మీనన్ బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తన జీవితంలో జరిగిన ఓ చేదు అనుభవాన్ని గుర్తు చేసుకుంది. ఉనాకు ఇండస్ట్రీలో ఓ పెద్ద దెబ్బ తగిలింది. ప్రభాస్ విషయంలో ఓ ఇష్యూ నన్ను ఇప్పటికీ బాధపెడుతోంది. నా గురించి జర్నలిస్టులు అలా రాయడం చూసి చాలా హర్ట్ అయ్యాను. 'అలా మొదలైంది' సినిమా వచ్చిన సమయంలో నేను చాలా చిన్నదాన్ని. అప్పుడే నేను కొత్తగా ఇండస్ట్రీకి వచ్చాను. ఫస్ట్ మూవీ అప్పుడు తెలుగు కూడా సరిగ్గా రాదు. తెలుగు సినిమాలు కూడా చూసింది లేదు. అదే సమయంలో ఓ ఇంటర్వ్యూలో నన్ను ప్రభాస్ గురించి అడిగితే నాకు తెలియదని చెప్పాను. ఆ విషయాన్ని పెద్దది చేశారు. నా అమాయకత్వాన్ని ఉపయోగించుకున్నారు. నేను ఏదో పెద్ద తప్పు చేసినట్టుగా న్యూస్ క్రియేట్ చేశారు. ఆ ఇష్యూతో హానెస్ట్‌గా అన్ని చోట్లు ఉండకూడదని అర్థమైంది. ఎక్కడా ఎలా ఉండాలో అలాగే ఉండాలని.. మాటల గారడీ చేస్తేనే నచ్చుతుందని తెలుసుకున్నా. అక్కడ ఉన్న మీడియా వాళ్లకు కూడా తెలుసు నాకు తెలుగు రాదని.. ప్రభాస్ ఎవరో తెలియదని.. అందుకే నన్ను కావాలని అడిగారు. నాకు తెలియదు కాబట్టి తెలియదని చెప్పేశా.. ఆ విషయాన్ని పెద్దది చేసి ఏదేదో అనేశారు.

## 'మా రాముడు అందరివాడు' టీజర్ రిలీజ్..



అనుముల లక్ష్మణరావు, పల్లకొండ శ్రీరాములు నిర్మాతలుగా యద్దనపూడి మైకిల్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'మా రాముడు అందరివాడు'. ఇందులో శ్రీరామ్, స్వాతి జంటగా నటిస్తుండగా..హీరో సుమన్, సమ్మెట గాంధీ, నాగ మహేష్, బాహుబలి ప్రభాకర్, జబర్దస్ అప్పారావు, గడ్డం నవీన్ తదితరులు కీలకపాత్రలు పోషించారు. తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ, మలయాళం భాషలో పాన్ ఇండియా స్థాయిలో యాక్షన్, డ్రామా, సస్పెన్, ఎమోషన్స్ ఎలిమెంట్స్‌తో ఈ చిత్రం రానుంది. త్వరలో రిలీజ్‌కు సిద్ధం అవుతున్న ఈ చిత్రానికి సంబంధించి లేటస్ట్‌గా టీజర్, ఆడియో లాంచ్ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా వచ్చిన నటుడు, మాజీ మంత్రి బాబు మోహన్ మాట్లాడుతూ.. 'మంచి టైటిల్‌తో ప్రేక్షకుల ముందు రావడం గొప్ప విషయం. చిత్ర పరిశ్రమలో ఎంతో పెద్ద హీరోలు పెట్టుకునే స్థాయిలో ఈ చిత్ర టైటిల్ చాలా బావుంది. ఇందులో గద్దర్ నరసన్న పాట పాడటం ప్రత్యేకం. సినిమా బావుంటే దూసుకెళ్లిపోయే రోజులు. కాబట్టి ఈ సినిమా మంచి విజయాన్ని సాధించాలని.. ప్రేక్షక ఆదరణ పొందాలని కోరుకుంటున్నాను. సినిమా బృందం అందరికీ మంచి భవిష్యత్తు ఉండాలని ప్రార్థిస్తున్నాను' అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



నారాయణపేట నవంబర్ 17(వుదయం ప్రతినిధి): కొడంగల్ నియోజకవర్గం గుండుమల్ గ్రామంలో నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల ను కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రారంభించారు. ( గృహ ప్రవేశం చేశారు. ) ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పైలట్ గ్రామమైన ముదిరెడ్డి పల్లి కి మొత్తం 104 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, అందులో సోమవారం ఆరు ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. లబ్ధిదారులు కూడా ఆనందం వ్యక్తం చేశారని ఆమె తెలిపారు. ప్రభుత్వ సహాయంతో లబ్ధిదారులు చాలా చక్కగా ఇండ్లను నిర్మించుకున్నారని చెప్పారు. గ్రామంలో ఇంకా 91 ఇండ్ల నిర్మాణాలు రూఫ్ లెవెల్, స్లాబ్ లెవెల్, బేస్ మెంట్ లెవల్ లలో కొనసాగుతున్నాయన్నారు. వాటిని కూడా పూర్తి చేసుకునేలా లబ్ధిదారులకు మోటివేట్ చేస్తున్నామని,నిర్మాణాలు పూర్తి చేసేందుకు ఇదే సరైన సమయం అని, ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ అవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. గ్రామంలో మిగతా ఇండ్ల నిర్మాణాలు ప్లాస్టరింగ్, తలుపులు, కిటికీల బిగింపు దశల్లో ఉన్నాయని, వారికి కూడా డబ్బులు జమ అవుతున్నాయని, ఏ.ఈ. ఇచ్చిన సమాచారం మేరకు పక్షం రోజులలో మరో 20 ఇండ్లు ప్రారంభానికి సిద్ధం అవుతున్నాయని ఆమె చెప్పారు. వాటిని లబ్ధిదారులకు అప్పగిస్తమన్నారు. అయితే ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అని, ఈ ఆర్థిక సంవత్సరానికి కొన్ని ఇండ్లను మంజూరు చేశామని, వాటిలో కొంత మంది వివిధ కారణాలతో నిర్మాణాలను ప్రారంభించలేదని, వారి స్థానంలో మిగతా అర్హులైన వారికి కేటాయించడం జరిగిందని, వచ్చే ఆర్థిక సంవత్సరానికి కూడా మరికొన్ని ఇండ్లు మంజూరు అవుతాయని, దశల వారీగా అర్హులైన వారందరికీ ఇండ్లను మంజూరు చేస్తామని ఆమె పేర్కొన్నారు. రియల్ స్టేజ్ బేస్ మెంట్ లెవల్ అని, గ్రామం, మండలాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించి క్షేత్ర సాయి పర్యవేక్షణ చేస్తున్నామని, పంచాయతీ కార్యదర్శుల ద్వారా మీటింగ్ లు ఏర్పాటు చేసి గైడెన్స్ ఇస్తున్నామని, నిజానికి 5 లక్షలు రావడం దేశంలో ఎక్కడా లేదని ఇందిరమ్మ ఇండ్లకు మన రాష్ట్రంలో ప్రభుత్వం ఇస్తుందని, 5 లక్షలను సక్రమంగా వినియోగించుకోవాలని లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అదే విధంగా ఎవరెవరికైతే ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయో వారికి మహిళా సంఘాల ద్వారా రుణాలు, అలాగే శ్రీనిధి బ్యాంకు ద్వారా 50 వేల రూపాయలు ఇచ్చేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. ఏది ఏమైనా, ఎలాంటి సమస్య ఉన్నా నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో ఇందిరమ్మ లబ్ధిదారులందరికీ వాళ్ళ ఇండ్లను నిర్మించుకునేందుకు తోడ్పాటు అందిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్, హౌసింగ్ పీడీ శంకర్, గుండుమల్ తహసీల్దార్, ఎంపీడీవో, హౌసింగ్ ఏఈ, రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సొంతింటి కల ప్రజా పాలనలో సీఎంతో సాధ్యమైనది

**– గద్వాల మండలం మొట్టమొదటి ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే**



గద్వాల నవంబర్ 16 (వుదయం ప్రతినిధి): గద్వాల నియోజకవర్గం గద్వాల మండలం పరిధిలోని బాస్రా చెరువు గ్రామంలో మొట్టమొదటి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. బాస్రా చెరువు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లలో మొదటి దశలో పద్మమ్మకు మంజూరు కావడం జరిగినది. నేడు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కానుకను అందజేశారు ఎమ్మెల్యేకి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులనుతో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం జరిగినది. గద్వాల నియోజకవర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినది. దాదాపుగా 1500 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న. త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డితో సాధ్యమైనది అని పేర్కొన్నారు ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహాలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహాలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో త్వరలో కూడా అర్హులైన లబ్ధిదారులుకు మంజూరు ఏవిధంగా కృషి చేస్తామని తెలిపారు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డికి గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి గద్వాల నియోజకవర్గ ప్రజలందరి తరఫున ధన్యవాదాలు తెలిపారు ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా మాసొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి మాకు చాలా సంతోషంగా ఉన్నది మేము ఎల్లప్పుడూ సీఎంకి మంత్రికి మాఎమ్మెల్యేకి రుణపడి ఉంటామని వారికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా రైతు సమితి సంఘం మాజీ అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, మాజీ సర్పంచ్ హరిత నరసింహా రెడ్డి, నాయకులు కృష్ణ రెడ్డి, రంగన్న, కిరణ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



గద్వాల నవంబర్ 17 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం రోజు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు సద్దలోని పల్లి గ్రామ లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పట్టాలు ఇవ్వడం జరిగింది.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లా డుతూ పేద ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం చాలా మంచి నిర్ణయం అన్నారు.ఇల్లు లేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇల్లు వసతి కల్పిస్తున్నారని ఆయన అన్నారు. అలాగే ప్రతి పేద లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయలు విడతల వారీగా లబ్ధిదా రులకు నేరుగా.. వారి బ్యాంకు ఖాతాలో వేస్తున్నారని ఆయన తెలియ జేశారు ఈ కార్యక్రమంలో తుమ్ కృష్ణారెడ్డి సద్దలోని పల్లి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ యం.రామకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ రామ్ గోపాల్, బి.కె రామ కృష్ణ గంటిల రామ్ గోపాల్, బంట్రో తు రామకృష్ణ, గంటిల జయరా ములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 22 ఫిర్యాదులు



నారాయణపేట నవంబర్ 17(వుదయం ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వర్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 22 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను, డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వెంగళరావునగర్ శివాలయంలో మహా అన్నదాన కార్యక్రమం



సత్తుపల్లి నవంబర్ 17 (వుదయం ప్రతినిధి) సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వెంగళరావు నగర్ లో గత రెండు సంవత్సరాలు నుండి ప్రతి సోమవారం శివాలయం నందు ప్రత్యేక పూజలు అనంతరం ఆలయ నిర్వాహకులు శివాలయం అర్చకులు రామడుగు గురు బ్రహ్మచారి బాలాజీ శ్రీనివాసరావు కొల్లిపర బాబురావు శ్రీనివాస చారి శరతు శంకర్ పద్మ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

# గోపాలకృష్ణ మందిరంలో కార్తీక మాసం వనభోజనాలు



గద్వాల నవంబర్ 17(వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణం లోని పవిత్రమైన కార్తీక మాసం సందర్భంగా గంట వీధి నందు వెలిసిన అతి పురా తనమైన దేవాలయం శ్రీ గోపాలకృష్ణ మందిరం. కార్తీక మాసంలో ఆఖరి సోమవారం కాబట్టి ఆపరమశివుడికి, తులసి చెట్టుకి ప్రత్యేక పూజలు నిర్వహించి శివుని ఆశీస్సులను పొందడం జరిగింది. శ్రీ గోపాలకృష్ణ మందిరం నందు హిందూ బంధువుల సామూహిక వన భోజనాలు ఆలయ కమిటీ తరఫున నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు భక్తి శ్రద్ధలతో వచ్చి గోపాలకృష్ణుని పూజించి అమ్మవారికి నైవేద్యం సమర్పించి పూజలు నిర్వ హించారు. ఆలయ కమిటీ తరఫున గంట వీధి భక్తులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా కార్తీక మాసం వనభోజనం మహోత్సవం నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉన్నది. అన్నారు హిందువులకు పవిత్రమైన మాసాలలో అత్యధిక ప్రాధాన్యతగా కార్తీక మాసంలో ఆ పరమశివుడు ప్రత్యక్షమై పూజ నిర్వహించి ప్రతి ఒక్కరు మహిళలు దీపం వెలిగించి కార్తీక మాసంలో తులసి పూజలు కోటి దీపోత్సవాలు వనభోజ కార్యక్రమాలు నిర్వహించుకోవడం మన సాంప్రదాయలను గౌరవించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు అదేవిధంగా కార్తీకమాసంలో స్త్రీలతో పాటు పురుషులు కూడా ఎంతో భక్తి శ్రద్దలతో 41 రోజుల పాటు స్వాములు అయ్యప్ప స్వామి ఆంజనేయ స్వామి శివ స్వామి దీక్షలను తీసుకొని ఈ పవిత్రమైన కార్తీక మాసంలో ప్రతి ఒక్కరు నిష్ఠ నిబంధనల తో పాటించడం చాలా సంతోషంగా ఉన్నది అని పేర్కొన్నారు. హిందూ ధర్మాన్ని కాపాడుదాం హిందు వులని గర్వంగా జీవిద్దాం భవిష్యత్తులో కూడా ప్రతి సంవత్సరం ఇలాగే అంగరంగ వైభవంగా కార్తీకమాస వనభోజనంతో పాటు అనేక రకాల సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంటవీధి ప్రజలు కార్తీక వనభోజనం ఉత్సవాలలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అంగన్వాడి ఆధ్వర్యంలో వృద్ధులకు ఘనంగా సన్మానం.





ఖానాపురం, నవంబర్ 17 (వుదయం ప్రతినిధి): అంతర్జాతీయ వయెా వృద్ధుల దినోత్సవం సందర్భంగా మండలంలోని ధర్మరావుపేట, బుధురావుపేట గ్రామాల్లోని బుధరావుపేట క్లస్టర్ పరిధిలోని అంగన్వాడి సెంటర్లోని వృద్ధులకు కండువాలు, తువ్వాలలు కాపీ పూల బొకే అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు రజిత, అనిత, పల్లె డాక్టర్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశ కార్యకర్తలు వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల కలెక్టర్ కార్యాలయం ముందు పత్తిపంట రైతుల ధర్నా



గద్వాల నవంబర్ 17 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా సి సి ఐ పత్తి కొనుగోలు కేంద్రములో పత్తి కొనుటకు వారము రోజుల క్రితము స్లాట్ బుకింగ్ చేసుకున్నారని అయితే కొనుగోలు కేంద్రాలు ధర్నా చేస్తున్నారని మిల్లుల యాజమాన్యం చెప్పడంతో రైతులు మేము నష్ట పోతామని ఎంత వేడుకున్నా వాన్లు వినడం లేదని, ఒక వేల మేము కరీదు చెసినచో మాకు పది లక్షలు ఫైన్ వేస్తారని అందుకే కరీదు చెయ్యడం లేదని మిల్లుల యాజమాన్యం చెపుతున్నారని చెప్పడం జరిగింది. అయితే గత వారం ఉండవెల్లి రోడ్డులో ధర్నా చేసినప్పుడు కలెక్టర్ మాట్లాడుతూ ఇలా మీరు ధర్నా చేస్తే మీపై కేసులవుతాయని చెప్పడంతో, ఈ రోజు సి సి ఐ వాన్లు కరీదు చెయ్యకపోతే మాకు పెద్ద దిక్కు కలెక్టర్ కాబట్టి కలెక్టర్ కరీదు చేసుకోవాలన్న నిర్ణయముతో పత్తి బండి కార్యాలయము ముందు పెట్టడం జరిగిందని, లేనిచో మాకు మళ్ళీ స్లాట్ బుక్ చేసుకోనినచో వారముకు వస్తుందో ఎప్పుడు వస్తుందో అని, ఇప్పుడు తెచ్చిన పత్తి కూలీలు ట్రాన్స్ పోర్టు చార్జీలు కానీ నష్ట పోతామని రైతులు వారి బాధను వెళ్ళిబుచ్చడం జరిగింది.

# శీతాకాలం ప్రమాదాల నివారణకు వాహనదారులు జాగ్రత్తలు తీసుకోవాలి

**– మహబూబ్ నగర్ ఎస్పీ డి జానకి**



మహబూబ్ నగర్ నవంబర్ 17(వుదయం ప్రతినిధి): మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో గత ఐదు రోజులుగా శీతాకాలం తీవ్రత, ఉదయం,రాత్రి వేళల్లో పొగమంచు ఎక్కువగా ఉండడం వల్ల రహదారులపై ముందున్న వాహనాలు స్పష్టంగా కనిపించకపోవడం వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాహనదారులు తగిన జాగ్రత్తలు పాటించాలని ఈ సమయంలో ప్రమాదాలు నివారించేందుకు వాహనదారులు అందరూ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ డి. జానకి సూచించారు.ఈ సందర్భంగా ఆమె వాహనదారులకు పలు సూచనలు చేశారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా స్పష్టమైన గాజు ఉన్న హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు.హై బీమ్ వాడకూడదని, లో బీమ్ లైట్లు మాత్రమే ఉపయోగించాలని చెప్పారు. వేగం తగ్గించి ముందున్న వాహనానికి సురక్షిత దూరం పాటించాలని,రిఫ్లెక్టివ్ జాకెట్లు, స్టిక్కర్లు వాడుకోవాలనీ అన్నారు. ముఖ్యంగా సడన్ బ్రేకులు వాడకూడదని,రోడ్డు తడి ఉంటే స్కిడ్ అయ్యే ప్రమాదం ఉంటుందని తెలిపారు. టర్నింగ్ అయ్యే ముందు ఇండికేటర్ ఇవ్వాలని, రాత్రి, తెల్లవారుజామున ప్రయాణాలు చేయటాన్ని అవసరమైనంత వరకు నివారించాలని,ఈ సమయంలో పొగమంచు తీవ్రత ఎక్కువగా ఉంటుందని చెప్పారు.గ్లౌవ్స్ తప్పనిసరిగా ధరించాలనీ,చేతులు చల్లబడితే వాహన నియంత్రణ తగ్గుతుందన్నారు.ఫోర్ వీలర్ డ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి కూడ ఆమె మాట్లాడుతూ ఫాగ్ ల్యాంప్స్ లేదా లో బీమ్ లైట్లు మాత్రమే వాడాలని,వేగం తగ్గించి నెమ్మదిగా, జాగ్రత్తగా నడపాలనీ,ముందున్న వాహనానికి సాధారణ దూరం కంటే 3 లేదా 4 రెట్లు ఎక్కువ దూరం ఉంచాలనీ సూచించారు.డిఫాగర్ వాడాలని,విండోలను కొద్దిగా ఓపెన్ చేసి ఫాగింగ్ నివారించాలని,విజిబిలిటీ తక్కువగా ఉన్నప్పుడు హాజర్డ్ లైట్లు వాడాలనీ,పొగమంచు లేదా కర్వ్ ప్రాంతాల్లో ఓవర్‌టేక్ చేయవద్దన్నారు.రోడ్ లైన్ మార్కింగ్‌లు, రిఫ్లెక్టర్లను గమనిస్తూ నడపాలని,వైపర్స్, లైట్లు, బ్రేకులు సరిగా ఉన్నాయో ముందుగానే తనిఖీ చేసుకోవాలని తెలిపారు.సడన్ బ్రేకులు, వేగ మార్పులను నివారించాలని,రోడ్డు సూచనలు, ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని,విజిబిలిటీ చాలా తక్కువగా ఉంటే సురక్షిత ప్రదేశంలో ఆగి వేచి ఉండాలని,ప్రజల భద్రతే మా ముఖ్య లక్ష్యం అని ఆమె సూచించారు.శీతాకాలంలో రోడ్లపై ప్రయాణించే ప్రతీ ఒక్కరూ పై సూచనలు తప్పనిసరిగా పాటించి సురక్షితంగా ప్రయాణించాలని ఎస్పీ డి. జానకి వాహనదారులకు విజ్ఞప్తి చేశారు.

# రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం.

**– నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్.**



ఖానాపురం, నవంబర్ 17 (వుదయం ప్రతినిధి): రైతులు పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర ప్రభుత్వ మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవడమే ప్రభుత్వ లక్షయము నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశయమని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ రైతులకు ప్రజలకు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని ఏర్పాటుచేసిన ఐదు కొనుగోలు కేంద్రాలను నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్ రెడ్డితో కలిసి చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులు ఖరీఫ్ సీజన్లో పండించిన వరి ధాన్యం మొత్తం రైతుల వద్ద ఉన్న చివరి గింజ వరకు ప్రభుత్వ మద్దతు ధరతో ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని సన్న వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటకు 500 రూపాయల బోనస్ ను అదనంగా రైతుల ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందని రైతులకు ప్రజలకు చైర్మన్ తెలుపుతూ ఐటీ పరిధిలో ఏర్పాటు చేసిన ఐదు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు రంగాపురం, కొత్తూరు, రాగంపేట, మనుబోతులగడ్డ, అశోక్ నగర్ గ్రామంలోని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు చైర్మన్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ ఆంజనేయులు, మండల మైనార్టీ అధ్యక్షుడు ఎస్కే ముస్తఫా, మండల యూత్ అధ్యక్షుడు ఎలగందుల రాజు, మండల కార్యదర్శి కోరే రాములు. జిల్లా నాయకుడు దేవినేని వేణుగోపాల్ రావు, ఏఈఓ చందన, సొసైటీ స్టాఫ్ అసిస్టెంట్ మెరుగు రాజు, మండల సహాయ కార్యదర్శి మేకల వరదయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు ఆరే సంపత్ కుమార్.

# సిజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

## సబ్ సెంటర్ ను సందర్శించిన డిప్యూటీడిఎంహెచ్ఓ ప్రకాష్.





ఖానాపురం, నవంబర్ 17 (వుదయం ప్రతినిధి):మండలంలోని 20 గ్రామ పంచాయతీల పరిధిలోని ఆయా తండాలలోని ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మండల ప్రజలకు డిప్యూటీడిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్ తెలిపారు. మండల%శీ%లోని మంగళవారిపేట సబ్ సెంటర్ ను డిప్యూటీడిఎంహెచ్ఓ పరిశీలించి రిజిస్టార్లను తనిఖీ చేసి సబ్ సెంటర్లో ఉన్న మందులను పరిశీలించి సబ్ సెంటర్ ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలగురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల ప్రజల ఉద్దేశించి డిప్యూటీ డి ఎంహెచ్ఓ మాట్లాడుతూ గత వారం రోజులుగా చలి విపరీతంగా ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలుపుతూ దగ్గు జలుబు లాంటి లక్షణాలు ఏర్పడగానే ప్రజలు వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని మండల ప్రజలకు డిప్యూటీడిఎంహెచ్ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య, హెల్త్ సూపర్వైజర్లు దామోదర్ రెడ్డి, దేవిక, ఫార్మసీ ఆఫీసర్ శ్రీనివాసచారి, నర్సింగ్ ఆఫీసర్ సబిత,హెల్త్ అసిస్టెంట్స్ గొడిశాల భాస్కర్, మోక్షమేరి, ప్రతిభ, భార్గవి ఆశా కార్యకర్తలు భవాని, రమా, సునీత, సుజాత, రఫీనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కవిత కాంగ్రెస్ బిజెపి పార్టీలకు బీటింగా మారింది

## వంటేరు ప్రతాప్ రెడ్డి గజ్వేల్ నియోజకవర్గ విఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్



గజ్వేల్, 17 నవంబర్ (వుదయం ప్రతినిధి) తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత టిఆర్ఎస్ పార్టీ నేతలైన హరీష్ రావు పై మరియు కేటీఆర్ పై చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి
సోమవారం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమనేతో కేసీఆర్ కుటుంబం నుండి కవితమ్మ ఉంది కాబట్టి ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్ర ప్రజలు టిఆర్ఎస్ పార్టీ ఆమెకు గౌరవప్రదమైన పదవులు ఇచ్చి గౌరవించిందన్నారు ఆమె చేస్తున్న రాజకీయాలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నాయకులను పొందడానికి రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి మెప్పు పొందడానికి బిఆర్ఎస్ పార్టీపై హరీష్ రావు పై చేస్తున్న వ్యాకలను తీవ్రంగా ఖండించరూ. తిన్న ఇంటి వాసాలు లెక్క పెట్టే విధంగా కవిత విధానం ఉందని మండిపడ్డారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి 40,000 కోట్లు దోచుకున్నారని తెలిపారు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలపై నిలదీయడం చేతకాక కాంగ్రెస్ ముఖ్యమంత్రి మంత్రులు చేస్తున్న అవినీతి అక్రమాలపై పోరాడకుండా మరియు కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు ఇచ్చిన హామీలపై నిలదీయడం చేతకాక తన రాజకీయాలబ్దికోసం కాంగ్రెస్ బిజెపి పార్టీలతో కుమ్మక్కై ప్రతిపక్షంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీపై టిఆర్ఎస్ నేతలు హరీష్ రావు పై పసలేని ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు మీరు చేస్తున్న రాజకీయాలను గమనిస్తున్నారని మీకు గుణపాఠం చెబుతారని తెలిపారు. కవిత గారు మీరు రాజకీయంగా ఎదగాలంటే సొంత పార్టీ పెట్టుకుని ప్రజా సమస్యలపై పోరాడి ప్రజల మన్నలతో ఎదగాలన్నారు కానీ ఎదుటివారి ఆత్మగౌరవాన్ని కించపరిచి వారి పునాదుల మీద ఎదగాలనుకోవడం సరైన పద్ధతి కాదు ప్రజలు గమనిస్తున్నారని మీరు చేస్తున్న వ్యాఖ్యలపై చీకోదుతున్నారని తెలిపారు.

# సమాజం ముందు దోషులుగా ఉంచాలన్నదే ఎమ్మెల్యే ప్రయత్నం.

## చట్టం వ్యవస్థపై నమ్మకం ఉంది సీబీఐ విచారణను స్వాగతిస్తున్నా

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



జయశంకర్ భూపాలపల్లి (మంథని)నవంబర్ 17(వుదయం ప్రతినిధి):ఎప్పుడు ఓట్లు వచ్చినా ప్రజలు ఆదరిస్తున్నారని, తమను సమాజం ముందు దోషులుగా ఉంచాలనే ఆలోచనతోనే మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ కుట్రలు చేస్తున్న విషయాన్ని ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. సోమవారం రామగుండం సీపీ కార్యాలయంలో సీబీఐ విచారణకు హాజరైన అనంతరం మీడియాతో మాట్లాడారు. 78ఏండ్ల స్వాతంత్ర్యంలో ఒక సాధారణ కుటుంబంనుంచి వచ్చిన బీసీ బిడ్డ ఎమ్మెల్యే అయితే ఎన్ని కష్టాలు ఎదుర్కొవాలో తానే సాక్ష్యంగా నిలుస్తానని అన్నారు, గట్టు వామన్‌రావు తన సామాజికవర్గానికి చెందిన వారు కాబట్టే ఆ కేసును సుప్రీంకోర్టుకు తీసుకుపోయారని , అంతేకాకుండా తనతో పాటు తన బార్య పేరును పెట్టారని ఆయన అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మంథని మధూకర్ కేసును తనకు , బీఆర్ఎస్ పార్టీకి అంటకట్టారని, ఆ కేసు రెండేళ్లుగా హైకోర్టులో ఉ ందని, ఇప్పటి వరకు ఎందుకు బయటకు రాలేదని ఆయన ప్రశ్నించారు. మంథని మధూకర్ తల్లి ఫిర్యాదు చేసిన వారంతా ఇప్పటికి కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారని, అందుకే ఎమ్మెల్యే ఆ కేసును బయటకు తెస్తలేడన్నారు. ఆనాడు వామన్ రావు తండ్రి జరిగిన సంఘటనపై హెచ్ఎం టీవీలో మాట్లాడిన సమయంలో తన పేరు ప్రస్తావించలేదని, తాము చేయబట్టే డబ్బుల సంచులు తీసుకురావాల్సి వస్తుందనే ఆలోచనతో కుట్రలు చేస్తున్నారని అన్నారు. కొడుకు తప్పు చేస్తేనే తండ్రికి శిక్ష ఉ ండదు..అలాంటిది అక్క కొడుకు తప్పు చేస్తే తనను శిక్షించాలంటూ మంథని ఎమ్మెల్యే సుప్రీంకోర్టుకు పోయి ఈ విధంగా హింసించడాన్ని సమాజం అర్థం చేసుకోవాలన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అనుసరించి చట్టాలు పని చేస్తాయని బావిస్తున్నానని అన్నారు. ఆనాడు పోలీసులు ఏ విధంగా ప్రశ్నించారో అదే రీతిలో సీబీఐ అధికారులు ప్రశ్నలు వేశారని, అన్నింటికి సమాధానం చెప్పానని అన్నారు. తాను ఏం చేసినా మీడియా సంస్థలు భూతద్దంలో పెట్టి చూపిస్తాయని, మంథని మధూకర్ కేసు రెండేళ్లయినా హైకోర్టును బయటకు రాకపోవడానిక కారణం ఏంటని ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. ఈ కేసులో మంథని ఎమ్మెల్యే ప్రమేయం ఉందని బావించాల్సి ఉంటుందన్నారు. తాము ఈ ప్రాంతంలో అనేక సేవలు, అభివృద్ధి చేశామని అలాంటి వాటిపై దృష్టిపెట్టండని అన్నారు.

# గిరిజనులకు ఐటిడి ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ.

## గ్రామ పార్టీ అధ్యక్షుడు మోహన్ నాయక్.





ఖానాపురం, నవంబర్ 17 (వుదయం ప్రతినిధి):మండలంలోని నాజీతండా గ్రామంలోని ఐటీడీఏ ద్వారా 16 ఇందిరమ్మ ఇండ్లు నూతనంగా మంజూరుకాగా అట్టి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ కాపీలను హౌసింగ్ ఏఈ నవీన లబ్ధిదారులు బానోత్ కమలి, మూడు ఆగమ్మ, జరుపుల భద్రి, బాధవత్ గంగమ్మాలకు అందజేసి భూమి పూజలను లబ్ధిదారుతో కలిసి చేసినట్లు గ్రామ పార్టీ అధ్యక్షుడు నునవత్ మోహన్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాలు, మండల ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడు అనిల్ రాథోడ్, నాయకులు సురేష్, ఎస్.కె ఫరీద్, భానోత్ రమేష్, ధరావత్ శ్రీను, బానోత్ లాల్ సింగ్ మూడు రాందాన్ తదితరులు పాల్గొన్నారు.

# విపంచి కళానిలయంలో యువజన కళా ఉత్సవాలు కార్యక్రమం ప్రారంభం

సిద్ధిపేట, 17 నవంబర్ (వుదయం ప్రతినిధి) సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని విపంచి కళానిలయంలో నేడు 18.11.2025 ఉదయం 11 గంటలకు యువజన కళా ఉత్సవాలు కార్యక్రమం ప్రారంభం కానున్నది.. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అధికారులు అనధికారులు తో పాటు సుమారు జిల్లాలోని 400 మంది కళాకారులు హాజరుకానున్నట్లు క్రీడల అభివృద్ధి అధికారి జంగపల్లి వెంకట నరసయ్య తెలిపారు... పోటీలు వ్యక్తిగత విభాగాలతో పాటు సామూహిక అంశాలలో నిర్వహించ నున్నట్లు, 15 సంవత్సరం నుండి 29 సంవత్సరాలలోపు వారై ఉండాలని ఆయన అన్నారు, ఆసక్తి గల ఔత్సాహిక కళాకారులు నేరుగా విపంచికళా నిలయం లో జరిగే కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు.. పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచిన వారిని అనంతరం రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు ఆయన తెలిపారు..పోటీలలో పాల్గొనే కళాకారులకు ఉచిత భోజన వసతి కల్పించబడునని వెంకట నరసయ్య తెలిపారు.. కాగా పోటీల ప్రారంభకులుగా జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ లు వ్యవహరించగా బహుమతి ప్రదర్శన కార్యక్రమానికి మెదక్ పార్లమెంట్ సభ్యులు ఏం . రఘునందన్ రావు, మిగతా రాజకీయ నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు, అవార్డు గ్రహీతలు తదితరులు హాజరుకానున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# నషా ముక్త్ భారత్ పోస్టర్ ఆవిష్కరణ

## జిల్లాలో కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సూచనలు



పెద్దపల్లి జిల్లా: నవంబర్ 17 (వుదయం) ప్రతినిధి:పెద్దపల్లి జిల్లాలో నషాముక్త్ భారత్ అభియాన్ వేడుకలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్‌లో నషాముక్త్ భారత్ అభియాన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా మాట్లాడిన కలెక్టర్ హర్ష, మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే నష్టాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు, అలాగే మాదక ద్రవ్యాల నుంచి బయటపడేందుకు అనుసరించాల్సిన మార్గాలను విస్తృతంగా ప్రచారం చేయడానికి ఈ అభియాన్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ ఇన్‌ఛార్జి కవిత, పుష్పలత, హౌసింగ్ పీడీ రాజేశ్వర్, డిసిహెచ్ఎస్ శ్రీధర్, సూపరింటెండెంట్ రాజయ్య, డీసీపీఓ జితేందర్, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ స్వర్ణలత, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల తదితర అధికారులు పాల్గొన్నారు

# పోలీస్ ప్రజావాణికి 05 ఫిర్యాదులు

## జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్.



నాగర్ కర్నూల్ నవంబర్ 17 (వుదయం ప్రతినిధి)జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి 02 భూమికి సంబంధించిన,03 తగు న్యాయం గురించి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ మరియు సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవల్ని వినియోగించుకుంటూ,వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ రఘునాథ్ తెలియజేశారు.

# సత్తుపల్లిలోని జీవీఆర్ ఓపెన్ కాస్ట్ ను సందర్శించిన కల్వకుంట్ల కవిత



సత్తుపల్లి నవంబర్ 17 (వుదయం ప్రతినిధి)సత్తుపల్లిలోని జీవీఆర్ ఓపెన్ కాస్ట్ ను సందర్శించి కార్మికులతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్మినెంట్ ఉద్యోగుల కన్నా కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ఎక్కువ మంది ఉన్నారని .కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ కు కూడా పర్మినెంట్ ఉ ద్యోగులతో సమానంగా పనిచేస్తారని . వాళ్లకు కూడా పర్మినెంట్ కావాలని . సంస్థ లాభాల ఆర్జన మీద మాత్రమే దృష్టి పెట్టిందని,కార్మికుల భద్రత, ఇన్సూరెన్స్, వారి ఆరోగ్యాన్ని పట్టించుకోవటం లేదని సింగరేణిలో పనిచేసే కార్మికులు, కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ కోసం హెచ్ఎంఎస్, జాగృతి కలిసి ఐక్య ఉద్యమాలు చేస్తుందని . తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మనం డిపెండెంట్ ఉద్యోగాలు తెచ్చుకున్నామని. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్లలో డిపెండెంట్ ఉద్యోగాలు లేకుండా చేసిందని డిపెండెంట్ ఉద్యోగాలు, మెడికల్ బోర్డు తక్షణమే ఏర్పాటు చేయాలనిఇవే డిమాండ్లతో 19 వ తారీఖున హెచ్ఎంఎస్, జాగృతి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని సింగరేణి భవన్ ను ముట్టడిస్తామని. పెద్ద ఎత్తున కార్మికుల పక్షాన పోరాటం చేస్తామని. అదే విధంగా కార్మికులకు ఇన్ కం ట్యాక్స్ రద్దు చేయాలని . ఇన్ కం ట్యాక్స్ కారణంగా కార్మికులు పెద్ద మొత్తం కోల్పోతున్నారని నేను ఎంపీగా ఉన్నప్పుడు కూడా ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకువెళ్లాను. కానీ కేంద్రం పట్టించుకోలేదని . కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ అంశంపై దృష్టి పెట్టడం లేదని . ఇష్టమొచ్చినట్లు టెండర్లతో ఔట్ సోర్సింగ్ ద్వారా ఉపయోగించి కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ... చేయాలని . ఇక్కడి ఏరియా హాస్పిటల్ నిర్వహణ అధ్వాన్నంగా ఉందని ... హాస్పిటల్ లో అన్ని సౌకర్యాలు కల్పించాలని . ఆర్టీసీ కార్మికులకు ఉన్నట్లుగానే హైదరాబాద్ లో సింగరేణి కార్మికుల కోసం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని జాగృతి జనం బాట లో భాగంగా సింగరేణి ప్రాంతాలకు వచ్చినప్పుడు ఇలాగే ... కార్యక్రమం చేపట్టామని . సింగరేణి కార్మికుల్లో ధైర్యం నింపుతూ ముందుకు సాగుతామన్నారు. కార్యక్రమంలో జాగృతి నాయకులు సింగరేణి యూనియన్ హెచ్ఎంఎస్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆర్ట్స్ కాంపిటేషన్ అవార్డ్స్



హనుమకొండ, నవంబర్ 17 (వుదయం జిల్లా ప్రతినిధి) : విద్యారణ్యపురిలోని ఏకశిల హై స్కూల్‌లో వి ఎస్ అకాడమీ ట్యుటోరియల్ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ లెవెల్ రంగోత్సవ ఆర్ట్ కంపిటీషన్ అవార్డ్స్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 100 మందికి పైగా విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అందులో 38 మంది విద్యార్థులు ఇంటర్నేషనల్ లెవెల్ ఆర్ట్ పోటీకి ఎంపిక కావడం గర్వకారణం. ఈ విశిష్ట విజయానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం, విద్యార్థుల కృషి, వి ఎస్ అకాడమీ యొక్క మార్గదర్శకత్వం ప్రధాన ఆధారం. కిండర్ గార్టెన్ నుంచి ఇంటర్ వరకు వివిధ తరగతుల విద్యార్థులు పాల్గొని బహుమతులు, అచీవ్‌మెంట్ సర్టిఫికేట్లు, సర్ప్రైజ్ గిఫ్టులు, గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్, బ్రాంజ్ మెడల్ వంటి పురస్కారాలను సాధించారు. ఈ కార్యక్రమంలోవి ఎస్ అకాడమీ ట్యుటోరియల్ ఫౌండర్ శ్రీ తడూరి వేణుగోపాల్ స్వామి,ప్రిన్సిపాల్ తడూరి కల్యాణి,సమన్వయకర్త శ్రీ కరుణాకర్,సపోర్టర్స్ టి. విజయ్ కుమార్, జయశ్రీ,తో పాటు అనేకమంది తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. వివిఎస్ అకాడమీ నిర్వహణ ఈ విజయాన్ని అందరి సహకారానికి అంకితం చేస్తోంది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.